ఆంధ్ర సచిత్ర వారపత్రిక

25066



7-7-78
75 పైసలు


సిల్వర్ ఎవరెడి
చిరకాలం శక్తితో సుస్థిరమైన విద్యుత్ శిఖరం
సిల్వర్ ఎవరెడి విన్యాసంలో మీరు కూడా పాల్గొనండి. భారత దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న లీక్ ప్రూఫ్ బ్యాటరీ. అత్యుత్కృష్టమైన ఎవరెడి సాంకేతిక నైపుణ్యమే దీనికి పునాది-- సిల్వర్ ఎవరెడి. 3 సైజులలో
UNION CARBIDE
EVEREADY
LEAKPROOF
అత్యుత్తమ విలువ! రూ 1.95 మాత్రమే (పన్నులు అదనం)
లింటాస్-EVRS-4-1623 TL

హార్లిక్స్



ఆరోజుకు ఆరోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.


హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండాతట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్, ప్రపంచం అంతటా డాక్టర్లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే, మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థలు; అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.

అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది

సుచిత్ర మోస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుసు చేసున్నాను"



హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

ఆంధ్రసచిత్రవారపత్రిక

స్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938 1972]

శుక్రవారం : 7-7-'78

కాళయుక్తినామ సం. ఆషాఢ శు. విదియ

సంపుటము 71 సంచిక 42

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60

ఆరు మాసాల చందా రు. 20-80

విడిప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ—520 003

విషయసూచిక

అట్టమీద బొమ్మ

న టి ... రా జీ

(ఫోటో : వి. సత్యనారాయణ)

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

ఈ వారం మీ (మా) ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంగీత ముఖచిత్రంతో చదువుతున్నంత సేపు సంగీతంలా కదానువిందం కలిగించింది. కాటూరిగారి కార్టూన్ చాలా బాగుంది. కథలు మామూలుగానే ఉన్నాయి. శ్రీనివాస్. జి.వి.జి.గారి సినిమా విశేషాలు మంచి వినోదాన్నిచ్చాయి.

కోట వెంకటరమణ. పోలంకి రామచంద్ర రావు, ఎ.కె. విజయ కళ్యాణి, సి. కృష్ణకుమారి, ఎస్.ఆర్. జ్యోతి. జపరానిధి. (బరంపురం)

సీరియల్

9-6-78 నాటి పత్రికలో ప్రచురించిన నటి శ్రీదేవి ముఖచిత్రం కాస్త ఎబ్బెట్టుగా ఉంది. "వర్షంకురిసినరాత్రి" సీరియల్ చాలా ఇంట్రెస్టుగా ఉంది. కాటూరిగారి కార్టూన్సే మీ (మా) పత్రికకే హైలైట్. ఒక రచయిత కథ బాగుంది. సినిమా విశేషాలు బాగున్నాయి. ముఖచిత్రాల విషయంలో కాస్త శ్రద్ధ వహించ ప్రార్థన.


వి. మహీధర్. (మంగళగిరి)

* * *


నటి సంగీత ముఖచిత్రంతో వెలువడిన 23-6-78 ఆంధ్ర సచిత్ర వారపత్రిక మనస్సు ల్నెంతో ఆకర్షించింది. సీరియల్ వర్షము కురిసిన రాత్రి చాలా బాగా సాగుతూంది కొత్త సీరియల్ 'మోహనరూప' మాదిరెడ్డి సులోచన గారిది మొదటి వారమే చాలా బాగుంది. ఉత్సాహంగా యున్నది. కార్టూన్లు కడుపుబ్బ నవ్విస్తున్నాయి కథలు చాలా బాగున్నాయి.

గింటా ఉమాశంకర్ రెడ్డి (బరంపురం-1)

(50 వ పేజీ చూడండి)







పద్మావతి పెళ్ళి

చిత్రపు హనుమంతరావ్

"మామయ్య ఉత్తరం వ్రాశాడమ్మా"

వంటగది గుమ్మం దగ్గరకు వచ్చి నిలబడి అంది.

"ఏమని వ్రాశాడే?" పప్పు రుబ్బుతున్న శాంతమ్మ కూతురివైపు చూస్తూ అంది.

"నేను చదవలేదు..."

"కాస్త చదివి వినిపిద్దూ... నేను పనిలో వున్నాను కదా..."

శాంతమ్మ తమ్ముడు రామ్మూర్తిగారు వారానికో ఉత్తరం వ్రాస్తారు. ఆ వుత్తరాల్లో పద్మావతికి విశేషాలు కన్పించవు! పద్మావతి తల్లివైపు విసుగ్గా చూసింది.

"మామయ్య ఉత్తరాల్లో విశేషాలేముంటాయమ్మా... పని అయ్యాక తీరిగ్గా కూర్చుని చదువు... అక్కడ 'పేషంట్లు' కూర్చుని వున్నారు... చాలాసేపు వాళ్ళని కూర్చోబెట్టడం బావుండదు.."

శాంతమ్మ ఏదో చెప్పబోయింది కాని, అప్పటికే ఉత్తరం గుమ్మం దగ్గర పెట్టి ముందు గదిలోకి దారి తీసింది పద్మావతి.

శాంతమ్మ ఆమెవైపు చూస్తూ. 'అమ్మో రాత...' అనుకుంది.

శాంతమ్మ వంట పని ముగించి, గుమ్మం దగ్గరకు వచ్చి చతికిల బడింది. ఆతృతగా కవరు చించి, ఉత్తరాన్ని చదివింది. ఆ వుత్తరం మామూలు ఉత్తరం కాదు! మామూలు క్షేమసమాచారాలే కాక, ఆవిడకు సంతోషాన్నిచ్చే వార్త కూడా వుంది. అది రామ్మూర్తిగారు పద్మావతికోసం వ్రాసిన సంబంధం. ఇలా వ్రాశారాయన:

'మన అమ్మడికి ఇక్కడ ఓ మంచి సంబంధం వుంది. అబ్బాయి ముప్ఫయ్యేళ్ళవాడు. ఆరడుగుల పొడవూ, పొడుక్కు తగ్గ లావూ చూడ ముచ్చటగా మన అమ్మడికి తగినట్టు ఉన్నాడు. అతడు 'ఎమ్మే' పాసయ్యాడు. బ్యాంకిలో ఆఫీసరు. నెలకు పద్నాలుగొందల జీతం... అంతేకాక పల్లెటూర్లో కాస్త పొలమూ ఇల్లూ ఉన్నాయి. అతగాడు ఇంతవరకూ పెళ్ళెందుకు చేసుకోలేదన్న అనుమానం నీకు రావచ్చు. అతగాడికి ఓ అక్కగారూ, నలుగురు చెల్లెళ్ళూ ఉన్నారు. పెద్ద కూతురి పెళ్ళి చెయ్యగానే తండ్రి పోయాడు. ఆ తర్వాత తల్లి పోయింది. చెల్లెళ్ళ పెళ్ళి చేసేంత వరకూ, తను పెళ్ళి చేసుకో కూడదని తీర్మానించుకున్నాడు. ఆఖరి చెల్లెలు పెళ్ళి రెండు నెలల క్రితం అయింది. ఈ మధ్యనే ఓ స్నేహితుడి ద్వారా పరిచయమయ్యాడు. అతడికి పెళ్ళి కాలేదని తెలియగానే మన అమ్మడికి తగినవాడుగా తోచింది. వెంటనే పెళ్ళి విషయం కదిపి మన అమ్మడి గురించి చెప్పాను— 'అమ్మాయి నచ్చితే చాలండి... వచ్చే శనివారం బయలుదేరి హైదరాబాదు వెడుతున్నాను. ఆదివారం అమ్మాయిని చూస్తాను. మీ అక్కయ్యగారికి వ్రాయండి,' అన్నాడు. వెంటనే వారం వర్జ్యం చూసి ఆదివారం సాయంత్రం నాలుగూ అయిదూ గంటల మధ్య వెళ్ళమని చెప్పాను. మీరు ఆ సమయానికి సిద్ధంగా ఉండండి

పెద్దకథ ప్రారంభం!

నేనే వద్దనుకాని, ఆఫీసు పనితో సతమతమవుతున్నాను రావడానికి వీలుపడదు...''

శాంతమ్మ ఉత్తరాన్ని మళ్ళీమళ్ళీ చదివింది. ఆరోజు శనివారమని గుర్తుకొచ్చింది. ఉత్తరం చూడబోతే సోమవారం వ్రాసినది. ఆవిడకు తపాలాశాఖపై ఎక్కడలేనికోపమూ వచ్చింది. 'మద్రాసు నుండి ఉత్తరం హైదరాబాదు చేరడానికి యిన్ని రోజులుకావాలి?' అనుకుంది ఇంకా నయం ఇవాళ్ళైనా అందింది ఉత్తరం అందకుండా రేపు వాళ్ళు వస్తే ఎంతనవ్వుచేటుగా ఉండేది అనుకుంది మళ్ళీ. శాంతమ్మ రాబోయే పెళ్ళి కొడుకును గురించి ఆలోచనల్లో పడింది అతడు బ్యాంకిలో ఆఫీసరు... పద్మలాగే పొడుగ్గా చూడముచ్చటగా ఉంటాడు వయసు వారకూడా సరిపోతుంది! 'ఈ సంబంధం కుదిరితే బాగుండును' అనుకుని నిట్టూర్చింది.

పన్నెండున్నర గంటలకు పద్మావతి వచ్చి తల్లిపక్కన కూర్చుంది. తల్లిమెడచుట్టూ చేతులు వేసి, ఆవిడ భుజంపై తలవాల్చుతూ

''ఏమిటమ్మా అంతగా ఆలోచిస్తున్నావ్?'' అంది

శాంతమ్మ కూతురి ముఖంలోకిచూస్తూ

''మామయ్య ఉత్తరంలో విషయాన్ని గురించి...'' అంది.

''అంతగా ఆలోచించాల్సిన విషయం ఏమిటి వ్రాశాడమ్మా...''

శాంతమ్మ జవాబు చెప్పలేదు రామ్మూర్తి గారి ఉత్తరాన్ని ఆమె చేతికిచ్చింది.

పద్మావతి రెండు నిముషాల్లో ఉత్తరాన్ని చదివి, తేలిగ్గా నవ్వింది:

''ఇందులో అంతగా ఆలోచించాల్సిన విషయమేమిటో అర్థం కావడంలేదు''

''వాడు వ్రాసిన సంబంధం...''

''ఆ విషయాన్ని గురించి ఎక్కువగా ఆలోచించకమ్మా... ఇప్పటికి అయిదుగురు వచ్చారు... నీ మాట కాదనలేక వాళ్ళ ముందు బొమ్మలా కూర్చున్నాను...''

''పెళ్ళిచూపులు లేకుండా ఎలాగే తల్లీ... నిన్ను వాళ్ళు చూడాలి... నువ్వు వాళ్ళని చూడాలి... ఇద్దరూ ఇష్టపడాలికద...''

''పెళ్ళిచూపుల సంగతి కాదమ్మా... అయిదు సార్లూ నాకు సంబంధం కుదురుతుందని అన్పించలేదు .. నువ్వు మాత్రం గా మేశల కట్టేశావు... ఆతర్వాత దిగులుపడి ఆరోగ్యాన్ని చెడగొట్టుకున్నావు... పెళ్ళి కోసం నేనేం తపించిపోవడం లేదమ్మా... నాబెంగల్లా నీ ఆరోగ్యాన్ని గురించే...''

''నాకేమయిందిప్పుడు? రాయిలా వున్నాను... నాబెంగల్లా నీ పెళ్ళిగురించే... నీ పెళ్ళయితే నాకే బెంగా వుండదు... నా బాధ్యత తీరిపోతుంది. ఈ సంబంధం తప్పకుండా కుదురుతుందని అన్పిస్తోంది, వచ్చే నెలలో ముహూర్తాలున్నాయట...''

తల్లి అమాయకత్వానికి పద్మావతి నవ్వింది.

''అదే వద్దంటున్నానమ్మా... వాళ్ళింకా నన్ను చూడలేదు సరేననలేదు... అప్పుడే నువ్వు ముహూర్తాలవరకూ వెళ్ళిపోయావు''

''ఈ సంబంధం తప్పకుండా కుదురుతుంది. వచ్చేనెలలో పెళ్ళి...'' పెళ్ళనగానే ముప్పయేళ్ళ డాక్టరు పద్మావతికి సిగ్గుముంచుకొచ్చింది. తల్లిగుండెలో ముఖాన్ని దాచేసుకుంది. కూతురి తల నిమురుతూ 'ఉత్త వెర్రిపిల్ల' అనుకుంది శాంతమ్మ.

''భోజనానికి పద.. పొద్దున్ననగా కాఫీ త్రాగావు... నీకు ఆపేషంట్లుంటే తిండీ, తల్లీ ఏమీ గుర్తుకురావు...''

పద్మావతి లేచి చేతులు, కాళ్ళూ కడుక్కుని వచ్చి కూర్చుంది. శాంతమ్మ అప్పటికే వడ్డించింది.

''పచ్చడి సరిగ్గా నలగలేదమ్మా ..''

''ఈ పూటకి తినేద్దూ తల్లీ.. రామం ఏం వ్రాశాడోనన్న ఆలోచనతో బుర్ర చెడిపోయింది కాదు... కాస్త కూర కలుపుకో...'' అంటూ మరికాస్త కూర వడ్డించింది. పద్మావతి కళ్ళింతలు చేసుకుని, గుండెలమీద చెయ్యివేసుకుని ''ఇప్పటికే ఎక్కువ తిన్నానమ్మా... మళ్ళీ కూర వేశావ్...'' అంది.

''నీమొహం...నువ్వేం తిన్నావో నాకు తెలుసుగాని ముందు కాస్త కూర కలుపు ..'' శాంతమ్మ గద్దించింది.

పద్మావతి తల్లిమాట కాదనలేకపోయింది. 'దీనిది మరీ నాజూకు తిండి... కొసరి కొసరి వడ్డించి, లాలిస్తూ మధ్య మధ్య గద్దిస్తూంటే నాలుగుమెతుకులు కొరుకుతుంది. రేపొద్దున్న పెళ్ళయ్యాక దీన్నెవరు లాలిస్తారు? బుజ్జగిస్తారు?...' అనుకుంది శాంతమ్మ

భోజనమయ్యాక, పద్మావతి కాసేపు దినపత్రిక చూస్తూ వాలుకుర్చీలో కూర్చుంది. దృష్టిని దానిపై నిలపినా, మనసు మాత్రం దానిపై లగ్నం చెయ్యలేకపోయింది. రాబోయే పెళ్ళికొడుకు ఆమె మనసు నంతనూ ఆక్రమించుకున్నాడు చూడముచ్చటైనవాడు; బ్యాంకిలో ఆఫీసరు... అతడికి కావాల్సింది అందకత్తే, గుణవంతురాలూ యేనా? తనను అందరూ అందకత్తే అనుకుంటారు; 'మంచిది' అన్నపేరు తెచ్చుకుంది. 'మెడిసన్' చదువుతున్నప్పుడు, క్లాసుమేటు రవి ప్రేమించానంటు వెంటబడ్డాడు. 'హౌస్ సర్జనుగా' వున్నప్పుడు జూనియర్ డాక్టరు శేఖరం ప్రేమించానన్నాడు. వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకోడానికి సిద్ధపడ్డవారే తను నిరాకరించింది. వాళ్ళిద్దరే ఏమిటి? తనక్లాసువాళ్ళు, సీనియర్లు, హౌస్‌సర్జన్లు, జూనియర్ డాక్టరు తనవైపు కళ్ళింతలు చేసుకుని చూసేవారు! తను వాళ్ళవైపు చూస్తే చాలు, జన్మ తరించినట్లు ప్రవర్తించేవారు! చేసుకుంటా నంటే వాళ్ళలో చాలామంది ముందుకు వచ్చేవారు! తనెన్నడూ ఎవరినీ ప్రేమించలేదు ఏకాగ్రతని చదువునుండి, వృత్తినుండి మరల్చలేదు రేపు వస్తున్న అతనికి తను డాక్టరని తెలుసా? తెలిసే వస్తున్నాడా? అతనికి డాక్టరుని చేసుకోగల చొరవవుందా? అప్పుడూ, అప్పుడూ ఓ పెళ్ళికొడుకు తనను చూడ్డానికి రావడమూ, తను బొమ్మలా అలంకరించుకుని అతడి ముందు కూర్చోవడం, అతడు తనను నఖశిఖ పర్యంతం చూసి కాఫీ, ఫలహారాలు సేవించి వెళ్ళడం... నాలుగైదురోజులకు వాళ్ళదగ్గరనుండి మరో సంబంధం చూసుకోమన్న సలహాతో ఉత్తరం రావడం... జరుగుతున్నదే! ఆలోచిస్తూనే నిద్రలోకిజారిపోయింది పద్మావతి.

శాంతమ్మ పనిమనిషిచేత ఇల్లు శుభ్రం చేయించడానికి పూనుకుంది. బూజులు దులిపించింది. ఇల్లు కడిగించింది గుమ్మాలకి పసుపు రాయించి, కుంకుమ బొట్లు పెట్టించింది. నాలుగుగంటలకు నిదరలేచిన పద్మావతి తల్లి చేస్తున్న ఆర్భాటాన్నిచూసి నవ్వుకుంది. తనను చూసుకోడానికి ఎవరైనా వస్తున్నప్పుడు ప్రతిసారీ తల్లి ఇంత ఆర్భాటమూ చేస్తుంది! పద్మావతి స్నానం చేసి, బట్టలు మార్చుకుంది తల్లి యిచ్చిన కాఫీ ఫలహారాలు తీసుకుని ముందు గదిలోకి

"హరిఫల" ప్రశస్తి — ధర్మపథం — బులుసు వేంకటరమణయ్య

ఫలవృక్షాలలో ఉసిరికచెట్టు విష్ణుదేవునికి మిక్కిలి ప్రీతిపాత్రమైనది. అందువల్లనే దానికి "హరిఫల" వృక్షమనే పేరు వచ్చింది.

గృహావరణంలో మరే వృక్షం సంగతి ఎలా ఉన్నా, ఉసిరికచెట్టు ఉంటే చాల మంచిది. ఉసిరికచెట్టున్న ఇంట్లో లక్ష్మి తాండవమాడుతుంది. ఆగృహంలో అమంగళం అశుభం ఉండవు.

పరగడుపున మరేదితిన్నా శరీరానికి మంచిదికాదు. కాని ఆమలకం ఆరోగ్యమైనది. "అభుక్త్వామలకం పథ్యం" అని అంటారు. ఉసిరిక నూనె తలకు రాచుకుంటే ఎంతో మంచిది. వేడిని తగ్గించి చలవ చేస్తుంది. ఏకాదశినాడు ఉపవాసం చెయ్యక పోయినా— ద్వాదశినాడు భోజనంలో ఉసిరిక కాయను చేరిస్తే ఏకాదశి ఫలం లభిస్తుందని చెప్తారు. ఉసిరిక మూలంగానే వృద్ధుడైన చ్యవనమహర్షి యువకుడైనాడట!

కార్తికమాసంలో దామోదరుడు ఉసిరిక పైనే ఆవహించి ఉంటాడు. ఆ మాసంలో ఉసిరికను పూజించి ఉసిరిక చెట్లనీడల్లో వనభోజనాలుచేసే ఆచారం ఇప్పటికిన్నీ కానవస్తున్నది.

ఆదిశంకరులు ఒక బీదరాలింటికి భిక్ష కోసం వెళితే—ఇంట్లో మరేమీ లేనందున ఒక ఉసిరికాయ భిక్షాపాత్రలో వేసిందట! తర్వాత ఆయన ఆమె దారిద్ర్యానికి చాలా బాధపడి, లక్ష్మీదేవిని ప్రార్థించి, ఆ గృహంలో కనక వర్షం కురిసేటట్టు చేశాడు. ఉసిరికకాయ ప్రభావమేయిది!

దేవలోకంలో కుబేరునికి ప్రియమైన వృక్షం యిది! ఉసిరికచెట్టును పూజిస్తే కుబేర సంపద లభిస్తుందనే నమ్మిక మన పూర్వులకుండేది.

దీని మహత్తునుగురించి మరొక చిన్నకథ ఉన్నది. ఒకబాటసారి ప్రయాణంచేస్తూ చేస్తూ, మిక్కిలి అలసిపోయి, దారిలో ఉన్న ఒక ఉసిరికచెట్టు నీడను విశ్రాంతి తీసుకున్నాడు. కొంతసేపటికి నిద్రవచ్చి, అక్కడనే పండుకొన్నాడు. దురదృష్టవశంవల్ల ఒక పాముకరచి అతడు మరణించాడు. మరణించిన వెంటనే అతని కళేబరాన్ని పీకుకొని తినడానికి భూతాలు సిద్ధపడ్డాయి. కాని, అతని శరీరాన్ని అవి సమీపించలేకపోయాయి. దీనిని చూచిన ఆప్రాంతంలోని మహర్షులు మిక్కిలి ఆశ్చర్యపోయారు. విష్ణుదేవునికి ప్రియమైన ఉసిరిక చెట్టుక్రింద ప్రాణాలు విడవడంవల్ల—శ్రీహరి కృపకారణంగా ఆ బాటసారికి ఉత్తమగతి లభించినది. దీనివల్ల ఉసిరికచెట్టును ఇంటి ఆవరణలో నాటి. పెంచితే పుణ్యమూ, పురుషార్థమూ లభిస్తాయని గ్రహించవలసి ఉన్నది.

వెళ్ళబోతూంటే "నీ పేషంట్సుని రేపు రావద్దని చెప్పు—అంది శాంతమ్మ.

"అతడు వచ్చేది సాయంత్రంకద... సాయంత్రం వద్దని చెబితే సరిపోదా ?..."

"నీ మాటేగాని, నామాట తలకెక్కదా? అయ్యోతల్లి ఎందుకు చెబుతోందోనన్న ఆలోచనైనా లేదునీకు..."

శాంతమ్మ కోపం తెచ్చుకుంది. పద్మావతి నవ్వి, "కోపం తెచ్చుకోకే అమ్మా... పొద్దున్న నాకు పనేముంది ?..." అంది.

"నీకు తలంటు పొయ్యాలి..."

"సరేలేవే అమ్మా... 'అర్జంటు కేసుల' వాళ్ళను పొద్దున్నరమ్మంటాను... వాళ్ళను అరగంటలో పంపేస్తాను సరేనా?..."

శాంతమ్మ మాట్లాడలేదు. పద్మావతి వెనక్కి వచ్చి గారంగా

"సరేననవే అమ్మా..." అంది.

శాంతమ్మ నవ్వేసింది. పద్మావతి ముందు గదిలోకి వెళ్ళిపోయింది. కూతురు తిరిగి లోపలకు వచ్చేది తొమ్మిది గంటలకేనని శాంతమ్మకు తెలుసు.

ఆ రాత్రిచాలాసేపటివరకూ శాంతమ్మకు నిద్రపట్టిందికాదు. ఈ సంబంధమైనా అయితే బావుండునని చాలాసార్లు అనుకుంది,

పద్మావతి పెళ్లి

పద్మావతి ఆలోచిస్తూ పడుకుంది. ఆమె కళ్ళ ముందు గతమంతా మెదిలింది.

వెంకట్రామయ్య గారి స్వస్థలం రాజమండ్రి. ఆయనకు ఆవూళ్ళో డాబాయిల్లు, చాగల్లులో రెండెకరాల మాగాణీ పొలమూ ఉన్నాయి. ఆయన భార్య శాంతమ్మ. ఆవిడకు చాలాకాలం వరకూ కడుపు పండిందికాదు. పెళ్ళయిన పదిహేనేళ్ళకి పద్మావతి పుట్టింది. వెంకట్రామయ్యగారు ఉద్యోగరీత్యా చాలా వూళ్ళుతిరిగి, రాష్ట్ర 'సెక్రటేరియట్'లో 'సెక్షను ఆఫీసరు'గా హైదరాబాదు చేరారు.

పద్మావతిపుట్టడమే అందంగా పుట్టింది. లేకలేక పుట్టిన పిల్ల కావడం వల్ల అల్లారుముద్దుగా పెరిగింది. పద్మావతి చురుకైనదీ, తెలివైనదీ కావడంవల్ల ప్రతిక్లాసూ 'ఫస్టు' గానే పాసవుతూ వచ్చింది. వెంకట్రామయ్య గారు ఆమె చదువు విషయంలో అమితశ్రద్ధ వహించేవారు. ఆయన ఈ కాలపు మనిషి. శాంతమ్మ ఈ కాలపు మనిషయినా, పాత కాలపు భావాలు ఆమెలో జీర్ణించుకు పోయినాయి! అందువల్లనే పద్మావతి వ్యక్తురాలు కావడంతోనే పెళ్ళి చేసేయ్యాలంది. పద్మావతి చదువుకుంటానంటే వెంకట్రామయ్య గారు కాదనలేదు; పైపెచ్చు శాంతమ్మను సమాధానపరిచారు. 'పి. యు. సి' 'బయోలాజికల్ సైన్సెస్'తో 'ఫస్టుక్లాసు'లో పాసయింది. నలుగురూ ఆమెను 'మెడిసిన్' చదవమన్నారు. ఆమె కూడా ముచ్చటపడింది. శాంతమ్మ 'ఆచదువు మనయింటా వంటా లేదని' మొత్తుకున్నా వెంకట్రామయ్యగారు వినలేదు. పద్మావతి 'మెడిసిన్' లోచేరింది. వెంకట్రామయ్యగారు 'ఎసిస్టెంటు సెక్రటరీ' అయ్యారు. రాజమండ్రిలో యిల్లూ, చాగల్లులో పొలమూ అమ్మేసి 'విజయనగర్ కాలనీలో' 'హౌసింగ్ బోర్డు' యిల్లు కొన్నారు. ఇంటిచుట్టూ విశాలమైన పెరడువుంది. ముందుగది; ఎరండా... వెనుక రెండు పడగ్గదులూ, భోజనాలగదీ, వంటిల్లూ మొదలైనవి ఉన్నాయి.

పద్మావతి అందమైనది. అయిదడుగుల నాలుగంగుళాల పొడవు. పసిడి ఛాయ. కోల ముఖం. కలువ రేకుల్లా విశాలమైన కళ్ళు. మృదువైన నాసిక. ఎత్తయిన రొమ్ములు.. పిరుదుల వరకూ వత్తయిన తలకట్టు... మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే రూపం ఆమెది. 'మెడిసిన్'లో చేరినా ఆమె అలంకరణలో

మార్పు లేదు. 'బెల్ బాటమ్ 'పేంట్లు' వెయ్యలేదు; లుంగీలు కట్టలేదు; 'మేక్సీలు' వెయ్యలేదు; 'బ్రాడ్‌నెక్' జాకెట్లు వెయ్య లేదు. నిండుగా చీర కట్టుకుని; క్లోజ్‌నెక్ జాకెట్లు వేసేది. జడల్లుకుని పువ్వులు తురుముకునేది 'హైహీల్సు' చెప్పులు కాకుండా మామూలు చెప్పులే వేసేది. ఆమె వేషధారణ చూసి తోటి విద్యార్థినులు 'అమ్మమ్మ' అనుకునే వారు; ఆమెఅందాన్ని చూసి ప్రేమలో పడ్డ తోటి విద్యార్థులకు 'హౌస్ సర్జన్'లకు; 'జూనియర్ డాక్టర్ల'కు ఏ విధమైన 'రెస్పాన్సు' ఉండేది కాదు! వాళ్ళు విసుగెత్తి 'జడపదార్థ' మనుకునే వారు. ఎల్లవేళలా ఆమె ఏకాగ్రత చదువు పైనే వుండేది. అందువల్లనే ప్రతీ సంవత్సరమూ ఫస్టుగానే వచ్చేది. ప్రొఫెసర్లు ఆమెను ఎంతగానో అభిమానించేవారు. అందులో సీతాదేవి మరీనూ. ఆవిడ పద్మావతికన్నా ఏడెనిమిదేళ్ళు పెద్దది. 'ఎమ్ డి.' 'పీడియాట్రిక్స్'తో పాసయింది. ఆవిడ కాలేజీలో 'ఎసిస్టెంట్ ప్రొఫెసర్'. హాస్పిటల్లో 'ఎసిస్టెంట్ సివిల్ సర్జన్'. ఆవిడ అంటూండేది. 'నాకు ప్రతి సంవత్సరమూ కొత్త స్టూడెంట్సు' వస్తుంటారు; పోతూంటారు కానీ నీలాంటి 'స్టూడెంట్సు' అరుదు పద్మావతీ' అని.

పద్మావతి 'ఎమ్. బి. బి. ఎస్' పూర్తి చేసి, 'హౌస్ సర్జన్'గా చేరింది. అది పూర్తయింది. వెంకట్రామయ్యగారు 'రిటైర'య్యారు. కూతురుకి పెళ్ళి సంబంధాలు చూడసాగారు. ఒకసారి పద్మావతి సీతాదేవి దగ్గరకు వెళ్ళినప్పుడు 'ఏం చేస్తున్నావు పద్మావతీ' అందావిడ. పద్మావతి 'ఏమీ చెయ్యడం లేదు'ని చెప్పాక ఆవిడ నొచ్చుకుంది. 'నీకు అపూర్వమైన మేధా సంపత్తి వుంది పద్మావతీ... ఇంత చదువూ చదివి, గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నావా?... నీ చదువు ప్రజలకు ఉపయోగ పడాలి కద... పెళ్ళయ్యాక భర్తకి ఇష్టం లేకపోతే అది వేరే సంగతి... కనీసం అప్పటి వరకైనా 'ప్రాక్టీసు' పెట్టు...' అంది. పద్మావతి తండ్రితో 'నాన్నా... పెళ్ళయ్యేంత వరకూ యింట్లో ఖాళీగా కూర్చోవడ మెందుకు... అంతవరకూ యింట్లో 'క్లినిక్ పెట్టుకుంటాను' అంది. వెంకట్రామయ్యగారు కాదనలేదు. ఎందువల్లనంటే వరుడు మార్కెట్టులో దొరికే కూరగాయ కాదు! 'ఎమ్. బి. బి ఎస్' పాసయిన తన కూతురికి; అందమూ, గుణగణాలూ వున్న తన కూతురికి సరైన జోడీని వెతకడానికి 'టైము' పడుతుంది!

పద్మావతి 'ప్రాక్టీసు' పెట్టింది. ముందు గదిని 'క్లినిక్' గా మార్చుకుంది. వరండాలో 'పేషంట్లు' కూర్చోడానికి వీలుగా బల్లలు వేయించింది. ఉదయం ఏడుగంటలకు వచ్చి రాత్రి తొమ్మిదింటి వరకూ వుండేలా ఓ పని పిల్లను కుదుర్చుకుంది. దాని పేరు సుబ్బులు. పద్నాలుగేళ్ళ వయసుంటుంది. తనకు కావాల్సినవి అందిస్తూ వుండడమే కాక 'టెంపరేచర్' చూడ్డమూ, 'సిరెంజ్ స్టెరిలైజ్' చెయ్యడమూ మొదలైనవి నేర్పింది. పద్మావతి 'పేషంట్లు'ను చూడ్డానికి బయటకు వెళ్ళినప్పుడు, ఆఫీసరు వెనుకనడచే 'డవాలా' బంట్రోతులా 'మెడికల్‌బేగు' పట్టుకుని ఆమె వెనుక వెడుతుంది!

కొద్దినెలల తర్వాత వెంకట్రామయ్య గారికి హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. ఆయన్ను ఉస్మానియాహాస్పిటల్లో చేర్పించింది పద్మావతి. పేరు ప్రఖ్యాతులున్న 'స్పెషలిస్టు' లు ఎంతగా ప్రయత్నించినా, ఆయన ప్రాణాన్ని నిలబెట్టలేక పోయారు. 'డాక్టరునై వుండి నాన్నను రక్షించుకోలేక పోయాను' ని కుమిలి పోయింది పద్మావతి. శాంతమ్మ విచారానికి హద్దులేదు. భర్తపోయాడని ఓ ప్రక్కవిచారం; మరోప్రక్క వున్న ఒక్క కూతురికీ పెళ్ళికాలేదన్న దిగులు మరోప్రక్క. ఆయన వుండగానే దీని పెళ్ళయితే తనకీ బెంగ వుండేదికాదు. 'ఈ డాక్టరు చదువు మన యింటావంటా లేదు. లక్షణంగా పెళ్ళి చెయ్యండి' అంటే విన్నారు కాదు.


రోజులు గడిచిన కొద్దీ పద్మావతి 'ప్రాక్టీసు' రానురాను పుంజుకుంది. సీతాదేవి చాలా సంతోషించింది.

ఇంటికి వచ్చిన బంధు మిత్రులతో కూతురి పెళ్ళి విషయమే మాట్లాడేది శాంతమ్మ. తమ్ముడికి వ్రాసిన ప్రతీ ఉత్తరంలోనూ పద్మావతి పెళ్ళి విషయమే వ్రాసేది.

రెండేళ్ళు గడచినాయి. సీతాదేవి సలహాపై పద్మావతి 'ఎమ్. డి' 'పీడియాట్రిక్స్'లో చేరింది. పొద్దున్న పదింటి వరకూ 'క్లినిక్'లో కూర్చుని, ఆ తర్వాత భోజనం చేసి కాలేజికి వెళ్ళేది. సాయంత్రం కాలేజి నుండి యింటికి వచ్చాక ఓ గంట విశ్రాంతి తీసుకుని 'క్లినిక్'లోకి వెళ్ళి రాత్రి ఎనిమిదింటివరకూ కూర్చునేది.

పద్మావతి ఎమ్. డి. పాసయింది.

పద్మావతి దగ్గరకు వచ్చే పేషెంట్లు వివిధ రకాల మనస్తత్వాలు కలవాళ్ళు. కొందరు ధనవంతులు మందులకు ఎంత డబ్బయినా ఖర్చుపెట్టేవారు కాని డాక్టరు 'ఫీజు' దగ్గరకు వచ్చేసరికి కొసరి కొసరి ఇచ్చేవారు! వాళ్ళను చూసి నవ్వుకునేది పద్మావతి. ఇక బీదవాళ్ళు తగిన 'ఫీజు'



ఇవ్వలేక పోయినందుకు బాధపడేవారు. వాళ్లకు తనకు వచ్చిన 'ఫ్రీ సాంపిల్స్' ఉచితంగానే ఇచ్చేది. వాళ్లు ఇచ్చినది సంతోషంతో పుచ్చుకునేది. తన దగ్గరకు వచ్చే 'పేషంట్ల' దగ్గర డబ్బు గుంజాలనే మనస్తత్వం కాదామెది.

'డాక్టరు తల్లీ... నా పిల్లాడిని రక్షించావమ్మా... నీ మేలు మరువలేనమ్మా...'

'నా ప్రాణం పోసేవమ్మా డాక్టరమ్మా. నే చచ్చిపోతే నా పిల్లలు దిక్కులేనివాళ్లయి పోయేవారు. చల్లని నీ కడుపున పుడతానమ్మా...'.

'తల్లి, బిడ్డల్ని రక్షించావమ్మా ఆపిల్లకి నీపేరు పెట్టుకుంటామమ్మా...' ఇలాంటి మాటలు విన్నప్పుడు పద్మావతి పెదవులపై చిరునవ్వు మెరుస్తుంది.

కొంతమంది నవ దంపతులు వచ్చేవారు. భర్త ముఖంలో ఆత్రుత; భార్య ముఖంలో సిగ్గు. పద్మావతి ఆమెను పరీక్షచేసి, అతడితో 'మీరు తండ్రి కాబోతున్నారని' చెప్పినప్పుడు; అతగాడి ముఖంలో ఏదో

పద్మావతి పెళ్లి

సాధించినప్పటి సంతోషం. ఆమె ముఖంలో ఓ విధమైన తృప్తి. నవ దంపతుల్ని చూసినప్పుడు పద్మావతి మనసు పెళ్లిపైపు మళ్లేది. తనకూ భర్త, ఇల్లూ, ముద్దులొలికే పిల్లలూ కావాలి. తనను చేసుకుంటామంటూ వచ్చినప్పుడు, ఆ బాధ్యత తండ్రిపై వేసింది. తనకు తానుగా తన భాగస్వామిని ఎన్నుకునే చొరవా సాహసమూ లేవు. తను డాక్టరయ్యాక తండ్రి ఒకటి రెండు సంబంధాలు చూశాడు. అది ఆయనకే నచ్చలేదు. తనను వాళ్లకు చూపించనే లేదు!

ఇంతవరకూ పద్మావతిని ఆయిదుగురు చూసుకుని వెళ్లారు. వాళ్లలో ఇద్దరు డాక్టర్లు. అందులో ఒకతను ఎమ్. బి. బి. ఎస్. అతడికి పద్మావతి నచ్చింది. అతడి తండ్రి కట్నం కోరలేదు కాని, 'ఎంబాసిడర్' కారూ భార్యా భర్తలు కలిసి ఆధునికమైన 'నర్సింగ్ హోం' పెట్టుకోడానికి నూతన వైద్య పరికరాలూ, 'ఫర్నిచరూ' కోరడమేకాక, ఇల్లు తన కొడుకు పేర రాసియ్యాలన్నాడు! మరొకతను ఎమ్. ఎస్ పాసయ్యాడు. 'ఫారిన్' వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నాడు అందువల్ల అతడికి యాభైవేలు కట్నం కావాలి! పద్మావతికి వాళ్లపై ఎక్కడలేని అసహ్యము వేసింది. వైద్యవృత్తి ఎంతగౌరవప్రదమైనది! ఆ చదువు చదివినందువల్ల 'కళ్యాణ మార్కెట్టులో వాళ్ల రేటు' అంతగా పెరిగిపోవాలా? ఏమయినా అంటే 'మావాడి చదువుకి ఎంతఖర్చు పెట్టాం' అంటారు తనూ ఆచదువే చదివిందనీ, 'తన చదువుకీ అంత ఖర్చయిందని' ఆలోచించరు! తక్కిన ముగ్గురూ — ఓ ఇంజనీరు, ఓ బ్యాంకిలో ఆఫీసరు, ఓ కంపెనీలో ఆఫీసరు వాళ్ళు పిల్ల నచ్చలేదని ఎలా అనగలరు? పద్మావతికి అందానికి తగ్గట్టు సుగుణమెక్కువ మనసుంది. ఆమె కళ్లల్లో పసితనపు అమాయకత్వం వుంది. స్వరంలో వీణారవపు మధురిమ వుంది. పెదవులపై విరజాజుల చిందు

గిసికత్తెవే ననుకుంటే అదిపొదు వంట చెయ్యటంలో అందెవేసిన చెయ్యి తనయిల్లు ఎలా వుంచుకోవాలో ఆమెకు బాగా తెలుసు. అయితే వాళ్ళు ముగ్గురూ ఎందుకు వచ్చి చూసినట్లు? నిజంగా జాతకాలు కుదర లేదా? అది కాదు విషయం ఓ డాక్టరుని నేను చేసే ధైర్యం వాళ్ళకు లేదు డాక్టరు ఎలా వుంటుందోనని చూడ్డానికి వచ్చారేమో? వాళ్ళకు నచ్చనిది ఆమె చదివిన చదువు!

పద్మావతి సీతాదేవిదగ్గరకు అప్పుడప్పుడు వెళుతూనే ఉంటుంది వెళ్ళినప్పుడల్లా! ఇంక పెళ్ళిచేసుకో పద్మావతీ ఎంతడాక్టర్లైనా, మనకూ భర్తా, పిల్లలూ, యిల్లూ వుండాలి. అవి లేకపోతే జీవితానికి నిండే లేదు! అంటుంది పద్మావతి సిగ్గుపడుతూ, 'చేసుకోవాలనే అనుకుంటున్నాను మేష్టారు' అంటుంది ఇంకా ఎప్పుడు? అంటుంది సీతాదేవి పద్మావతి తనను చూసుకుని వెళ్ళిన వాళ్ళను గురించిచెబుతుంది. తనను చూసుకుని వెళ్ళిన డాక్టర్ల కట్నం కానుకల విషయంలో కోరికల గురించి చెప్పినప్పుడు సీతాదేవి నిట్టూర్చి 'డాక్టర్లు కొందరు ఆ వృత్తికే మచ్చ తెస్తున్నారు. నాసలహా ఏమిటంటే పద్మావతి...నువ్వు మాత్రం డాక్టరిని చేసుకోకు..' అంది సీతాదేవి 'ఎమ్.డి' పాసయినా, కాలేజీలో 'ఎసిస్టెంటు ప్రొఫెసరుగానూ, హాస్పిటల్లో 'ఎసిస్టెంట్ సివిల్ సర్జన్' గానూ పనిచేస్తూ ఉంటూన్నా, ఆమె తండ్రికి కట్నం ఇవ్వడం తప్పలేదు. పాతికవేల కట్నం, కారు, 'క్లినిక్' పెట్టుకోడానికి వేరే డబ్బు యిచ్చాడు—సీతదేవి భర్త కృష్ణమూర్తి 'ఎమ్. బి. బి. ఎస్' మాత్రమే. అయినా అతడు 'క్లినిక్' లో కూడా సీతాదేవి భర్తగానే మసలుతాడు! ఆవిడను స్వంతంగా వైద్యం చెయ్యనీయడు. ప్రతీ విషయంలోనూ సలహాలిస్తాడు. ఆమెకు అసలు వైద్యమే తెలియనట్లు ప్రవర్తిస్తాడు. పేషంట్లముందు ఆమెను 'కంపౌండరు'లా చూస్తాడు. 'సిరెంజ్ స్టెరిలైజ్' చెయ్యడం ఆమె వంతయితే, 'ఇంజెక్షన్' యివ్వడం అతడి వంతు! అతడు తాళి కట్టిన భర్త. లోలోపల ఎంత బాధపడ్డా, సీతాదేవి నోరు మెదపదు!

(ఇంకా వుంది)

డాక్టర్ సలహాలు

—డా॥ కె వెంకటేశ్వరరావు

వి. వి. ఎల్. కృత్తివెన్ను

నాకు తరచు నోటిపూత వస్తుంది. విరోచన బద్ధకము నోటికి రుచిలేక పోవుట ఉన్నది. దీనికి ఏమి వాడమంటారు.

తరచు నోటిపూత రావటానికి బికాంప్లెక్స్ విటమిన్లలోపంతోబాటు ఫంగస్ ఇన్‌ఫెక్షన్ ముఖ్య కారణం అవుతుంది.

బికాంప్లెక్స్‌లో గూడా విటమిన్ బి—2 అయిన రిబోఫ్లేవిన్ లోపంవల్ల ఎక్కువగా నోటి పూత వస్తుంది.

రిబోఫ్లేవిన్ ఇంజక్షన్, మాత్రలు వాడటం, నోటికి పైపూతగా డిక్వాడిన్ పెయింట్ పూయటం, ఆకుకూరలు ఎక్కువగా తినటం మొదలయిన వాటి వల్ల మీనోటిపూత త్వరగా నయమవుతుంది. కొబ్బరి పాలు, కామంచి ఆకురసం, పచ్చబియ్యపు జావవల్ల కూడా ఈ పూత త్వరితంగా నయమవు తుంది.

కె. ఎస్. గుడివాడ

మాపాపకు ఇప్పుడు 3 నెలలు. పుట్టినప్పటినుండి రోజూ 4, 5 సార్లు విరోచనము అవుతుంది పగలు 3, 4 గంటలు నిద్రపోతుంది. రాత్రి 12 గం.లు దాటితేగాని నిద్రపోదు. పాపకు తల్లిపాలే ఆహారము. తరచు వాయువు విడుస్తుంది. పగలు ఎక్కువసేపు నిద్రపోకపోయినా రాత్రి 12 గంటల దాకా మేల్కొని వుండటానికి, ఈ వాయువు విడవ టానికి ఏమైనా సంబంధము ఉన్నదా?

3 నెలల పిల్లలకి రోజుకి 4, 5 సార్లు విరేచనం అవటం చాలా సహజం. పాప రాత్రి 12 గం.ల వరకూ మేల్కొని ఉండటానికి, వాయువు రావటా నికి సంబంధంలేదు. వాయువు ఎక్కువగా రావటానికి కడుపులోని పాలు ఎన్‌జైముల ప్రభావంవల్ల ఫెర్మెంట్ చెందటం ముఖ్యకారణం. దీనికి లాక్టిసిన్ అనే మందుని పాలలో వైద్యుల సలహా ప్రకారం కలిపి వాడండి.

వి. కె ఆర్ ఒంగోలు

నా వయస్సు 22 సం॥లు. నాకు 4 సం.లనుండి ఇస్నోఫీలియా ఉన్నది. అప్పుడప్పుడు దగ్గు, జలుబు వస్తుంది. ఇవి వచ్చినప్పుడు మందులువాడితే తాత్కాలికముగ తగ్గుతుంది. తరువాత వస్తూ వుంటుంది. దీనికి శాశ్వత నివారణోపాయములేదా?

ఇస్నోఫీలియా అనేది రోగలక్షణమేగాని రోగం కాదు. శరీరంలో ఏ భాగంలోనైనా అలర్జీ ఉన్నప్పుడు నెత్తురులోని తెల్లకణాల సంఖ్య పెరగటం, వాటి లోని ఒకఅంశమైన ఇస్నోఫిల్స్ సంఖ్య పెరగటం జరుగుతుంది. శరీరంలోని అలర్జీకి గల కారణాన్ని కనుగొని దానికి చికిత్స చేయించుకొంటేగాని ఈసంఖ్య తగ్గదు. అప్పుడే ఈ రోగానికి శాశ్వతనివారణ లభిస్తుంది.

ఎస్. ఆర్. కె. గుడివాడ

నావయస్సు 25 సం॥లు. నేను 20 రోజుల క్రితం ఇతర స్త్రీతో కలవటం వల్ల యూరిన్ పోవునపుడు మంట, చీములాంటిది చుక్కలు చుక్కలుగా పడినది. డాక్టర్ చెప్పిన 'సెప్‌ట్రిన్' మాత్రలు రోజుకి రెండు చొప్పున 6 రోజులు వాడినాను. అప్పటినుండి ఏమీ లేదు. దీనికి కారణము, ఇంకా ఏమైనా జాగ్రత్తలు తెల్ప ప్రార్థన.

ఈ రోగం "గనోరియా"ని సూచిస్తున్నది. దీనికి పి.ఎ.ఎం. ఇంజెక్షన్‌గాని, పెనిడ్యూర్ ఇంజెక్షన్‌గాని—వైద్యుల చేత (టెస్ట్‌డోస్ ఇచ్చిన అనంతరం) వరుసగా 15 రోజులపాటు చేయించు కోవాలి. దానితో బాటుగా మాండిలాన్ మాత్రలు రోజుకి రెండు చొప్పున వరుసగా ఆరు రోజులు వాడితే మంచిది.

పి. ఎస్. హెచ్. కె. దేవరపల్లి

నావయస్సు 19 సం॥లు. నాకు తొడల వద్ద దురద పుట్టి, పుండ్లు అయినవి. డాక్టరు సలహాపై గ్రైసోవిన్ మాత్రలు, ఆయింట్‌మెంట్ దాదాపు రెండునెలలు వాడితిని. అవి తగ్గి నట్టేతగ్గి మరల వచ్చినవి. దీనికి నివారణ ఏమిటి?

తొడల వద్ద దురద ఉన్నప్పుడు 'గ్రైసోవిన్' మాత్రలు రోజుకి 7 చొప్పున 10 రోజులపాటు లోపలికి తీసుకొంటూ, పైపూతగా కెనలాగ్-ఎస్ ఆయింట్‌మెంట్ వాడాలి. ఒక్కోసారి మరో 10 రోజులు ఈ మాత్రలను వాడవలసిన అవసరం ఉంటుంది. అదే సమయంలో అండర్ వేర్ మొదలయిన గుడ్డలను వాషింగ్ సోడాలో ముంచి ఉడకబెట్టిన తర్వాతనే తిరిగి వాడవలసి ఉంటుంది లేకపోతే ఈ ఫంగస్ గుడ్డలకి అంటుకొని మరల అదే విధంగా దురద వచ్చే అవకాశం ఉన్నది.

పి. ఎచ్. ఎస్. ఆర్ ఖమ్మం

నా వయస్సు 40 సం॥లు. నాకు రెండు మూడు నెలల నుండి దగ్గు, ఆయాసము ఎక్కువగా వచ్చు చున్నవి. రాత్రిళ్ళు దగ్గు ఎక్కువగా వచ్చుచున్నది.

ఈ లక్షణాలు "ఆస్తమా" రోగాన్ని సూచిస్తున్నాయి.

ఈ రోగానికి ఏదైనా అలర్జీ ముఖ్యకారణం అవుతుంది. ఏదైనా ఆహార పదార్థానికిగాని, గాలి మార్పులకిగాని, బూజు మొదలయిన వాటివల్ల గాని ఈరోగం రావచ్చును.

ఈ రోగం ఉన్నవారు ఎఫిడ్రిన్, టెడ్రాల్, ఫెడ్రాల్ ఎస్ ఎ మొదలయిన మాత్రలను వైద్య సలహా ప్రకారం వాడవలసి ఉంటుంది. మీరు ముందుగా ఛాతీ-X-రే తీయించుకొని రోగ నిర్ధారణ చేయించుకోవటం అవసరం.



కదన రంగం

కలువకొలను సదానంద



నేల ఈనింది. రాడ్డు ఈనింది. రోడ్డు పక్కమన్న రైల్వే ఓవర్ బ్రిడ్జీ ఈనింది. రోడ్డు పొడుగునా వున్న ప్రతి మిద్దె, ప్రతి మేడ, ప్రతి పిట్టగోడా ఈనింది. ఊరు ఊరే ఈనింది. ఎక్కడ చూచినా జనమే, బాలనాగమ్మ కథలో తలారి రాముడి సంతానంలా !

అందరి శరీరాలమీదా కొత్త ఉడుపు లున్నాయి. అందరి ముఖాలూ తేటగా వున్నాయి, అందరి గుండెల్లోనూ ఉత్సాహం పరవళ్లు తొక్కుతోంది. ఇంకా ఒంటిగంట న్నర కాలేదు. నేల ఈనిన జనమంతా అప్పటికే సుష్టుగా భోంచేసి వచ్చారేమో; నీరసం అన్నది ఏ కళ్ళలోనూ మచ్చుకైనా కనిపించటం లేదు. వీలైనంతలో నిండుగా ముస్తాబై మునురుకొన్న జన సందోహం— భగభగలాడుతూన్న మధ్యాహ్నపు ఎండలో కుప్పబోసిన నవరత్న రాశిలా ధగధగ లాడి పోతున్నది.

ఏడాది కొకసారి వచ్చే పండుగ, ఊళ్లో ప్రతిఏటా జరిగే జాతర. దానికి సాటివచ్చే వినోదం మరొకటి లేదు. వేడుకలకు సంపిద్దులై వాడుకగా వచ్చినవాళ్లే అందరూ. నేలపై వెలసిన ఆ నందనంలో పువ్వులన్నీ నవనవలాడుతూ వుండటం సహజమే! అయితే, పున్నమి చంద్రునిలో మచ్చలా, ఆనంద గీతికలో అపశృతిలా, శృంగార మాధుర్యంలో నఖక్షతంలా, ప్రకృతిలో వికృతిలా— ఒక శోకమూర్తి ఒడ్డుకు రాలేక ఆ ఉత్సవ జలధిలో మునకలు వేస్తున్నాడని ఎవరికీ తెలియదు.

ఆ రోజు కనుమ పండుగ. పశువులన్నిటికీ ఆటవిడుపు. ఆటవిడుపు అని పేరేగానీ అసలు ఆట జరిగేది వాటితోనే! తెల్లవారగానే ఊళ్లో పశువు లన్నిటినీ శుభ్రంగా కడిగారు. ఉప్పుచెక్క దంచి వాటికి తిన బెట్టారు. కొమ్ములు సాపుచేసి రంగులు వేశారు. కొమ్ములకు ప్రభలు కట్టారు. నెమలి ఈకలు తురిమారు. ఎవరి మోజుకు తగ్గట్టు వాళ్ల పశువుల్ని అలంకరించుకున్నారు.

పశువులు పరిగెత్తేటంత మేర— వీధులకు అడ్డంగా మామిడాకుల తోరణాలు, రంగు కాగితాల తోరణాలు వేలాడ గట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు పశువుల్ని తరుముతారని ఊరూ వాడా దండోరా వేయించారు. చుట్టు పక్కవున్న పల్లెజనాలు మాత్రం పన్నెండు గంట అయ్యేసరికే ఊరి మీద పడ్డారు. తేనెపట్టు చుట్టూ అంటుకున్న ఈగల్లా.

'అల్లీ' దగ్గిర నిలబడ్డాడు అడుసుపల్లి అప్పోజీనాయుడు. పండుగ వేడుకలన్నీ ఒక ఎత్తు, అప్పోజీ నాయుడి హంగు మాత్రమే ఒక ఎత్తు! బెర్లిన్ చొక్కా తొడుక్కున్నాడు. మల్లు పంచె కట్టుకున్నాడు. అతని ఉంగరాల జుత్తు దువ్వినా దువ్వకోనట్లే వుంటుంది; దువ్వకోకున్నా దువ్వుకున్నట్లే వుంటుంది. కొంచెం మందు కూడా కొట్టాడేమో, మరింత హుందాగా వున్నాడు.

అడుసుపల్లి అప్పోజీ అంటే తెలియని వాళ్లు ఆ ఫిర్కాలోనే లేరు. అతనంటే అందరికీ గౌరవం. అడుసుపల్లి అప్పోజీ ఎదురుగా వస్తున్నాడంటే ఎంతటి వాళ్లయినా సరే కాసెపు ఆగి, ఒక్కమాటైనా చిరునవ్వుతో పలకరించి ముందుకు సాగుతుంటారు. ఇందుకు కారణం ఏమై వుంటుంది? ఆస్తిపాస్తు లందామా? మరి, అతని కంటే ఎక్కువ ఆస్తులున్నవాళ్ళు ఊళ్లో బోలెడు మంది వున్నారు కదా!... అసలు కారణం యిది. రాజ్యం వీర భోజ్యం అని ఏనాడో అన్నారు. గౌరవ మర్యాదల్ని రాజ్యంతో పోల్చుకుందాం. పాతికేళ్లునిండిన అడుసుపల్లి అప్పోజీ ఆరడుగుల ఎత్తువాడు. మెలితిరిగిన కండలున్నవాడు. కోరమీసాల్ని జాతికోడెల్నా పోషిస్తున్నవాడు. గుండె ధైర్యానికి దాఖలాగా చేవ కర్రల్లాంటి ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడి, ముఖం మీద గాయపు గుర్తు లనబడే గ్రేష్ఠ పతకాల్ని గెలుచుకున్నవాడు. మంచివాళ్ళయినా చెడ్డ వాళ్ళయినా అద్దంలో నీడ చూసుకుంటే, అందులో అప్పోజి నాయుడే కనిపిస్తాడు.

... ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైదరాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



కదన రంగం

అప్పాజీ అక్కడ దగ్గర నిలబడటానికి కారణం వుంది. చెరుకూరి గురవయ్యగారి కోడె ఇవాళ బరిలోకి రాబోతోంది. దాని కొమ్ముకు కట్టిన అంగవస్త్రంలో ఏభై రూపాయల పైకం వుంటుంది. ఆ కోడెను తరిమి, ఆ పైకాన్ని చేజిక్కించుకోవటం అన్నది మొనగాళ్ళ కందరికీ ఒక సవాలు! అప్పాజీకి కావలసింది పైకం కాదు; ప్రతిష్ఠ!

అక్కడికి వందగజాల దూరంలో సత్యమ్మ గుడి దగ్గర మేడ కింది గదిలో మైకు అమర్చారు. మేడ చివర ఎత్తుగా నాలుగు దిక్కులకీ చూస్తూ నాలుగు లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేశారు. పిచ్చుక మీదికి విసిరిన వలలాగా లౌడ్‌స్పీకర్లలోంచి సినిమా పాటలు దూకుతున్నాయి— చుట్టూవున్న జనం మీదికి. మధ్య మధ్య ఎనౌన్స్‌మెంట్లు!

పశువుల్ని తరమటం అనే తంతు సత్యమ్మగుడి దగ్గర నుంచీ ప్రారంభమవు తుంది. అలా పరిగెత్తే పశువుల్ని లొంగ దీసుకుని వాటి నుదుట కట్టిన ప్రభల్ని, కొమ్ములకు కట్టిన పందెపు సొమ్ముల్ని వూడదీసుకోవటం వీరోచిత కృత్యం అని పించుకుంటుంది. పరుగు మొదలు పెట్టిన పశువును సత్యమ్మగుడి దగ్గర నుంచీ వంద గజాలదాకా ఎవరూ తాకటానికి వీలేదు. పట్టుకోవాలన్నా, ప్రభల్ని వూడబెరుక్కోవా లన్నా—ఆ హద్దు దాటిన తర్వాతనే, ఆ హద్దునే అక్కడ అంటారు. యోధాను యోధులంతా అక్కడ దగ్గరే కాపు వేశారు. చంద్రుడి పక్కన చుక్కల్లా — వాళ్ళంతా అప్పాజీముందు వెలవెలబోతున్నారు.

చుట్టూ ఉప్పెనలా జనం! ఈలలు, కేకలు, బాతులు, లౌడ్‌స్పీకర్‌లోంచి సినిమా పాటల హోరు.

వాచీలోకి చూసుకున్నారు అప్పాజీ. ఇంకా ఒక నిమిషం వ్యవధి వుంది. ఆ నిమిషం ఒక యుగంలా అనిపిస్తోంది.

నూతిలో మూలుగులా చెవి పక్కన "సార్..." అనే సంబోధన వినిపించటంతో పక్కకు చూశాడు అప్పాజీ. ఒరుసు కుంటోన్న గుంపులోంచి యువతలికి — అప్పాజీ చంకలోకి వొచ్చేశాడొక సన్నగరు ప్రాణి, పిడుక్కొచ్చిన టూత్‌పేస్టులా!

యమగోల

— డా॥ దాశరథి

ఒక గాఢాంధకార వేళ యముడు
హుటాహుటి దేవుడి వద్దకు వెళ్ళాడు
యమగోల చేయడం మొదలు పెట్టాడు
"ఏమిటీ సంగతి?" అని దేవుడు అడిగాడు
"నేను ఒకణ్ణి హతంచేస్తే, రాజవైద్యుడు జలాల్
వెయ్యి మందిని చేస్తున్నాడు * హలాల్
అతన్నైనా తొలగించండి
నాకైనా వేరేపని కల్పించండి"
అన్నాడు ఆరాటంతో యముడు
విన్నాడు నిశ్శబ్దంగా దేవుడు

* చంపడం

[దీనికి ఒక ఫారసీ కవిత ఆధారం
కవి పేరు మాత్రం అజ్ఞాతం]

మాసి; నలిగిపోయిన పంట్లాం చొక్కా. చేతిలో చిన్న సంచీ వీపు మీద తలగడ పెడితే చాలు, నేలబారుగా పడుకునేటంత బలహీనంగా వున్నాడు. వయస్సుకేమో యువకుడే! కళ్ళల్లో అరవయ్యేళ్ళ ముసలి తనం వుంది.

ఏమిటన్నట్లు చూశారు అప్పాజీ.

పది సెకన్లపాటు గుక్క తిప్పుకోకుండా ఇంగ్లీషు పద్యం అప్పజెప్పాడు 'శోకమూర్తి'. చుట్టూవున్న హోరులో సరిగా వినిపించ లేదు.

"ఏమి టేమిటీ?" అన్నాడు అప్పాజీ.

ముక్తసరిగా తెలుగులో చెప్పటం మంచి దనుకున్నాడేమో, "అన్నంతిని రెండ్రోజు లయింది. ఒక రూపాయ్..." అన్నాడు శోకమూర్తి.

ఈ రకమైన మొరలేవీ వినిపించుకునే స్థితిలో లేదు అప్పాజీ. అతని ఆలోచనలు చెరుకూరి గురవయ్యగారి కోడె పైన మాత్రమే కేంద్రీకృతమై వున్నాయి. అతని ముఖంలో అలక్ష్యం, చీదరింపూ తొంగి చూశాయంటే, అతన్ని తప్పు పట్టవలసిన అవసరం లేదు.

ఇంతలో లౌడ్‌స్పీకర్‌లో ఎనౌన్స్‌మెంట్! "మహాజనులారా! పశువుల పండగ యింక కొన్ని క్షణాల్లోనే ప్రారంభ మౌతుంది.

అందుకుని బయలుదేరతాయి ఆ తరువాత ఊళ్ళో పశువులన్నీ పరిగెడతాయి అందరూ వాటికి దారి యిచ్చి దూరంగా వుండవలసిందని ప్రార్థన. చిన్నపిల్లలూ, స్త్రీలూ జాగ్రత్త !..." దాంతోబాటే మేడలమీద వున్న వాళ్ళకు, గోడల మీద వున్న వాళ్లకూ హెచ్చరికలు !

జనంలో తొక్కిడి! ఒడ్డువైపు తేరిపార జూచిన శోకమూర్తి మళ్ళీ ఉత్సవ జలధిలో మునిగిపోయాడు

రావణాసురుని తలకాయల్లా పదిమంది అడుసుపల్లివాళ్ళు అప్పోజీకి రెండువైపులా నిలబడి వున్నారు — 'విజయం మనదే' అంటున్న ముఖాలతో. అప్పోజీ తన వాచీ విప్పాడు పక్కనున్న తలకాయ దాన్ని అందుకుని పదిలంగా తన చేతికి కట్టుకుంది. బైరన్న చేతిలో, సైరన్న చేతిలో పూల మాలలున్నాయి. అవి తనకోసమేనని తెలుసుకోలేని అవివేకి కాదు అప్పోజీ.

తప్పెట్లూ, కొమ్ములూ బయలుదేరాయి. పరిగెత్తే ఎడ్లు పక్కదారులు చిత్తగించకుండా, వర్తులంలోకి మళ్ళించటానికి అనువైన మలుపుల్లో నిలబడ్డారు డప్పులవాళ్ళు. కట్టుకున్న మల్లుపంచె మడిచి దిట్టంగా గోచీ పెట్టుకున్నారు అప్పోజీ బలవంతపు పెళ్ళి కొడుకుల్లా బిక్కుబిక్కుమంటూ బయలుదేరాయి పిన పెద్దగారి ఎడ్లు సంబరం ప్రారంభమయింది

బక్కనీ, బలిసినవీ-ఎడ్లు ఒక్కటొక్కటే పరిగెత్తసాగాయి. బక్కవి చిత్తుగా ఓడిపోయి ఉసూరుమంటూ దౌడు తీస్తున్నాయి. బలిసినవి వసాదులాంటి వాళ్ళను సైతం ఎగరేసుకుంటూ వెళ్ళిపోతున్నాయి. సారామైకం నసాళానికంటిన గొడ్లు జనాల్లోకి దూరేస్తున్నాయి. ప్రభలు వూడిపోతున్నాయి. చొక్కాలు చిరిగిపోతున్నాయి. నేలమీద పడ్డవాళ్ళకు మోకాళ్ళూ, జబ్బలూ డోక్కుపోతున్నాయి. కేకలు, కేరింతలు, లౌడ్‌స్పీకర్ల మోత... అంతా గందరగోళం !


చిన్నకుర్రాళ్ళు కొందరు లేగదూడల్నీ, మేకల్నీ తరిమారు. హాస్యం ఎక్కువ మోతాదులో లేకపోతే పండుగ నిండుగా కూడా రంగ ప్రవేశం చేశాయి.

ఎడ్ల వెంటబడి అందుకోవటంలో, వాటి ప్రభల్ని వూడ లాక్కోవటంలో తనకున్న అనుభవాన్నంతా నెమరు వేసుకోసాగారు అప్పోజీ ఎడ్లని తరమాలంటే, దూసుకుపోయే బాణంలా పరిగెత్తగలగాలి. 'వాటిని పట్టి నిలబెట్టటానికి ముక్కుతాళ్ళూ, పలుపుతాళ్ళూ వుండవు ఎడమచేతిని కోడె మూపురం చుట్టూ వేసి లాఘవంగా అదిమి పట్టుకోవాలి. కోడెతోబాటు చకచకా పరిగెత్తాలి. ఒక్కోసారి కాళ్ళు పైకి తేలిపోతాయి. ఎడమచేతి పట్టు వదలకుండా కుడిచేత్తో కొమ్ముల్ని ఒడిసి పట్టుకోవాలి. కోడె పొగరుబోతుదయితే, విదిలించి పారేస్తుంది. కండబలం, గుండెబలం-యివి మాత్రమే చాలవు. చురుకుదనం కూడా వుండాలి. ఈ ఆయుధాలన్నిటినీ ఎప్పటికప్పుడు మెరుగ్గా ప్రయోగిస్తూ, కొమ్ముకు కట్టినముడి ఒడుపుగా విప్పాలని, కాళ్ళు తడబడకుండా ఆ పరుగుతోనే కోడెను వొదిలేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా, ఒళ్ళూనేలా—ఈ రెండూ ఒకదాన్నొకటి చెకుముకిరాళ్ళకు మల్లే కొట్టుకోక తప్పదు... అయినా అప్పోజీకి రవ్వంతైనా సందేహం లేదు. బైరన్న, సైరన్నల చేతుల్లో పూలమాలలు తనకోసమేగా వున్నాయి !

లౌడ్‌స్పీకర్ గింగురు మంది "మహా జనులారా ! ఇదిగో, చెరుకూరి గురవయ్య వుండండి. గుండెలున్న వాళ్ళకు సవాల్ ! కోడె కొమ్ముకు కట్టిన గుడ్డలో ఏభై రూపాయలున్నాయి. లాక్కో గలిగే మొనగాడుంటే లాక్కోవచ్చు !...ఇదిగో, బయలుదేరింది..."

చెరుకూరి గురయ్యగారి కోడె ఖణిల్లున రంకెవేసి మెరుపులా ముందుకు దూకింది. నేలమీది తలలన్నీ పైకి నిక్కాయి. మేడల మీది తలలన్నీ ముందుకు వొంగాయి. ఒక్క చూపుతో, ఒక్క సెకన్లో దాని రూపురేఖల్ని వర్ణించటం సాధ్యమేనా గ...బాడిదరంగు కోడె ఒళ్ళు నిగనిగలాడి పోతున్నది. దానివి కండలు కావు. రాతి గుండ్లు. మూరెడెత్తు మూపురం. మెడ చుట్టూ నడుముచుట్టూ కాలి మడమల చుట్టూ సన్నగా నల్ల వెంద్రుకలతో పేనిన తాళ్ళు మెడలో మువ్వల చప్పుడు. కొమ్ములకు ఎర్రరంగు. కొమ్ముల చివర ఇత్తడి కుప్పెలు. నెత్తిన నెమలి ఈకలు తొడిగిన కర్రపలక. పసుపు రాచిన ముఖాన కుంకుమ బొట్లు. కొమ్మున పైకం ముడివేసికట్టిన తువ్వాలు. దాని చూపుల తీవ్రతకు ఎంతగట్టి గుండెకాయైనా నెయ్యిలాగా కరిగి పోవాలసిందే.

కోడె అల్లి దాటిందో లేదో—కాంతి వేగంతో ఎగిరి మూపురం పట్టుకున్నాడు అప్పోజీ. ఆ రెండో క్షణంలోనే మరో నలుగురైదుగురు అతనికి తోడుగా రథమెక్కారు. అందర్నీ అవలీలగా లాగుతూ పరుగుదీసింది కోడె వందగజాల మేరలోనే-స్వర్గా



కదన రంగం

రోహణంలో పూర్ణమధ్యంలో కూలిపోయిన పాండుసందమల్లా ఆ నలుగు రైడుగురూ ఒక్కొక్కరుగా రాలిపోయారు. మరో ఏభై గజాలకే అప్పోజీ నాయుడు కూడా చొక్కా చింపుకుని నేలను ముద్దెట్టుకున్నాడు. ఈ ఘట్టంతో ఉత్సవం పాకాన పడింది.

అప్పోజీ సిగ్గుతో జేవురించిన ముఖంతో సగంచచ్చి, మళ్లీ అల్లీ దగ్గరికి చేరుకున్నాడు. అతనిలో పట్టుదల పదింతలైంది.

పందేనికి వొదిలిన పశువులు అలా మూడుమట్లు వేస్తాయి. అవి డప్పులవాళ్ల అటకాయింపులతో మళ్లీ సత్యమ్మ గుడి వద్దకే వచ్చేలా ఏర్పాటు! అప్పోజీకి యింకా రెండు అవకాశాలున్నాయన్న మాట.

ఈసారి లౌడ్‌స్పీకర్‌లో ఎత్తిపొడుపు. "చెరుకూరి గురవయ్యగారి కోడె — యిదిగో మళ్లీ వస్తోంది. పట్టాలనే మొనగాళ్లకు మరో ఛాన్స్!"

స్వర్గారోహణంలో రాలిపోయిన వాళ్లెవరూ మళ్లీ దాని జోలికి పోలేదు— ఒక్క అప్పోజీ తప్ప. ఈ సారి ఉడుముపట్టే పట్టాడతను. ఆ పరుగు, ఆ లాఘవం చూచి జనం ముక్కున వేలేసుకున్నారు. అడుసుపల్లి వాళ్ల పూలదండల్లో ఆశల వాసనలు గుబాళించాయి. అయితే స్వర్గానికి ఇవతలే ఉడుము జారిపోయింది. కాలు బెణికింది, భుజం నలిగిపోయింది. ఉసూరుమంటూ అల్లీ వద్దకు తిరిగి వచ్చాడు అప్పోజీ.

మూడోసారి గర్వంతో విర్రవీగింది లౌడ్‌స్పీకర్. "గుండెలున్న వాళ్ళెవరైనా వుంటే ఇదిగో, లాస్ట్‌ఛాన్స్! చెరుకూరి గురవయ్యగారి కోడె మూడోసారి—చివరిసారి వస్తోంది. సవాల్! పట్టే వీరులే లేరా?..."

దొంగలు కారుస్తూ పరిగెత్తుకొచ్చింది కోడె. అల్లీ దాటుకుంది. అందరికీ ఆశ్చర్యం గొలిపిన విషయమేమంటే — ఫిర్కాకంతా ఏకైక వీరుడు అప్పోజీ కూడా ఈసారి నుంచున్న చోటునుంచి కదల్లేదు.

అందరితో బాటు అప్పోజీని కూడా ఆశ్చర్యచకితుణ్ణి చేసిన అద్భుతం ఒకటి జరిగింది. గొల్లభామలా సన్నగా తేలిగ్గా వున్న మానవాకారం ఒకటి చెరుకూరి గురవయ్యగారి కోడె మీద వాలింది. ఆ ఆకారం కోడెతో సమఉజ్జీగా పరిగెత్తిందో, లేక కోడె ఆ ఆకారాన్ని తానే ఎగరేసుకుపోయిందో—సరిగ్గా ఎవరూ చెప్పలేరు. సుమారు రెండువందల గజాలు అవతల గొల్లభామ గాలి కెగిరిన కాగితం ముక్కలా నేలమీదికి వాలింది. పైకం కట్టిన తువ్వాలు లేక, కోడె కొమ్ము బోసిపోయింది.

ఆ గొల్లభామ ఎవరో గుర్తుపట్టగలిగాడు అప్పోజీ. వాడు ఎవరో కాదు. ప్రకృతిలో వికృతి! 'అన్నంతిని రెండ్రోజులయింది సార్!' అంటూ నూతిలోంచి లేక పెట్టిన శోకమూర్తి.

రోడ్డునిండా జనం కమ్ముకున్నారు. లౌడ్‌స్పీకర్‌లో విసురుళ్ళు తగ్గిపోయాయి. చీమలు దూరని చిట్టడివి లాంటి జన సమూహంలో శోకమూర్తి మళ్లీ కనిపించనే లేదు.

తన వాచీ అందుకుని చేతికి కట్టుకున్నాడు అప్పోజీ. గంట రెండున్నరయింది. బైరన్నకు, సైరన్నకు ముఖం చెల్లలేదేమో —ఎప్పుడో మాయమైపోయారు.

శోకమూర్తి కనిపిస్తాడేమోనని రోడ్డు పక్కన బడ్డీకొట్టు దగ్గర సిగరెట్టు కాలుస్తూ పావుగంటసేపు నిలబడ్డాడు అప్పోజీ. ఫలితం లేకపోగా, కాఫీ తాగుదామని పక్కనేవున్న హోటల్లోకి నడిచాడు. కాఫీ తాగబోతుంటే, అన్నంతిని పైకి లేస్తున్న శోకమూర్తి కనిపించాడు. బేసిన్ దగ్గరికి వెళ్లి చెయ్యి కడుక్కున్నాడు. బయటకు నడిచాడు.

సగంకాఫీ కప్పులోనే వొదిలేసి, బిల్లు చెల్లించి శోకమూర్తి వెంటబడ్డాడు అప్పోజీ. శోకమూర్తి బ్రిడ్జి దాటి, రైల్వే స్టేషన్‌లోకి నడిచాడు. బుకింగ్ ఆఫీసు దగ్గర నిలబడ్డాడు. కౌంటర్‌లోంచి లోపలికి చూసి "సార్! వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఎన్నిగంటలకొస్తుంది?" అని అడిగాడు.

"మూడుముప్పావుకు" అన్నాడు క్లర్కు.

కిటికీలోంచి కనిపిస్తున్న ఆఫీసు గోడ గడియారంలోకి చూస్తూ డబ్బు లోపలికందించి, "అనంతపురం— ఒక టిక్కెట్టివ్వండి" అన్నాడు శోకమూర్తి.

టిక్కెట్టు అందుకుని ప్లాట్‌ఫారం పైకి వచ్చాడు. కొళాయి దగ్గరికి వెళ్ళి, డొక్కుపోయిన ముంజతిని ఎన్నాళ్ళలా కడుక్కున్నాడు. నోటితో గాగాన్ని ఊదుకుంటూ వెళ్లి సిమెంటు బెంచీమీద చేరగిల బడ్డాడు. దగ్గరికి వచ్చి నిలబడ్డ అప్పోజీవైపు ఓసారి చూచి, మట్టుగా తలవాల్చుకున్నాడు.

"అనంతపురమా మీది?" అన్నాడు అప్పోజీ.

"ఊఁ!"

"... విన్నాకటడుగుతాను..."

"ఏమిటి?"

అప్పోజీ బెంచీ చివర కూర్చున్నాడు. "అదే! నా అంతటివాణ్ణి కూడా మట్టి కరిపించింది ఆ గొడ్డు. ఎవరూ చెయ్యలేనిపని నువ్వెలా చెయ్యగలిగావో— నాకు ఆశ్చర్యంగా వుంది. నీ విజయానికి కారణం ఏమిటో అర్థం కావటంలేదు..." అంటూ ఆగాడు.

అతడివైపు మరోసారి చూశాడు శోకమూర్తి. కొన్ని క్షణాలు మౌనంగా వుండి యిలా అన్నాడు: "ఈ ప్రశ్నకు నేనేం సమాధానం చెప్పగలను?... ఆదిమానవుల్ని గురించి తెలుసా మీకు? వాళ్ళు ఆహారం కోసం జంతువుల్ని వేటాడేవాళ్ళు. ఆ వేట వుందే అదొక పెద్ద రిస్క్! కొందరు వాటిని చంపగలిగేవాళ్ళు. మరి కొందరు వాటి వాతబడి చచ్చేవాళ్ళు. ఆ పోరాటంలో వాళ్ళు చచ్చినా, అది చచ్చినా— రెండూ ఒకటే! ఎందుకంటే, వాడి సమస్యకు ఆ రెండూ పరిష్కారాలే!... ఇంకా విశదంగా చెప్పక తప్పదంటే, అలాగే చెబుతాను. నేను కటిక దరిద్రుణ్ణి. డిగ్రీ సంపాదించుకున్నాను ఉద్యోగం సంపాదించుకోలేక పోతున్నాను. తిరుపతిలో ఒక ఉద్యోగానికి ఇంటర్వ్యూకి రమ్మన్నారు. చేతిలో డబ్బులేదు. అతి ప్రయాసతో తిరుపతికి రైలు టిక్కెట్టు మాత్రం కొనుక్కోగలిగాను. ఇంటర్వ్యూ అయిపోయింది. తిరుగుప్రయాణానికి లేకపోతే పోయింది; తిండికి కూడా పైసా లేకపోయింది. ఒక్క రోజంతా అక్కడే ఆగిపోయాను. గత్యంతరం లేక, నిన్న సాయంకాలం టిక్కెట్టు లేకుండా రైలెక్కాను. టిక్కెట్టు ఎగ్జామినర్ యిక్కడ దించేశాడు. ఓపిక వున్నంత వరకూ ఆకలిని భరించాను. ఇక తాళలేని పరిస్థితిలో సిగ్గును చంపుకుని నోరు తెరిచి అడిగాను..." ఈ మాట అంటూ, వాలి


వివా
రోజంతటికీ కావలసిన
చేవను పెంపొందిస్తుంది.
రాత్రిపూట సుఖంగా
నిద్రపుచ్చి ప్రొద్దున్నే
చేవతో తాజాగా
వుండేలా తయారు
చేస్తుంది.
వివా, రోజంతటికీ కావలసిన చేవను
పెంపొందిస్తుంది !
వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా,
దీనిలో శక్తినిచ్చే మాల్ట్, ధాతువుల (టిష్యూ)
పెంపొందించే ప్రోటీన్లు వున్నాయి. ఇవి పనికీ,
ఆటకీ కావలసిన శక్తిని పెంపొందిస్తాయి.
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ
చేస్తుంది రాత్రిపూట !
పడుకోబోయేముందు, రుచికరమైన వేడి
వివా ఒకకప్పు తీసుకుంటే, అది మీకు
విశ్రాంతినిచ్చి, మీరు పొద్దున్నే తాజాగా
పుంజుకుని నిద్రలేచేదాకా పోషక శక్తిని
సమకూరుస్తూనే ఉంటుంది.
JIL
జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.
పి.ఓ. జగత్‌జీత్ నగర్, కపుర్‌థలా జిల్లా (పంజాబ్)
VIVA
The Day and Night Health Drink
BUILDS UP STAMINA
మీకు తెలుసా ?
కోల్పోయిన శక్తిని, నిద్రించే
సమయంలో అది భర్తీ చేస్తుందని డాక్టర్ల
అభిప్రాయం. పోషక శక్తిని పెంపొందించే
ప్రక్రియనూ శరీరానికి అవసరమయ్యే
సరిచేయడాన్ని నిద్ర సాధ్యం చేస్తుంది.
DEPTH OF SLEEP
Hours
0 1 2 3 4 5 6 7 8
నిద్రావస్థ, దశలు వంపులైన తీరుతో
ఉంటుందని వివరిస్తోంది విజ్ఞాన శాస్త్రం.
వివా మీకు విశ్రాంతిగా సరియైన
పద్ధతిలో నిద్రపట్టేలా చేస్తుంది. మీరు
ప్రొద్దున్నే తాజాగా పుంజుకుని నిద్రలే
వటంకోసం, మీక్కావలసిన పోషక
శక్తిని సమకూరుస్తుంది.
పగలూ, రాత్రీ,
ఆరోగ్యన్నిచ్చే పానీయం
రుచికరమైన
వివా
ASP/JIL/1A/78

హైదరాబాద్ నోట్ బుక్

తిరుమల రామచంద్ర

వైద్యులకు ముఖ్యమంత్రి సలహా :

మానిందిమందు—అని సామెత ఈపతి, ఆ పతి అనకుండా, ఏపతిఅయితేనేమి, మనకు కావలసింది రోగం కుదరడం. అదిన్నీ చౌకగా కుదరడం. దీనికి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఉస్మానియా జనరల్ ఆస్పత్రుల స్వర్ణోత్సవంలో జూన్ 2న సూచించిన పరిష్కారం బాగుంది. అలోపతీ వైద్యవిధానాన్ని, అయుర్వేద, యూనానీ, హోమియోపద్ధతులను మేళవించి వ్యాధుల నివారణకు పూనుకోడం ఉచితమని ఇచ్చిన సలహాలు ఆలోచించదగిందే. ఈ ఉత్సవాలను డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభించగా, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅరసు అధ్యక్షతవహించారు. భారతీయ వైద్యవిధానాలు ఇతర వైద్యవిధానాలలో ఉత్తమాంశాలను స్వీకరించాలని వైద్య విద్యార్థులు మూడవ సంవత్సరం నుంచి పేదల ఇళ్లకు వెళ్ళి వైద్యంచేసి అనుభవం సంపాదించాలని డాక్టర్ రెడ్డి సూచించారు ఉస్మానియా మెడికల్ కాలేజీలో స్నాతకోత్తర వైద్య పరిశోధన సంస్థ స్థాపించాలనీ ఆయన మరొక సూచన చేశారు మనదేశ పరిస్థితులకు అనుగుణమైన సమగ్ర వైద్య విధానం రూపొందించాలని శ్రీ దేవరాజ అరసు సూచించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి శ్రీ యాదవ్ వైజ్ఞానిక గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ, కుష్ఠు వంటి వ్యాధుల నివారణకు విస్తృత పరిశోధన జరగాలన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రాజారామ్ కాన్సలేషన్ స్టాంపును విడుదల చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ మదన్ మోహన్ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ప్రారంభంలో డాక్టర్ సి. నరసింగరావు స్వాగతం చెప్పారు; ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎస్. మాథుర్, డాక్టర్ జి. వి. రామయ్య ప్రసంగించారు చివరన డాక్టర్ ఎం. వెంకటరావు కృతజ్ఞత తెలిపారు.

ప్రాథమిక విద్యలో విప్లవం :

ప్రాథమిక విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి త్వరలో ఈ మార్పులను ప్రారంభంలో ప్రతి జిల్లాలోను కొన్ని గ్రామాలలో సంవత్సరంపాటు ప్రయోగాత్మకంగా అమలుపరుస్తారు. దాని ఫలితాలు చూచి తర్వాత చర్య జరుగుతుంది. ప్రతిజిల్లా ప్రధాన పట్టణంలో బాలభవన్ ఏర్పాటు, ప్రతి పాఠశాల విద్యాస్థాయి పబ్లిక్ స్కూలు స్థాయికి రావడం బాల బాలికల సంపూర్ణ వికాసం ఈ విప్లవం లక్ష్యం. ఈ సంగతులను జూన్ 3 వ తేదీన జరిగిన జవహర్ బాలభవన్ వార్షికోత్సవాలకు చెన్నారెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలకు శ్రీ పర్యాటకశాఖా మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ అధ్యక్షత వహించారు. బాల భవన్ డైరెక్టర్ శ్రీమతి అల్లావుద్దీన్ అతిథులకు స్వాగతం చెప్పారు. చివరన బాల భవన్ బాల బాలికలు నదులకు సంబంధించిన నృత్య నాటికను ప్రదర్శించారు.

నిర్బంధంగా యోగాభ్యాసం :

పాఠశాలల్లో స్కేటింగ్ లాగ యోగాభ్యాసాన్ని నిర్బంధంగా నేర్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదట. యోగ విద్యకు విదేశాలలో వున్నంత ప్రాముఖ్యం స్వదేశంలో లేదు గనుక, దాని వ్యాప్తి అవసరం. ఈ విషయాలను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి యోగ పరిశోధన కేంద్రానికి జూన్ 3న ప్రారంభోత్సవం జరిపినప్పుడు తెలిపారు. మంత్రులు శ్రీయుతులు వి. వెంకటనారాయణ, టి. హయగ్రీవాచారి, భారత యోగ పరిశోధన సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ పి. ఎస్. రావు, మహర్షిధ్యాన విద్యాపీఠం నిర్వాహకురాలు డాక్టర్ హేమలత యోగ విద్యా వైభవం గురించి ప్రసంగించారు.

జూనియర్ ఇంజనీర్ల మౌనప్రదర్శనం :

సివిల్ అసిస్టెంట్ సర్జనులతోపాటు జూనియర్ ఇంజనీర్లకు కూడా ప్రారంభవేతనం ఆరువందలు ఇవ్వమని, ప్రస్తుతంవున్న వేతనాల వ్యత్యాసాన్ని సవరించాలని కోరుతూ ఆంధ్ర, తెలంగాణా జూనియర్ ఇంజనీర్ల సంఘాల ఆధ్వర్యంలో మే 29వ తేదీన జూనియర్ ఇంజనీర్లు మౌనప్రదర్శనం జరిపారు. ఆంధ్ర, తెలంగాణా సంఘాల ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు కె. జయరామ్‌రెడ్డి, బి. మాధవరావు తమపరిస్థితిని వివరించారు. ●

కదన రంగం


పోతున్న కళ్ళు పైకెత్తి సూటిగా అప్పోజీ కళ్ళలోకి చూశాడు శోకమూర్తి.

అప్పోజీ కళ్ళు సిగ్గుతో రెపరెపలాడాయి.

"అసలు యాచించడమే పెద్ద తప్పు. అడిగేవాడి అవసరాన్ని ఎవరూ అర్థం చేసుకోరు. అసహ్యించుకుంటారు. ఎవరిలోకం వాళ్లది. నేనైనా అంతే!... ఈ పరిస్థితుల్లో ఇక చేయగలిగిందేముంది?... ఆ కోడెను నేను ఎలా పట్టుకున్నానో, ఆప్రైకం విలా విప్పుకున్నానో నాకే తెలియదు. అంతా కలలాగా వుంది... ఇదండీ సంగతి! మీరేమో విజయం అంటున్నారు. అదేదో దేవ రహస్యంలా అడుగుతున్నారు. ఆకలి, అవసరం, ఆశ– యివి గాకపోతే యింకేమున్నాయండీ నా విజయానికి కారణాలు?... ఇంకొక విషయం కూడా ఆలోచించండి. ఇంతటి రిస్కులో నేను చచ్చిపోయి వుంటాననుకోండి. నా చావుకు కారణం ఏమిటంటారు?... అదే! ఆకలి, అవసరం, ఆశ!"

ఒక నిముషంపాటు ఆలోచిస్తూ వుండిపోయాడు అప్పోజీ. అతని గుండె చెమ్మగిల్లింది. "సారీ బ్రదర్!..." అంటూ పక్కకు తిరిగాడు. బెంచీమీద ఎప్పుడు వాలిపోయాడో ఏమో, శోకమూర్తి ఒళ్ళు మరచి నిద్రపోతున్నాడు. వెళ్లిపోదామనుకున్నాడు అప్పోజీ. అయితే శోకమూర్తి చొక్కా జేబులోంచి నోట్లు తొంగి చూస్తున్నాయి. ఏ జేబు దొంగైనా కాజేయవచ్చు. పోనీ అతన్ని లేపుదామా అంటే, మనస్కరించలేదు. లేవాక 'డబ్బు జాగ్రత్త' అని చెప్పాలి. రైలొచ్చేవరకూ అక్కడే కూర్చుందామనుకున్నాడు అప్పోజీ. వాచీలోకి చూశాడు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రావటానికి యిక అరగంట వ్యవధి మాత్రమే వుంది. ●

సీరియల్



మోహనరూప

మాదిరెడ్డి సులోచన

విశ్వం నిదురకు దూరం అయి అటు, ఇటు దొర్లసాగాడు. అతని హృదయంలో ఏదో అశాంతి ఇది అని తెలియదు. మూడు గంటలకు బయట శబ్దం అయితే లేచాడు. ఒకక్షణం కాళ్లు చేతులు విదిలించాడు. బయటికి వచ్చాడు. ఒక స్ఫురద్రూప అయిన యువకుడి గుండెలపై "స్టెత్" పెట్టి చూస్తోంది రూపాదేవి. ప్రక్కనే నడివయస్సు స్త్రీ నిలబడి ఉంది.

"ఎక్కువ శ్రమవల్ల అలా అయ్యారు అత్తయ్యా ఏంకాదు రెండు రోజులు విశ్రాంతి చాలు ఈ టానిక్కు తెప్పించు" అన్నది చీటి వ్రాస్తూ.

"ఛ..అతనికంత దగ్గరగా వెళ్లకుంటేనేం?" విసుక్కున్నాడు విశ్వం. ఆ వచ్చినతను రోగిష్టిలా లేడు అందుకే అతని బాధ

"నీకేమిటయ్యా హార్ట్ ఎటాక్ రావటం! మిడి, మిడి జ్ఞానంతో ఆలోచించకూడదు." అన్నది నవ్వుతూ పిలువకుండానే వస్తుంది నవ్వు, అనుకున్నాడు. వారిని సాగనంపి వచ్చారు తల్లీ, కూతుళ్లు.

"ఓ...మీరు లేచారా? కాఫీ పెడతాను." రుక్మిణి వెళ్లిపోయింది.

రూపాదేవి వెళ్లి కూర్చుంది. అతనికది నచ్చలేదు. తను నిల్చుని ఉండగా ఆమె కూర్చోవటమా?

"చాలా అలసటగా ఉందండీ. ఆ కన్‌స్ట్రక్షన్ పని నాన్నగారు చూచుకోలేకపోతున్నారు. నాకు వెళ్లక తప్పటం లేదు!"

"నేనుండి పోనా!" అన్నమాట నోటివరకు వచ్చింది.

"రండి, కూర్చోండి..." అన్నది కుర్చీ చూపుతూ.

అతను ఆమె ఎదురుగా కూర్చుని ఒక్క మాట మాట్లాడలేకపోయాడు.

"ఈపూట విశ్రాంతి తీసుకుంటే రేపు యెత్తిపోతలు, మాచర్ల, మ్యూజియమ్ చూడవచ్చు" అన్నది.

అతనికి మండిపోయింది ఏమిటి ఈమె ఉద్దేశం! తను లోగడ చూడలేదనా ఈమె భావన!

"మేం చాలాసార్లు చూశాం. మళ్లీచూడాలంటే విసుగు"

(గత సంచిక తరువాయి)

"నాకు మాత్రం పడవలో వెళ్లి మ్యూజియమ్ చూడాలని ఉంది." ఇంద్రమోహన్ ఆవులిస్తూ వచ్చాడు.

"మనము చూచాం కదరా..."

"అప్పుడు కడుతున్నారు. మనం పడవలో దాటామా! అప్పుడు మధ్యన భూభాగం ఉంది."

"ఇప్పుడు నీళ్లలో పడితేగాని భరించలేనంటావ్."

"అలా నీళ్లలో వెళ్లటం యెంత అద్భుతంగా ఉంటుందో నీకేం తెలుసురా! చుట్టూ నీళ్లూ, స్వేచ్ఛగా తేలిపోయే మేఘాలను చూస్తూ, చిరుగాలుల తాకిడికి ఒళ్లుగగురు పొడుస్తుంటే ఆ అనుభూతి, ఆనందం..." అతని మాట పూర్తి కాకముందే భుజంపై గట్టిదెబ్బపడింది. అదిరిపడి చూచాడు.

"అయిందా మైమరుపు?" విశ్వం అడిగాడు

"ఆఁ...మైమరుపు కాదు నిజంరా..."

"రేపు ఉదయం నాకు హైదరాబాద్‌లో ముఖ్యమయిన పని ఉంది రాత్రికి వెళ్లిపోదాం..."

"జీ హుజూర్! ఆజ్ఞ." నవ్వేశాడు ఇంద్రమోహన్.

"మీ స్నేహితులు అన్నదాంతోనే ఏకీభవిస్తారా!"

"ఏకీభవించటం అంటే వాడితోపాటు నాకు పని ఉంది అనేవాడిని, స్మాల్ అడ్జస్ట్‌మెంట్ మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్‌పై నియంతృత్వం ప్రదర్శిస్తున్న అడ్జస్ట్‌మెంట్..."

"మొదట నోరుముయ్యి."

జరిగిన కథ-2: స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్యామ్‌సన్, చక్రిలు విహారయాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ. డి. పి. ఎల్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళగా; మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావలతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప. ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు

"టీ త్రాగాక, భోజనం వరకు నోరు నువ్వు విప్పవన్నా, విప్పనురా."

"ఏడ్వు..." నవ్వుతూ విసుక్కున్నాడు అందరూ టీ త్రాగారు. ఎంత ఉండమన్నా పని ఉందంటూ బయలు దేరాడు విశ్వం.

"థాంక్స్!" అన్నాడు ఇంద్రమోహన్.

"నేనే మీకు చెప్పాలి. లైవ్‌లీ కంపెనీ..." అన్నది బస్‌స్టాండ్‌వరకు వచ్చి.

"విస్సీ! ముద్దు, ముద్దులు ఉంటే చెప్పు అలా వెళ్లొస్తాను." గుస, గుసగా అడిగాడు.

"నీవీపుపై గుద్దులున్నాయి. వెధవ వాగుడూ నువ్వూ..."అన్నాడు నవ్వుతూ బస్సు రావటంతో మాటల ఆపాడు.

6

"సారీ ఇంద్రా! శశిధర్ ఇంత మోసగాడని తెలియదు." విశ్వం బాధపడుతూ నుదురు రాసుకున్నాడు.

"నాలాంటి వాడిని చూచే అన్నార్రా దురదృష్టవంతుడు స్నానమాడబోతే వడగండ్ల వానని! నారాతను మార్చగలవా!" ఇంద్రమోహన్ దిగులుగా అన్నాడు. విశ్వం కడుపులో దేవినట్టు అయింది. ఏనాడు స్నేహితుని ముఖం మీద చిరునవ్వే తప్ప మరోభావం చదువలేదు. అతని మతిపోయింది.

"ఒరేయ్! ఈ ఉద్యోగం కాకపోతే మరొకటి వస్తుందిరా. నువ్వు దిగులు పడకు"

"నా గురించి కాదురా దిగులు. నీ గురించి, అడగ్గానే ఇచ్చిన డబ్బు సద్వినియోగం చేసుకోలేకపోయానే అనే బాధరా."

"శశిధర్‌ను నమ్మటం నా పొరపాటు."

"ఒరేయ్ విస్సీ! బ్రతికి ఉంటే వడ్డీతో కాకపోయినా అసలు అప్పు తీరుస్తానురా."

"అప్పుకోసం తప్పు పట్టటం లేదురా. ఆ శశిగాడి మోసం తలుచుకుంటే దిగులుగా ఉన్నది. మన ఒక్కరినే కాదు మరో అయిదారుగురిని మోసగించాడు."

ఇద్దరూ ఎన్నోరకాలుగా బాధపడ్డారు. శశిధర్ చదువుకున్నవాడే విశ్వానికి అక్కడ, అక్కడ — కలసి పరిచయమై నమ్మకం సంపాదించాడు ఉద్యోగాలిప్పిస్తానని మోసం చేసి డబ్బులాక్కుని బ్రతుకుతున్నాడు అది వీళ్లు ఆరా తీస్తే తెలి

సింది అతడిని వెతికి అత్తగారింటో పట్టు కున్నారు

అనూంతంగా వచ్చి విశ్వం కాళ్లు పట్టు కున్నాడు.

"ఎన్ను చంపు, కొట్టు, నేను ద్రోహినిరా..."

"చాలించు ఈమెలోడ్రామా! మీ బాస్‌తో చెబుతాను."

"చెబితే నీకేం వస్తుంది? నా ఉద్యోగం పోతుంది. నెలకింత ఇస్తాన్రా!" బ్రతిమాలాడు

"అక్కరలేదు. స్కూటర్ లాక్కెళ్లి పోతాను."

"మీకంటే ముందే ఆపని యెవరో చేశా రన్నయ్యా" అన్నది అతని భార్య

చేసేది లేక వచ్చేశాడు విశ్వం ఇంద్ర మోహన్‌కు ఇది విన్నప్పటి నుండి మతిపోతుంది. ఒకటా, రెండా, రెండు వేల రూపాయలు తన చేతో కట్టాడు.

ఇంటికి నీరసంగా వచ్చాడు. బెలూన్‌లో గాలి లాగేసినట్టు అతని బలమంతా లాగేసిందా సంఘటన

"వచ్చావా ఇంద్రా! నీ కోసం పట్నం మామయ్య వచ్చాడు."

"ఊఁ...నా ధర యెంతో కచ్చితంగా చెప్ప మను అమ్మా కాస్త ఎక్కువే అడిగి వ్యాపారమో, పూర్ణకి వివాహమో చేస్తాను." అన్నాడు వెట కారంగా.

"అంత కోపం యెందుకురా! మన శ్రేయోభి లాషి కాబట్టే అదిలించినా, విదిలించినా వస్తున్నాడు"

"మహా వచ్చాడులే కమీషను యెంత తీసు కుంటున్నాడో..."

"అరేయ్! పాపంరా...అలా అనొద్దు .."

"అసలు విషయం చెప్పమ్మా యెంత పలుకు తున్నారు."

"కట్నం తీసుకోవటం అమానుషత్వం. ఆ సంగతి తెలుసు అందుకే వాళ్లబ్బాయికి మన పూర్ణను చేసుకుంటారట. వాళ్లమ్మాయిని నీకి స్తారట. కాని కట్నం వద్దు..."

జయమ్మ ఆశగా కొడుకు వంక చూచింది. ఆమె కళ్లలో వేడికోలు ఉంది ఒక్క ఆడపిల్లను పంపివేసే మార్గం మూసి వెయ్యకు అని అర్థించి నట్టు ఉంది.

"అమ్మా!"అన్నాడు అతని మనసు, బుర్ర రెండు మొద్దుబారి పోయాయి. తను ఏం చేయాలో తోచలేదు.

"వద్దనకు నాయనా! అమ్మాయి అందంగానే ఉంది. మన ఇంట్లో కాపురం చెయ్యవలసిన పిల్ల. ఆ సంగతి నాకు తెలియదా!" అన్నది అతనిజుట్టు నిమురుతూ

"మనకు గడవటమే కష్టంగా ఉంది. రేపు మరొక అమ్మాయి వస్తే యెలా పోషిస్తాం? అది ఆలోచించవేం?"

"పూర్ణవెడుతుంది, ఆ అమ్మాయి వస్తుంది. కొత్తగా ఆలోచించడానికి ఏముంది?"

"పూర్ణ మనలో ఒకర్తి! మనం తింటే తిన్నది, ఉపవాసం ఉంటే మనతోపాటు తనూ ఉన్నది. పరాయి ఇంటిపిల్ల. ."

"అది నిజమేననుకో! మీ కాబోయే మామ గార్కి మంచి పలుకుబడి ఉంది. ఎక్కడయినా నీకు ఉద్యోగం వేయిస్తాడు."

"బావుందే...నీ స్వర్గానికి నిచ్చెనలు వేసే పద్ధతి!"

"అన్నింటికి ఆ దేవుడే ఉన్నాడు..."

"ఇదిగో అమ్మా! ఇక్కడే నాకు వొళ్లు మండుతుంది చేసేవన్నీ మనము చేసి ఫలితాలు ఆ దేవుడున్నాడంటే వచ్చేస్తాయా!"

"ఫైరింజన్‌కు ఫోన్ చెయ్యనా అన్నయ్యా?" చందు—అడిగాడు

"అదెందుకురా! యెవరి కొంపలంటు కున్నాయి?"

"నువ్వు ఒళ్లు మండుతుందన్నావుగా..."

"నోరుముయ్యి! ఈ తెలివితేటలు చదువులో చూపించు సంతోషిస్తాం"

"మరో నిరుద్యోగి తయారవుతాడు"

అందూ వెళ్లిపోయాడు కర్తవ్య విమూఢుడై తిరిగి పోతుందనుకున్న తలను పట్టుకుని కూర్చు న్నాడు తలయెత్తి చూస్తే దిగులుగా చూస్తూ పూర్ణ నిల్చుంది.

అతని హృదయం కదిలిపోయింది ఆశలకు, ఆశయాలకు బంధాలు, బంధుత్వాలు అడ్డు వస్తుం టాయి ఇప్పట్లో ఉద్యోగం వస్తుందన్న ఆశ కూడా లేదు

"అమ్మా! వాళ్లెవరో, వాళ్లు పూర్ణను చేసుకుంటానన్నారు కదా, నాకిష్టమేనని చెప్పమ్మా" అన్నాడు బయటికి వెడుతూ

"మరి అమ్మాయిని యెప్పుడు చూద్దాం!"

"నువ్వే చూడు అందకత్తే అన్నావుగా!" అన్నాడు విసుగ్గా

"ముక్కుమీదే ఉంటుంది కోపం యెట్లా బ్రతుకుతాడో నిజంగా అంటున్నావుట్రా!"

"ఊహుఁ! అబద్ధంగా అంటున్నాను." అన్నాడు విసుగ్గా

"అన్నయ్యా నేను చూడనా అమ్మాయిని..." చందు అడిగాడు.

"అదీ పాయింటే! అమ్మా ఖర్చు కలిసి



నస్తుంది. యెక్కడయినా పిల్ల ఉంటే చూడండి చందుకు కూడా ముడి పెట్టేద్దాం ''

''అన్నయ్యా! వదినను చూస్తానన్నానురా.''

''తంతాను .'' అనవసరంగా తమ్ముడిని విసుక్కున్నాడు

ఇంద్రమోహన్ బయటికి వెళ్లి నాల్గురోడ్ల కూడలిలో నిల్చున్నాడు. ఓ టూరిస్ట్ బస్ వచ్చింది దాంట్లో నుండి మహిళా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకురాండ్రు దిగారు అందులో ఒకామెను చూస్తే మిస్ గంగ గుర్తుకు వచ్చింది. అచ్చు ఎలాగే ఉందనుకున్నాడు.

''హాయ్! మిస్టర్ మీ పేరేదో చెప్పావు, జ్ఞాపకం రావటంలేదు.'' అన్నది, ఆమె దగ్గరగా వచ్చింది ఆమె నిజంగానే మిస్ గంగ.

''హాయ్! మీరు మిస్ గంగా...'' కదూ!

''ఎక్జాక్ట్లీ! మీదెంత గొప్ప జ్ఞాపకశక్తి'' అన్నది.

ఆమె కట్టిన జార్జెట్టు చీరలో దాగలేమని కండరాలు బయటికి వచ్చాయి. పిలక జడ వేసుకుంది. దిద్దిన బొమ్మలు, అద్దిన పౌడరు ముదిమిని దాచలేకపోతున్నాయి.

''మీరు చాలా చిక్కిపోయారండీ!''

''ఆఁ..మార్పు కనిపిస్తుందా! అయామ్, ఆన్ డయట్!'' నవ్వింది. నిండు కుండ బ్రద్దలయినట్టుందా నవ్వు!

''అచ్చం హిందీ తార యెవరబ్బా .'' టున్, టున్‌తో పోలిస్తే తంతుందని తెలిసి ఆలోచనలో పడిపోయాడు.

''నర్గీస్‌లా ఉన్నానని అంటారందరూ.'' ముసి, ముసిగా నవ్వింది.

''నిజం! నూటికి రెండువందల పాళ్ల నిజమండీ.'' అన్నాడు హుషారుగా.

''ఏం చేస్తున్నావ్ ?''

''ప్రస్తుతానికి మీతో మాట్లాడుతున్నాను చెయ్యవలసిన పని అంటూ ఏం లేదండీ! మిమ్మల్ని చూడగానే ప్రాణం లేచివచ్చిందంటే నమ్మండి. ఏదయినా ఉద్యోగం చూపిస్తే చేస్తానండీ.''

''ఉద్యోగాలకేం భాగ్యం! ఏ మినిష్టరయినా గంగ పంపింది అంటే చాలు అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తారు.''

''ఒక్క ఆర్డర్ నాకిప్పించండి, జీవితాంతం రుణపడి ఉంటానండి. ఏం తీసుకుంటారు? ఈ ఊరు పకోడీలకు ప్రసిద్ధి.''

''ఓ ప్లేటు పకోడీలు పట్టించుకురా. ఆ చెట్టు క్రింద కూర్చుంటాను.''

ఆవిడ అటు, ఇటు ఊగుతూ జగన్నాధుని రథంలా కదిలింది. ఇంద్రమోహన్‌కు పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టు అయింది. జేబులో చేయిపెట్టాడు, ఓ బరానీ గింజ దొరికింది. తన జేబులోకి బరానీలు యెలా వచ్చాయని ఆశ్చర్యంగా చూచుకున్నాడు. అది తన చొక్కాకాదు. చందూది.

అతనికి ఆపత్ బాంధవుడిలా తండ్రికి అప్పు పెట్టే కొట్టతను గుర్తుకు వచ్చాడు. అక్కడికి పరుగుల మీద వెళ్లాడు.

''ఆచారిగారూ! ఒక్క ప్లేటు స్పెషల్ పకోడీలు కట్టివ్వు ప్లీజ్! నాకు ఉద్యోగం ఇచ్చిన సునత నీకే దక్కుతుంది.'' అన్నాడు ఆదుర్దాగా.

''ఏందయ్యో! సుక్కేసుకున్నావా ఏంది! ఉద్యోగం నీకిచ్చేపాటి వాడివయితే పకోడీల కొట్టెందు కెట్టుకుంటా!...'' తన బొంగురు గొంతుకతో అడిగాడు.

''అదికాదు ఆచారిగారూ నాకు ఉద్యోగం ఇప్పించే ఆవిడ ఇందిరా గాంధికి దగ్గర బంధువు అదిగో ఆ చెట్టు కింద ఉంది. మనూరిమీదుగా వెడుతుంది. ఆ మాత్రం మర్యాద చెయ్యకపోతే యెలా ?''

''అవును యెలా! ఇదిగో ఒక్కప్లేటు కాకపోతే రెండు తీసుకుపో. కాని మనూరి విషయాలు ఆవిడ చెవిన వెయ్యి. ఈ స్థలం నాకొస్తుందేమో అడుగు ''

''యెందుకురాదు తప్పక వస్తుంది.'' హామీ ఇచ్చి, అతనిచ్చిన పకోడీల పొట్లం తీసుకుని వెళ్లి మిస్ గంగకిచ్చాడు. ఆమె కరకర అన్నీ నమిలి మింగేసి వెడుతూ, వెడుతూ, తన విజిటింగ్‌కార్డ్ ఇచ్చి వెళ్లింది. అక్కడకు వస్తే ఏదో ఒక ఉద్యోగం చూపిస్తానంది. అతనింకా ఏదో అడిగే లోపలే టూరిస్ట్ బస్ తుర్రుమంది.

అతనింటికి వచ్చేశాడు. ఇంట్లో తల్లీ, తండ్రి ఆనందంగా ఉన్నారు ఒకరి గుండెల్లో మోయలేని బరువు అయితే మరొకరి గుండెల్లో దూదిపింజంలా వుంది సంతోషం.

'ఇంద్రా రేపు అమ్మాయిని చూడటానికి మనము నల్గురం వెడుతున్నాం.'' అన్నది జయమ్మ

''నువ్వు చూస్తే చాలన్నాను కదమ్మా.''

''నీకు నాపై నమ్మకం ఉందిరా. ఆ పిల్లకు వాళ్లవాళ్లపై నమ్మకం లేనట్టుంది. అదీకాక పూర్ణను చూపించినట్టు ఉంటుంది.'' అన్నదామె

''సరే. .'' అన్నాడు.

''అమ్మా! మంచంకోళ్లలా నల్గురెందుకే, పంచపాండవుల్లా అయిదుగురం వెళ్దాం.'' చందు అన్నాడు.

''కౌరవుల్లా వందమందిమి వెళ్లొచ్చు బంధుమిత్ర సకుటుంబ, సపరివారంగా. అక్కడకి చార్జీలు కావద్దూ! ఇప్పటికే నా ఉంగరం అమ్మారు'' అన్నది పూర్ణ ఆ తరువాత నాలుక కరుచుకుంది. అన్నవంక దీనంగా చూచింది.

''పూర్ణీ! నీ నోట్లో నువ్వుగింజ నానదుకదే. అంతా ఆ మహాతల్లి పోలికే.'' మెటికలు విరిచింది జయమ్మ.

ఏదయినా మంచి గుణం చెప్పుకోవల్సివస్తే తన తల్లి గురించి గొప్పగా చెబుతుంది. ఏదయినా చెడ్డ గుణం చెప్పుకోవలసివస్తే, అత్తను చెప్పతుంది జయమ్మ.

''చచ్చి ఏ లోకాన ఉందో నాయనమ్మ ప్రసక్తి దేనికే అమ్మా. మన సంగతులు తెలియవా అన్నకి దాచిపెట్టటానికి...''

''అవసరం అయితే మనల్ని అమ్ముతారు... అమ్ముతున్నారు. రేపు నీ బేరం అయిపోతుంది. తరువాత నా వంతు...'' చందూ అన్నాడు వేళాకోళంగా.

''యెంత మాట పడితే అంత మాట అంటాడమ్మా! వీడి నోట్లో ..''

''పంచదార లడ్డు... లేదా బ్రెడ్డు అను. గుడ్డు అంటే తిడతావుగాని అమ్మా...''

''మధ్య నీ గోల ఏమిట్రా!'' ఇంద్రమోహన్ కసిరాడు.

''మహా! మీ ఇద్దరికే పెళ్లిళ్లు అవుతున్నట్టు పోజు...'' చందు ఉడుక్కున్నాడు.

ఆ మర్నాడు, ఉన్నవాటిల్లో మంచి బట్ట లేసుకుని అందరూ బయలుదేరారు. పెళ్లి చూపులకు వెళ్లేటప్పుడు ఉంగరాలు, చెవి పోగులు అమ్మితే, పెళ్లికి ఇల్లు అమ్మవల్సిందే, అనుకున్నాడు. ఇబ్రహీంపట్నంలో సంపన్న గృహస్తులు పెళ్లివారు వియ్యాలవారికి చాలా మర్యాదలు చేశారు. ఫలహారాలు అయ్యాక, పెళ్లికొడుకు, పెళ్లికూతురు వచ్చారు. పూర్ణ తల యెత్తి ఓరగా చూచింది.



లబ్బాయి ఆరోగ్యంగా ఉన్నాడు. అమ్మాయి కూడా బాగానే ఉంది

"మావాడు ఎస్. ఎల్. సి. చదివి వదిలేశాడు. దువుకున్న అమ్మాయిలు చెడిపోతున్నారని అసలు నేను అమ్మాయికి చాకలిపద్దులు వ్రాయటం వరకు నేర్పాను" గృహస్థు సెలవిచ్చాడు.

తల వంచుకుని వింటున్నాడు ఇంద్రమోహన్

"ఊర్లో ఉందని అమ్మాయిని చదివిచ్చాం అది పరీక్ష తప్పింది." రామలింగం అన్నాడు

"ఆఁ..." ఇంద్రమోహన్, పూర్ణ ఒకేసారి తండ్రి వైపు చూచారు.

"నిజం చెబితే అమ్మాయి అంత చదువటం ఇష్టం లేదంటారేమోరా." అని కళ్లతోనే చెప్పాడాయన

తల వంచేశాడు.

"కట్నం గురించి ఖచ్చితంగా ముందే చెప్పండి. మేం ఏం అనుకోము. అబ్బాయి చదువుకున్నవాడు."

"మాకా పట్టింపులేం లేవండీ మీరో పదివేలనువేచ్చి, దాంట్లోదే పదివేలు మళ్ళీ మేం ఇచ్చి ఈ తతంగమంతా యెందుకు చెప్పండి. మీకున్నది మీరు, మాకున్నది మేం పెట్టుకుందాం" అన్నాడు రామలింగం

"అబ్బాయ్! ఇప్పుడే చెప్పు తరువాత స్కూటర్ లాంటివి అడిగితే కష్టం."

"మీకా భయం అక్కరలేదండీ. స్కూటర్, మోటర్ ఏది కొన్నా సంపాదించే కొంటాను." చురుకుగా అన్నాడు ఇంద్రమోహన్.

"మరి మా అబ్బాయికి వెండి కంచం, ఉంగరం..."

"అన్నీ పెడతాను." వెంటనే జవాబిచ్చాడు రామలింగం.

"పెళ్లి కాస్త ఘనంగా జరుపాలి వచ్చిన వారికి బట్టలు పెట్టాలి."

"అది వేరే చెప్పాలా? మాకే పదిమంది ఉన్నారు" జయమ్మ అతివినయంగా జవాబు చ్చింది.

ఏ ధీమాతో వారి కోరికలు అంగీకరిస్తున్నారో యెంత ఆలోచించినా ఇంద్రమోహన్‌కు అంతు పట్టలేదు అయినా కుండమార్పిడిలో ఒకవైపు నుండి ఈ కోర్కెలు ఏమిటో అర్థం కాలేదు

'దీని దుంపతెగిరి, పుణ్యానికి వస్తువులు పెస్తుంటే వద్దనడం ఎందుకు! స్కూటర్, సైకిల్ బదులు ఓ డొక్కు కారిచ్చినా దాన్ని టాక్సీగా మార్చి బ్రతికేద్దును' అనుకున్నాడు

"మావాడు తెలుగు సినిమాలు తెగచూస్తాడు ఆ సినిమా పందిరిలా ఉండాలంటాడు.." ఆయన న్నారు

'సినిమాల్లోలాగా శోభనం గది వద్దూ! ప్రొడ్యూసరంటే జనానికి ఎర వేయటానికి శోభనం గది అలంకరిస్తాడు అదృష్టం కలిసి వస్తే లక్షలు వస్తాయి, కలిసి రాకపోతే అడ్రసు లేకుండాపోతాడు. ఇది జీవితం' అనుకున్నాడుకసిగ


అన్నింటికి తల ఊపి, ముహూర్తాలు పెట్టుకుందాం అన్నాడు రామలింగం

"మా పురోహితుడు అవసర కార్యంపై వెళ్లాడు. అతను పెడితేనే మాకు శుభప్రదం, అచ్చి వస్తాయి అతను రాగానే ఉత్తరం వ్రాస్తాను. మీరు ఒక్కరే వచ్చి ముహూర్తం నిర్ణయించుకోండి" ఆ గృహస్థు చెప్పాడు. తలాడించి బయలుదేరారు.

7

కాళ్లీడ్చుకుంటూ ఇంటికి వచ్చేసరికి నాకిట్లో విశ్వం యెదురయ్యాడు, ఇంద్రమోహన్‌కి

"ఏరా, వెళ్లిన పని ఏమయింది? కాయా, పండా!"



"నేను పండుముసలి వయ్యేవరకు ఎనుడు పండేలా లేవు."

"మిస్ గంగిగారు ఏమన్నారు."

"ఏమన్నా అనడానికి ఆవిడ కనిపిస్తేగదా!"

"అంత భారీ శాల్తీ కనిపించకుండా యెలా ఉంటుందిరా"

"ప్రొద్దున వెడితే పూజలో ఉన్నారు అంటారు అంతకంటే ముందు వెడితే నిదురబోతున్నారు, అంటారు. పది గంటలకు వెళ్లితే అత్యవసరంగా బయటికి వెళ్లారు అంటారు మధ్యాహ్నం విశ్రాంతి, సాయంత్రం షికారు, రాత్రి చికాకుగా ఉండటం..."

"చాలులేరా నీ దండకం! ఒక రోజంతా అక్కడే ఉండకపోయావ్ నాల్గు అరటిపళ్లు వెంట తీసుకుని..."

"అదీ అయింది. అక్కడ నాలాగే చేరినవారు సంవత్సరాల తరబడి తిరుగుతున్నారట. వాళ్లయితే గార్డెనింగ్ చేస్తూ ఇంట్లోకి కావల్సినవి తెచ్చి ఇస్తూ పడిగాపులు కాస్తున్నారు."

"నువ్వూ చేయలేకపోయావా! నామోషి యెందుకు!"

"ఆమె ఇప్పిస్తుందని నమ్మకం లేనందుకు! మనతోపాటు ఆరవ క్లాసు వరకు చదివాడు 'నారాయణ' అని గుర్తుందా!"

"ఆఁ... మనము యెప్పుడూ ఏడిపించే వాళ్లము 'నారాయణ, నారాయణ నక్కతోకా, నారాయణ పెళ్లాం కుక్కతోక.' అని..."

"వాడు ఇప్పుడు మిస్ గంగ" దగ్గర "కుక్క" ఆమె భాషలో ఎందుకో బయటికి వచ్చాడు. నన్ను చూచి, వెనుక తలుపుగుండా గృహప్రవేశం చేయించాడు. కాఫీ, టిఫిన్ యిచ్చి, ఓ సలహా యిచ్చి పంపాడు. మనుష్యుల్ని తన చుట్టూ తిప్పుకోవటం ఆమె హాబీ అట. ఇంకా నయం ఖర్చులకని, వెయ్యి, రెండు వేలు తీసుకుంటుందట. నన్ను అడగనందుకు సంతోషం పొమ్మన్నాడు." గుక్క తిప్పుకోకుండా చెప్పాడు.

"నీకు రోజులు బాగాలేవురా." సానుభూతిగా చూచాడు విశ్వం.

"అంతే నాయనా! కాస్త నల్గురిలా నడువరా అంటే వినడు. అన్నీ నెత్తిన వచ్చి పడతాయి." తల్లి వెక్కిళ్ళు విని అటు తిరిగాడు. ఆమె కళ్లు మంకెన పువ్వుల్లా ఎర్రగా ఉన్నాయి. ఆమె చెంపలమీదుగా కన్నీటి చారలున్నాయి.

"ఏమిటమ్మా! ఏమయిందసలు?" ఆదుర్దాగా అడిగాడు.

"ఏం కావాలో అది జరిగింది. నీకు పిల్లనివ్వం, నీ చెల్లిని చేసుకోమని పెళ్లివారు ఉత్తరం వ్రాశారురా."

"ఆఁ... యెందుకట?"

"వాళ్లు స్కూటరిస్తానంటే వద్దంటావా! ఏది కావాలని అడగలేదట. నీలో ఏదో లోపం ఉందని అనుకుంటున్నారు."

"ఒరేయ్ యెవడ్రా! పీక నులిమేస్తాను అల్లుడంటే శని కాదని నిరూపించాలనుకున్నాను."


"వాళ్లు అలా అనుకోలేదు. అల్లుడంటే

పెరుగుతున్న సంవత్సరాలు
కాల్షియం-శాండోజ్ సంవత్సరాలు









పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి విటమిన్ సి, డి మరియు బి12తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది. ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

కాల్షియం-శాండోజ్®
గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/25D TEL

గొంతెమ్మ కోర్కెలు కోరాలి మీ నాన్న ఇల్లు బేరం పెట్టాడు పూర్ణ కోసం అంతా తలక్రిందులయింది ''

''నన్ను కాదంటే ఫరవాలేదు పూర్ణను యెందుకు కాదనాలి ?'' అన్నాడు ఉక్రోషంగా

''పదిహేను వేలు కట్నం, అయిదు వేలు లాంచనం కావాలట, ఇస్తావా ?''

ఇంద్రమోహన్ నిలబడలేక కుర్చీలో కూర్చుండిపోయాడు. కట్నాల సమస్య యువకుల మీదికి త్రోసి అమ్మాయిలు పుట్టెడు సానుభూతి సంపాదించారు తనేం పాపం చేశాడు ? ఆడపిల్ల తండ్రిని పీడించడం పాపం అనుకున్నాడు. నిజానికి లమ్మాయిది మెల్లకన్ను అని పూర్ణ గొంపెట్టింది. తనకే ఉంటే అనుకున్నాడు

''నీవు స్నేహితుల వెంట, ఊళ్ల వెంట తిరుగుతావు ఎదిగిన పిల్ల, ఇటు చదువులేక, అటు బాధ్యత గల పని పాట లేక వుందన్న జ్ఞానం లేకపోతె యెలా !'' జయమ్మ శోకం లాంటి దీర్ఘం తీసింది

''వాడు ఆదర్శవాదే ఆ ఆదర్శాలను మెడలో వేసుకుని ఊరేగమను నా తిప్పలేదో నేను పడతాను '' రామలింగం అరిచాడు పూర్ణ చిన్నబోయిన ముఖంతో నిల్చుంది

''నేను ఏమన్నానని ! గొంతెమ్మ కోర్కెలు కోరలేదనేకదా ! అమ్మా ! మరో సంబంధం చూచి, విషానం అడగండి, కాదంటే అప్పుడీ నిందలు నిష్ఠూరాలు వెయ్యండి'' అని, ఇక నిష్ఠూరాలు భరించలేక బయటికి వెళ్లాడు.

''ఒరేయ్ ఎక్కడికిరా ?'' విశ్వం అరిచాడు.

''చావడానిక్కి !'' కోపంగా అరిచాడు.

''అది అంత తేలిక కాదురా బుజ్జాయి ! విషంలో కల్తీ, నీళ్ల బావులు వెలితీ. ఉరేసుకుందామన్నా తాడు గట్టిగా ఉండటంలేదు...'' వెనకాలే వచ్చాడు అప్పటికే ఇంద్రమోహన్ బస్స్టాండ్ దాటి బడిదగ్గర కెళ్లిపోయాడు. విశ్వం చేసేది లేక తన ఇంటికి వెళ్లిపోయాడు

ఇంద్రమోహన్ తిన్నగా ఊరి ప్రక్కనున్న బోరింగ్‌పంపు దగ్గరకు వెళ్లి కడుపునిండా నీళ్ళు

మోహనరూప

త్రాగాడు. అక్కడే చెట్టుక్రింద గడ్డిమీద పడుకున్నాడు. యెంత ఉదాత్తమైన ఆశయాలుండేవి. ఒక్కసారి మళ్లీ విద్యార్థి అయితే యెంత బావుండును

అవి ఇంటర్ చదివే రోజులు.

డిబేట్ ఉందని నోటీసు వచ్చింది. కట్నాలుండాలా వద్దా అంటూ ఆ రోజు కొందరు కట్నాలుండొద్దని, బల్ల గుద్ది మరీ వాదించారు వరకట్న పిశాచం అని, కన్యల పాలిట రాక్షసి అని చెప్పారు. మరికొందరు ఉండాలన్నారు. అబ్బాయిలకే తల్లితండ్రుల ఆస్తి లభ్యం అవుతుంది కట్న రూపేన అమ్మాయిలకు ఇవ్వాలన్నారు

తనేమో డిబేట్ అని మరిచిపోయి, దాన్నో ఉపన్యాసంగా మార్చాడు అమ్మాయిలకు ఆస్తి హక్కులు అమల్లోకి తెచ్చి, ఈ దురాచారః మాపాలని, దాంపత్యం అంటే మధురమైన భావన, శాంతియుతమయిన సహజీవనమని, భర్తను కొన్నాను అన్న ధీమా భార్యకు తగదని, భార్య కట్నం తేలేదన్న చులకన భర్తకు తగదని సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చాడు.

తన లెక్చరరు, న్యాయనిర్ణేతగా ఉన్నాడు. బహుమతులు వేరేవారికిచ్చి, ''ఇంద్రమోహన్ ! వాదన కాదు, సాంఘిక దురాచారాలపట్ల నిరసన, నిర్మూలించలేకపోయానే అన్న ఆవేదన అందరిని ఆలోచింపజేసేదిగా ఉంది అయితే అతను మూడు నిమిషాలకుబదులు ముప్ఫై నిమిషాలు తీసుకున్నాడు అతని భావాలకు, వాగ్ధోరణికి, ప్రత్యేకమయిన బహుమతి ఇవ్వాలని కోరుతూ అతడిని అభినందిస్తున్నాను...'' అతని ఆఖరు మాట వినిపించనే లేదు. అందరూ చప్పట్లు కొట్టారు ఆ ఉత్సాహం, ఆ ఆనందం వర్ణించలేనిది. స్నేహ బృందమంతా తననో నాయకుడిని చేసి, నినాదాలు చేస్తుంటే ఆరడుగుల యెత్తు ఎదిగినట్టు, గాలిలో తేలిపోతున్నట్టు అనుభూతి చెందాడు.

''మన ఇంద్రమోహన్ డాక్టరయితే, తెల్లని దుస్తులేసుకుని, అంతకంటే స్వచ్ఛమైన అంతరంగంలో తిరుగుతుంటే, లక్షలు కుమ్మరిస్తామని వస్తే...''

''వస్తే మనవాడు కట్నం తీసుకోవటం అన్యాయం, అక్రమము, దురాచారం, దుష్టత్వం.. ''

''చాల్లేల్లే ! నిరాకరిస్తాడని ఒక్క మాట అనలేవూ !''

స్నేహితులంతా తీసుకువెళ్లి పార్టీ ఇప్పించారు హోటల్లో మరో విషయం తెలిసింది కట్నం ఇవ్వలేదని ప్రక్కింటి అమ్మాయిని చేసుకునే పెళ్లికొడుకు అలిగి వెళ్లిపోతుంటే, పదహారేళ్ల అమ్మాయిని, యాభై దాటిన, విడోయర్ మేనమామ కిస్తున్నారని. ఉపన్యాసంలో వచ్చిన ఉత్సాహం, అందరి ప్రోత్సాహం గుర్తుకు వచ్చి, తనేదయినా ఓ అద్భుతం చేయాలనుకున్నాడు ఉత్సాహంగా చిటికె వేశాడు

''ఒరేయ్ ! పక్కింటమ్మాయిని ఆ ముసలి మేనమామ బారినుండి రక్షించాలిరా.''

''యెలా ?'' కొందరు తెల్లమొహాలు వేశారు

''నువ్వుగాని చేసుకుంటావుట్రా !'' విశ్వం అడిగాడు


''ఆ పెళ్లికొడుకే చేసుకుంటాడు...'' అందరికి ఆదేశాలు ఇచ్చాడు అందరూ కలిసి, మరికొందరు విద్యార్థులను తీసుకుని బస్స్టాండ్‌కు వెళ్లారు.

''పెళ్లికొడుకుగారూ ! మర్యాదగా వచ్చి పెళ్లి చేసుకుంటారా ! మర్యాదలతో మమ్మల్ని తీసుకెళ్లమంటారా ?'' పెళ్లివారంతా బిక్కమొహాలు వేశారు. చుట్టూ పరివేష్టితులయిన విద్యార్థులను చూడగానే నీరుగారిపోయారు

''ఇస్తానన్న కట్నం ఇవ్వనిదే పెళ్లి కాదు '' పెళ్లికొడుకు తండ్రి అరిచాడు

''పెళ్లి మీ అబ్బాయికి మీకు, చేస్తాం చూస్తారేంరా...'' కళ్లు చికిలించాడు ఇంద్రమోహన్

[ఇంకా వుంది]





'రాజపుత్ర రహస్యం'లో పద్మాఖన్నా

"మంచి మనసు"

"బిడ్డను కన్నతల్లి అతన్ని మనిషిని చెయ్యడానికి ఇరవై ఏళ్ళు శ్రమపడుతుంది. కాని, భార్య ఆ మనిషిని ఇరవై నిమిషాల్లో ఫూల్‌ని చేస్తుంది. అవునా, రాధా ?" రాజు అన్న మాటకు రాధ అదోలా అయి, "అవును మరి. ఒక ఆడది ఇరవై ఏళ్ళు బుద్ధి చెప్పి మనిషిగా చేస్తే, మరొక ఆడదాని చేతిలో ఇరవై నిమిషాల్లో ఫూల్ అయ్యాడంటే — ..డు నిజంగానే ఫూల్," అంది. "అయినా — ..లాంటి ఫూల్స్ ఇక్కడెవరూ లేరుగా ? ...టావ్ జ్యోతీ !" అని రాధ రెట్టించింది — చెల్లెల్ని సపోర్ట్ తీసుకుని.

బోరు కొట్టిన జ్యోతి "నన్నడిగితే నేనొకటే అంటాను. ఆకలేసే కడుపుకు ఆలోచన ఉండదు— అన్నం తినాలనే ఆవేశం తప్ప." అంది నిర్మోహమాటంగా.

"జ్యోతి చెప్పింది చాలా కరెక్టు. మన రిసెర్చ్ పక్కన పెట్టి, భోజనంలో ఏ పదార్థం బాగుందో రిసెర్చ్ చేద్దాం," అని బావ, మరదలు జ్యోతి మాటను గౌరవించి, భోజన కార్యక్రమానికి నాంది పల్కాడు.

రాజుగా ...ంరాజు, రాధగా ప్రభ, జ్యోతిగా భావన నటించే ...న్స్ "మంచి మనసు" వర్ణ చిత్ర... జయభాస్కర్, ధూళిపాళ, వంకాయల ... హలం, ఝాన్సి ఇతర పాత్రధారులు.

జూన్ 29న ...పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలయ్యే ఈ చిత్రానికి పి. వి. సుబ్బారావు, అక్కినేని వెంకటరత్నం నిర్మాతలు. ప్రత్యగాత్మ దర్శకుడు. మోహన్‌గాంధి సహ దర్శకుడు. వన్ను చంద్ర కథకు సత్యానంద్ సంభాషణలు రాశారు. దాశరథి, సి. నా. రె., శ్రీశ్రీ గీతాలకు టి. చలపతిరావు స్వరకల్పన చేశారు. సెల్వరాజ్ ఛాయ, జి. వి. సుబ్బారావు శిల్పం, కృష్ణస్వామి — బాలు కూర్పు, పి. సురేష్, రాజేంద్రప్రసాద్ సహకార దర్శకత్వం, సుధాకర్‌రెడ్డి సహాయ దర్శకత్వం నిర్వహించారు.

జి. వి. జి. పేజీ

"ఛల్ మోహనరంగ"

మాధవరావు : వద్దు ఇంక నువ్వు నాకేం చెప్పొద్దు. ఆ నాడు నా చెవులారా వాళ్ళ మాటలు విన్నాను.

సుధ : మీరు విన్నది — చూసింది మీ డబ్బు కోసం మేం కల్పించిన నాటకం. ఇది నిజం. నన్ను నమ్మండి. ...గేంద్రం మీ మనస్సులో అనుమానం రేకెత్తించడానికే మీరు చూస్తూండగా లక్ష్మితో చనువుగా ప్రవర్తించాడు. ఆమె అమాయకత్వం ఆసరాగా తీసుకొని, పండంటి మీ కాపురంలో చిచ్చుపెట్టి మిమ్మల్ని విడదీశాడు. నాగేంద్రం చేతిలో కీలుబొమ్మనైన నేను అతని నాటకంలో ఆడమన్నట్లల్లా ఆడాను ఆ పాపంలో నాకు భాగం ఉంది. దానికి ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నాను.

మోహన్ : ఈమె చెప్పింది అక్షరాల నిజం. ఆ దుర్మార్గుడు నా తల్లిని నమ్మించి, నా స్థానంలో తన కొడుకుని ప్రవేశపెట్టాడు. మీ



'మంచి మనసు'లో కృష్ణంరాజు, ప్రభ

తొందరపాటు వలనే మీకూ నాకూ దూరమై అమ్మ చావలేక బ్రతుకుతోంది. కాని, సరైన సాక్ష్యం దొరికే వరకు మీకు అమ్మపై ద్వేషం పోదని ఇన్నాళ్ళూ అమ్మ నా ఎదురుగా కనిపించినా చెప్పలేకపోయాను.

మాధవ : బిడ్డ దూరమైన తల్లిగా ఆమె పడిన కడుపుకోతకు, తల్లిప్రేమకు దూరమైన నువ్వు పడ్డ బాధకు కారకుడ్ని నేనే బాబూ ! ఇప్పుడు మీ అమ్మ ఎక్కడుంది ? పద, బాబూ !

మోహన్ : అమ్మ కూడా మీలాగే అనుక్షణం ఆరాటపడుతోంది కాని — మీరిద్దరూ కలుసుకోవడానికి అప్పుడు ఇప్పుడు కూడా ఆటంకంగానే ఉన్న ఆ నాగేంద్రాన్ని శాశ్వతంగా తొలగించాలి.

కృష్ణ (మోహన్), గుమ్మడి (మాధవరావు), ఝాన్సి (సుధ) తో పాటు ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, మోహన్‌బాబు, ముక్కామల, దీప, జానకి, సరోజ, విజయలక్ష్మి నటించిన ఫణి మూవీస్ "ఛల్ మోహనరంగ" వర్ణ చిత్రం జూన్ 23న విడుదల. గోపీ మాటలు, బి. శంకర్ సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, వి. జగదీశ్ కూర్పుగల ఈ చిత్రానికి పి. త్రినాధరావు నిర్మాత. బి. భాస్కర్ దర్శకుడు.

కలియుగ సీత

సీత, రాము చెరువులో స్నానం చేసి, పక్కనున్న పాడుపడ్డ మండపంలోకి వచ్చారు. తడిసిన పమిటను తీసి పిండే సమయంలో సీత వొంపు సొంపులను రాము చూశాడు. సీత సిగ్గుపడింది. అప్రయత్నంగా రాము ఆమె దగ్గరికి వచ్చి ఆవేశంగా కౌగిలించుకోబోయాడు. సీత చటుక్కున వెనక్కు తిరిగింది.


సీత : వద్దు బావా !

రాము : తప్పేముంది ? మనిద్దరికీ ఎలాగు పెళ్లి కాబోతోందిగా ?

సీత : నిర్మలమైన మనసులతో పెళ్లి ఎలా చేసుకోగలం ? పది మంది ముందు పవిత్రమైన అగ్ని ముందు—పీటల మీద ఎలా కూర్చోగలం ? స్వచ్ఛమైన హృదయంతో ఏడడుగులు ఎలా నడవగలం చెప్పు బావా ?

రాము : నిశ్చేష్టుడై ఆమెవంక అలాగే చూస్తూండిపోయాడు.

జయసుధ, చంద్రమోహన్ నాయికా నాయకులుగా పర్వతనేని సాంబశివరావు దర్శకత్వంలో ఛాయాగ్రహకుడు వి. ఎస్. ఆర్. స్వామి నిర్మించిన అపర్ణా మూవీస్ "కలియుగ సీత" చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.



జూన్ 29 న "అమర(పేమ"

''ఎంతకావాలన్నావ్ ?'' రంగనాథం (నాగభూషణం) అడిగాడు.

''యాభై వేలు,'' అన్నాడు రాజా (కమల హాసన్)

''ఎందుకని అడుగుతానని అనుకున్నావా ? అడగను. నాకు కావలసింది అదే...ఆనాడు ఈ రంగనాథం అవసరం లేదనీ, ఆ డబ్బూ— ఆస్తీ— అంతస్తూ అక్కరలేదనీ సవాల్‌చేసి వెళ్లిన నువ్వు

'స్వర్గసీమ'లో ఒక దృశ్యం



జి. వి. జి. పేజీ

ఇవాళ ఆత్మాభిమానం చంపుకొని 'దేహీ' అంటూ నా కాళ్ళ దగ్గరకు వచ్చావు అంటే, నువ్వు ఓడి పోయినట్లేగా ? అదే నాకు ఆనందంగా ఉంది. ఆ ఆనందం కోసమే నీకు యాభై వేలు ఇస్తున్నాను. కేషియర్‌కి ఫోన్ చేస్తాను. వెళ్ళి తీసుకో,'' అన్నాడు రంగనాథం. అవమానాన్ని నిగ్రహించుకుంటూ — రాజా వెళ్ళాక ''రాజా ! (పేమించిన అమ్మాయి కోసం కన్న తండ్రినీ — ఆస్తినీ వదులుకున్నావ్. చివరికి కలెక్టర్ ఉద్యోగాన్నే కాలదన్నావ్. ఆస్తి — అంతస్తూ, హోదా కన్నా (పేమ గొప్పదని నిరూపించావ్. రాజా ! నువ్వే గెలిచావు. నేనే ఓడిపోయానని చెప్పాలనుకున్నాను. చెప్పలేకపోయాను. ఎందుకో తెలుసా ? (పెస్టేజ్...ఐయామ్ లివింగ్ ఫర్ (ప్రెస్టేజ్... ఐయామ్ లివింగ్ ఫర్ (ప్రెస్టేజ్ !'' అంటున్నప్పుడు రంగనాథం కళ్ళు చెమ్మగిల్లాయి.

తాతినేని రామారావు దర్శకత్వంలో అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించిన (శీలక్ష్మి (పొడక్షన్స్ ''అమర(పేమ'' వర్ణ చిత్రంలో జరీనావహాబ్, సావిత్రి, మణిమాల, రమాప్రభ, ఛాయాదేవి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ఇతర నటవర్గం. ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రాహకుడు చక్రవర్తి సంగీత దర్శకుడు.

వియ్యాలవారి కయ్యాలు

విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్‌వారు పై పేరున సినిమాస్కోప్‌లో నిర్మించే వర్ణచిత్రం షూటింగ్ మే 26 న (పసాద్ స్టూడియోలో (పారంభమైంది. మే 29 నుంచి జూన్ 5 వరకు రాజమండ్రి పరిసర (ప్రాంతాలలో ఔట్‌డోర్ షూటింగ్ జరుగుతుంది. కృష్ణ, జయప్రద, నాగభూషణం, రావు గోపాలరావు, ఎస్. వరలక్ష్మి, సూర్యకాంతం, జయమాలిని, రమా [illegible], మాడా, సత్యేంద్రకుమార్, సాగరి [illegible] ల. నారాయణ, ఛాయాదేవి వగైరా న[illegible]. జంధ్యాల రచన, సత్యం సంగీతం, వెంకట్ ఛాయ, ఎం. ఉమానాథ్ రావు కూర్పు, బి. ఎన్. కృష్ణ శిల్పం గల ఈ చిత్రానికి ఎన్. శ్రీమన్నారాయణ, ఎం. వి సుబ్బారావు సహ నిర్మాతలు. జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, మాలి రంగయ్య నిర్మాతలు (స్క్రీన్ ప్లే, దర్శకత్వం : కట్టా సుబ్బారావు.

మంత్రిగా మరో తమిళ నటుడు

పలు తమిళ చిత్రాలలో నటించిన తిరుచ్చి ఆర్. సౌందరరాజన్, బి. కామ్., తమిళనాడు ఆరోగ్యశాఖా మాత్యులుగా మే 7 న పదవిని స్వీకరించారు

"గమ్మత్తు గూఢచారులు" ఎవరు ?

''ముగ్గురు పిల్లలు'' అని తెలియజేస్తూ నిర్మాత పి. ఏకామ్రేశ్వరరావు ''వాళ్లు పిల్లలు కాదు ; పిడుగులు.'' మా చిత్రంలో కథావస్తువు క్రయిమ్‌కు సంబంధించినదే అయినా— మామూలు గూఢచారి సినిమాలకు మల్లే అడుగడుగునా ముష్టియుద్ధాలు లాంటివి ఉండవు. అయితే, అంతకు మించిన ఉత్కంఠ – ఉద్వేగాలు, ప్రతి క్షణం ఏం జరుగుతుందో ననే భయానక అద్భుత రసాల సమ్మేళనమే మా''గమ్మత్తు గూఢచారులు'' అన్నారు. బేబీ సుమతి, మాస్టర్ హరి, మాస్టర్ గురుతో పాటు సత్యనారాయణ, రంగనాథ్, మోహన్‌బాబు, రాజ్‌బాబు, జయమాలిని, రాజేశ్వరి, లీలావతి నటించిన ఈ దేవేంద్ర ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

మారుతీ ప్రొడక్షన్స్

''తొలి కోడి కూసిందిరా, మావాం
తెల్లారిపోతుందిరా...
అరకోడి కూరుందిరా – అది
సల్లారిపోతుందిరా.''

ఈ ఆత్రేయ గీతం, జానకి గానంతో చక్రవర్తి సంగీతంలో మే 20న జెమినీలో ధ్వని ముద్రిక చేయబడింది. జి. సి. శేఖర్ దర్శకత్వంలో ఎ. లక్ష్మీకుమార్ నిర్మించే సినిమాస్కోప్ వర్ణ చిత్రంలో కృష్ణ, జయప్రద, సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, మోహన్‌బాబు, చక్రవర్తి, జానకి, జయమాలిని తారాగణం. సత్యానంద్ సంభాషణలు, రాజేంద్రకుమార్ శిల్పం, కోటగిరి గోపాలరావు కూర్పు శాఖలకు బాధ్యులు.

దర్శక నిర్మాతే పోస్టర్ డిజైనర్ కూడా

''డోన్ట్ జడ్జ్ ఎ బుక్ బై ఇట్స్ కవర్'' అన్నారు. ''ఘరోండా'' చిత్రం పబ్లిసిటీ డిజైన్లు బేనర్లు అదోలా ఉన్నాయని ముక్కుమీద వేలు వేసుకున్న వారు లేకపోలేదు. వాటిలోని కళాత్మక విలువలకు అచ్చెరువొందిన వారు కూడా ఉన్నారు. ఆ చిత్ర దర్శక నిర్మాత భీమ్‌సేన్ ఆ డిజైన్‌లు సృష్టించాడు. ఆయన చిత్రకారుడు. ఆ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ కూడా. సంగీతశాస్త్రంలోనూ పట్టభద్రుడు. లోగడ ఆయన తీసిన 'ది క్లైమ్బ్' అనే హ్రస్వ చిత్రానికి చికాగో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో 'సిల్వర్ హ్యూగో' అవార్డు దక్కింది.

'' ఘరోండా '' చిత్రంలో అత్యద్భుతంగా నటించిన ప్రముఖ ఇ. ఎన్. టి. స్పెషలిస్టు, రంగస్థలోపాసకుడు డాక్టర్ శ్రీరామ్ లఘు కొడుకు ఆనంద్ లఘు, అతని ప్రియురాలు మేఘన విషం సేవించి, పూనాలోని ఓ లాడ్జిలో స్పృహతప్పి పడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా మేఘన (23) చనిపోయింది. ఆనంద్ (25) బతికి బయటపడ్డాడు.

పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్

కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు, ఏ. శ్రీరాములు నిర్మించే చిత్రంలో సత్యనారాయణ, చంద్రమోహన్, రంగనాథ్, రాజ్‌బాబు, ప్రభాకరరెడ్డి, నూడా, కె. కె. శర్మ, జానకి, ఛాయాదేవి ముఖ్య పాత్రధారులు. జంధ్యాల మాటలు, చక్రవర్తి సంగీతం, ఆత్రేయ గీతాలు. తోట శిల్పం, అంకిరెడ్డి కూర్పు నిర్వహిస్తున్నారు.


ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

''ఇంద్రధనస్సు'' అనంతరం నన్నపనేని సుధాకర్ సినిమాస్కోప్‌లో నిర్మించే వర్ణచిత్రానికి బోయిన సుబ్బారావు దర్శకుడు. కృష్ణ హీరో. బాలమురుగన్ కథ, మోదుకూరి జాన్సన్ మాటలు, చక్రవర్తి సంగీతం, పి. భాస్కరరావు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, నరసింహారావు కూర్పు తెరవెనుక హంగులు.

ధర్మాత్మ

నటుడు, దర్శక నిర్మాత మనోజ్ కుమార్‌కు టైటిల్స్‌ను రిజిస్టర్ చేయడం హాబీలా ఉంది. అలా ఎన్నో చిత్రాల పేర్లను రిజిస్టర్ చేసి ఉంచాడు. వాటిలో ''ధర్మాత్మ'' ఒకటి. నటుడు, దర్శక నిర్మాత ఫిరోజ్‌ఖాన్ తాను నిర్మించిన చిత్రానికి ఆ పేరు అనువుగా ఉంది గనుక, తనకా పేరు వదిలేయమని లోగడ కోరగా వెంటనే మనోజ్ అంగీకరించాడు. ''అసలు ధర్మాత్మ అంటే నువ్వే!'' అని ఫిరోజ్ కృతజ్ఞతలర్పిస్తూ కొనియాడాడట





'రాధాకృష్ణ'లో జయప్రద

సినిమా విశేషాలు

జానపదంలో కలికితురాయి ''సింహబలుడు'

మనం ఎన్నో జానపద చిత్రాలను చూచాం. కానీ, ముందెన్నడూ రానిది...మరెప్పుడూ రానిది అని ప్రేక్షకులు చెప్పే విధంగా, ''సింహబలుడు'' స్కోప్ వర్ణ చిత్రం సింగారించుకుంటున్నది.

శ్రీ ఎన్టీ ఆర్ ''సింహబలుడు'' గా అద్భుతంగా నటిస్తున్న యీ భారీ జానపదాన్ని, జనావళి పదేపదే చూడడానికి ఏం కావాలో, దర్శకుడు శ్రీ రాఘవేంద్రరావు జొప్పిస్తున్నారు.

తెలుగు చలన చిత్ర రంగంలో ''సింహబలుడు'' కలికితురాయిగా చరిత్ర ప్రసిద్ధి కాగలదని యీ కలం గట్టిగా విశ్వసిస్తోంది.

ఈ చిత్రంలో వాణిశ్రీ కొత్తతరహా గెటప్‌లు ఎంతో ముచ్చటగా, మురిపెం గొలుపుతుంది.

శ్రీ డి. వి. ఎస్. రాజు సమర్పించు ''సింహబలుడు'' స్కోప్ వర్ణ చిత్రంలో ఎన్టీ ఆర్... వాణిశ్రీలతో బాటు ముఖ్య పాత్రలను పోషిస్తున్న అంజలీదేవి, సత్యనారాయణ, మోహన్‌బాబు, రావు గోపాలరావు, మాడా, సారథి, జయమాలిని గట్టివారేగా, మరి.

ఈ చిత్రానికి శ్రీ రాఘవేంద్రరావు దర్శకత్వాన్ని, డి. వి. నరసరాజు, విశ్వనాథం, కన్నప్ప, భాస్కరరాజు, మార్తాండ్ వంటి అనుభవజ్ఞులు సాంకేతిక సారధ్యాన్ని నిర్వహిస్తున్నారు.

శ్రీ డి. నరసరాజు నిర్మిస్తున్న ''సింహబలుడు'' స్కోప్ వర్ణ చిత్రాన్ని, ఆగస్టు 11 న లక్ష్మి ఫిలింస్, ద్వారకా ఫిలింస్, శ్రీ లక్ష్మి చిత్ర విడుదల చేస్తాయి. శ్రీ ఎన్టీ ఆర్ చెల్లెలుగా వల్లికి మంచి పాత్ర దొరకడం...ఆమె చేసుకున్న అదృష్టం.

వస్తూంది ''దొంగలవేట''

రీమేక్స్ తీయడం లాభదాయకం కాదేమో అన్న సందిగ్ధంలో నిర్మాతలు సతమత మౌతున్న సమయంలో ''భలే దొంగలు'' చిత్రాన్ని నిర్మించి సంచలనాన్ని సృష్టించారు త్రిమూర్తి ప్రొడక్షన్ అధినేతలు శ్రీ పి. బాబ్జీ, శ్రీ జి. సాంబశివరావు. వారు నిర్మించిన ''దొంగలకు దొంగ'' మరో సంచలనం. ఇప్పుడు నిర్మిస్తున్న ''దొంగలవేట'' తప్పకుండా ఇంకో సంచలనం సృష్టిస్తుంది. జూలైలో ఆంధ్ర ప్రేక్షకులను దర్శించబోతుంది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్.

మోటారు సైకిల్ ఛేజింగ్స్, నంద్యాల అడవులలో, ఒంటెలమీద చిత్రీకరించిన దృశ్యాలు, హీరో కృష్ణ చేసిన ఫయిట్స్ ప్రేక్షకులను పదే పదే ఆకర్షిస్తాయనడంలో సందేహంలేదు.


కృష్ణ, జయప్రద హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ వర్ణ చిత్రంలో జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, రాజనాల, అల్లు రామలింగయ్య, పద్మనాభం, కె. వి. చలం, రావికొండలరావు, జయమోహన్, రవికుమార్, జయమాలిని, పండరీబాయి ముఖ్య పాత్రధారులు.


శ్రీ దగాండీ సమర్పిస్తున్న ఈ వెరైటీ సస్పెన్స్ వర్ణ చిత్రానికి భమిడిపాటి రాధాకృష్ణ (మాటలు), సత్యం (సంగీతం), పుష్పాల గోపీకృష్ణ (కెమెరా), యస్. కృష్ణారావు (కళ), యస్. యస్. ప్రకాశం (కూర్పు) సాంకేతిక సారథ్యం వహిస్తున్నారు.

మూగవాడి పాత్రలో చంద్రమోహన్

నిర్మాత శ్రీ క్రాంతి కుమార్, శ్రీ వాసు దర్శకత్వంలో నిర్మించిన ''ప్రాణం ఖరీదు'' చిత్రంలో చంద్రమోహన్ మాటలేని మూగవాడి పాత్రను అద్భుతంగా పోషించినట్లు, రష్‌ చూచిన వాళ్లు చెప్పారు. ఈ చిత్రంలో జయసుధ...రావుగోపాలరావు గార్ల పాత్రలలో కూడా వైవిధ్యం వున్నట్లు కూడా చెప్పారు.

అవార్డు వచ్చే అర్హత, ప్రేక్షకులను ఆకర్షించి ఆర్థిక విజయాన్ని సాధించే యోగ్యత ''ప్రాణం ఖరీదు'' చిత్రానికి వుందని తెలిసింది.


డా॥ అక్కినేని నాగేశ్వరరావు సమర్పించు
ఎ.ఎ.కంబైన్స
మంచిమనసు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం
కె.ప్రత్యగాత్మ
నిర్మాతలు
పి.వి.సుబ్బారావు
ఎ.వెంకటరత్నం
సంగీతం
టి.చలపతిరావు
సహదర్శకుడు మోహన్‌గాంధీ కెమెరా సెల్వరాజ్
మాటలు సత్యానంద్ కళ జి.వి.సుబ్బారావు
అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
JAGAPATHI



'అనుకున్నది సాధిస్తా'లో శరత్‌బాబు, జయమాలిని, గిరిబాబు

సినిమా

జూలై 30 నుంచి ''రామబాణం' ప్రారంభం

నిర్మాత శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి తలపెట్టిన స్కోప్ వర్ణ చిత్రం ''రామబాణం'' జులై 30 న ప్రారంభం అవుతుందని, జులై 10 నుంచి వరుసగా మూడు రోజులలో ఆరు పాటల ధ్వని ముద్రణ జరుగుతుందని, కౌముదీ పిక్చర్స్ అధినేత తెలిపారు.

''రామబాణం'' చిత్రాన్ని రూపొందించే బాధ్యతను, కొత్త దర్శకుడు శ్రీ ఈశ్వరరెడ్డికి నిర్మాత ఎమ్. ఎస్. రెడ్డిగారు అప్పగించారు. తనకొచ్చిన సదవకాశాన్ని శ్రీ ఈశ్వరరెడ్డి సద్వినియోగం చేసుకోవాలి. (ఈశ్వరరెడ్డికి దర్శకత్వ శాఖలో అపార అనుభవం వుంది.)

''రామబాణం'' స్కోప్ వర్ణ చిత్రంలో సమబలం వున్న హీరో పాత్రలను ''ఇద్దరు యిద్దరే'' చిత్ర నాయకులు పోషిస్తున్నారు. ''అందాల సుందరి'' కుమారి. జయప్రద నాయిక, సహాయ పాత్రలను సత్యనారాయణ...నాగభూషణం... ప్రభాకరరెడ్డి... మోహన్‌బాబు పోషిస్తున్నారు.

''రామబాణం'' చిత్రం ఆగస్టులో ప్రారంభమై, ప్రతినెలా పదిరోజులు చొప్పున నవంబరుకు పూర్తవుతుందని, ''నాయుడుబావ'' విడుదలైన జనవరి 13 న...''రామబాణం'' విడుదల అవుతుందని, శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి తెలిపారు.

ఈ స్కోప్ వర్ణ చిత్రానికి మల్లెమాల... రాజశ్రీ ... సత్యం ... ప్రకాష్ ... భాస్కరరాజు ... శ్రీనివాసరెడ్డి ... కృష్ణమూర్తి ముఖ్య సాంకేతిక శాఖలను నిర్వహిస్తున్నారు.

''రామబాణం'' చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసి...ఫిబ్రవరి నుంచి ''మాణిక్య వీణ'' చిత్రాన్ని స్కోప్ వర్ణ చిత్రంగా నిర్మించే వుద్దేశ్యాన్ని, కౌముదీ పిక్చర్స్ నిర్మాత వెల్లడించారు.

కొత్త తరహా పాత్రలో విల్లీ వేషధారిణి

ఇప్పుడొస్తున్న ప్రతి చిత్రంలో విల్లీ వేషాన్ని జయమాలిని వేస్తున్న నిజం ప్రేక్షకులకు తెలుసు ప్రస్తుతం జయమాలిని నటించిన నృత్య సన్నివేశాలకు ''కత్తెర'' తప్పనిసరిగా పడుతున్నది కూడా నిజమే.

విల్లీ వేషాలలో ''అగ్రగామి'' అనిపించుకున్న జయమాలినికి, కొత్త తరహా పాత్రనిచ్చారు, ''దేవుడు చేసిన బొమ్మలు'' చిత్ర దర్శకుడు శ్రీ హనుమాన్ ప్రసాద్.

లక్ష్మి ఫిలిం ఆర్ట్స్ జులై మూడో వారంలో ప్రారంభించనున్న కొత్త తరహా సాంఘిక వర్ణ చిత్రాన్ని, శ్రీ వి. కె. ప్రసాద్ నిర్మిస్తున్నారు.

''యువతరాన్ని దారి తప్పిస్తున్న అసభ్య శృంగారం...అశ్లీల సాహిత్యం నిషేధింపబడినప్పుడే...సమాజం సుభిక్షంగా వుంటుంది'', అని చెప్పే ప్రయోజనాత్మక చిత్రమే, జయమాలినితో కొత్త వాళ్ళు నటించే చిత్రం, అన్నారు దర్శక... కరుణుడు శ్రీ హనుమాన్ ప్రసాద్.

ఈ ప్రయోజనాత్మక చిత్రానికి జంధ్యాల రచన్ను, సత్యం సంగీతాన్ని, జ్యోతి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తారు.

శ్రీ సారథీ స్టూడియోస్ కొత్త చిత్రం

''అన్నదమ్ముల సవాల్'' వర్ణ చిత్రం ప్రేక్షకుల ఆశీర్వాదబలంతో...అర్థిక విజయాన్ని సాధించింది. ఆ చిత్రం తెచ్చియిచ్చిన ఆనందాన్ని... స్కోప్‌లో శ్రీ శశిభూషణ్...శ్రీ జి. డి. ప్రసాదరావు విజయా వుద్యానవనంలో వైభవంగా జరిపారు. శ్రీ బి. నాగిరెడ్డి...శ్రీ పి. పుల్లయ్య, శ్రీమతి. షావుకారు జానకి శతదినోత్సవ సభను చాలా చక్కగా నిర్వహించారు.

ఆగస్టు నుంచి శ్రీ సారథీ స్టుడియోస్ కొత్త చిత్రాన్ని, ''అన్నదమ్ముల సవాల్'' యూనిట్‌తో ప్రారంభించగలదని, నిర్మాతల్లో ఒకరైన శశిభూషణ్ గారు తెలిపారు.


జయచిత్రకు సన్మానంతో బాటు బిరుదు ప్రదానం


''సోగ్గాడు ... చిల్లరకొట్టు చిట్టెమ్మ... ఆత్మీయుడు'' చిత్రంలో వెరైటీ వేషాలను పోషించి, నెగ్గిన కుమారి జయచిత్రను ఘనంగా సన్మానించడానికి గూడూరు కాళిదాస కళాసమితి నిర్ణయించింది.

జులై 23 న వైభవంగా జరుగనున్న యీ సన్మాన కార్యక్రమానికి, ఆంధ్రప్రదేష్ విద్యాశాఖ మంత్రి శ్రీ భవనం వెంకట్రామరెడ్డి ముఖ్య అతిథిగా, ప్రముఖ చిత్ర నిర్మాత శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి అధ్యక్షుడుగా పాల్గొనడం ముదావహం.


కుమారి జయచిత్రకు ''గౌరవ బిరుదు ప్రదానం'' జరుగుతుందని, శ్రీ గౌస్ భాషా తెలిపారు.

'చల్ మోహన్‌రంగా'లో కృష్ణ, దీప





త్వరలో!
PHANI MOVIES
ఫణి మూవీస్
చల్ మోహనరంగ
ఫ్యూజి కలర్
కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం
బి భాస్కర్
నిర్మాత
పి త్రినాధరావు
మాటలు గోపి
సంగీతం బి శంకర్
కెమెరా పుష్పాలగోపీకృష్ణ
కళ కె రామలింగేశ్వరరావు
కూర్పు వి జగదీష్
ఆంధ్రా వెరైటి పిక్చర్స్
NAVRANG
Talarao V
సీడెడ్ జయశ్రీ ఫిలింస్.. నైజాం శ్రీ కృష్ణా మూవీస్ (త్రూ జనతా పిక్చర్స్) కృష్ణా జిల్లా పద్మాలయా పిక్చర్స్ (త్రూ సిద్ధార్థ ఫిలింస్) మైసూర్ సంతోష్ పిక్చర్స్
ఒరిస్సా & నార్త్ ఇండియా సాయిలక్ష్మీ ఫిలింస్ (బరంపురం)





'సాహసవంతుడు'లో ఎన్. టి. ఆర్. వాణిశ్రీ

సినిమా

కమలహాసన్...జయప్రదల సింగపూర్ ప్రయాణం

విఖ్యాత దర్శకుడు శ్రీ బాలచందర్ తెలుగు...తమిళ భాషలలో రూపొందిస్తున్న ''తీయని తలపులు'' వర్ణ చిత్రం షూటింగు విదేశాలలో ప్రారంభమైంది.

జూన్ 11 న కథానాయకురాలు కుమారి జయప్రద, కథానాయకుడు శ్రీ కమల్, ప్రతి నాయకుడు శ్రీ రజనీకాంత్ మదరాసునుంచి సింగపూర్ వెళ్లారు.

జులై నాలుగు వరకు జరిగే ''సింగపూర్... మలయా'' అందాల లొకేషన్లలో కమలహాసన్... జయప్రద పాల్గొని...జులై అయిదుగాని...ఆరున గాని మదరాసుకు వస్తారు.

శ్రీ కమలహాసన్, తన ''హనీమూన్'' ఆనందాన్ని వాణీగణపతి గారితో ''సింగపూర్... మలయా'' దేశాలలో అనుభవిస్తారు.

అమెరికా వెళ్లిన కె. ఆర్. విజయ

జూన్ రెండో వారంలో ప్రముఖ నటి కె. ఆర్. విజయ అమెరికా వెళ్లింది. ఎందుకో తెలుసా ?

''న్యూయార్కు...చికాగో ... నయగరా జలపాతం'' మున్నగు ప్రదేశాలలో జరిగే తమిళ... మలయాళ'' చిత్రంలో పాల్గొనడానికి.

''హర్ నైట్స్'' చిత్ర దర్శకుడు శ్రీ శశి రూపొందిస్తున్న ''రొమాంటిక్ క్రైం థ్రిల్లర్'' గా వూహించబడుతున్న యీ భారీ వర్ణ చిత్రంలో తమిళ చిత్రానికి నాయకుడుగా శ్రీ జయశంకర్, మలయాళంలో నాయకుడుగా శ్రీ సోమన్ నటిస్తున్నారు.

అమెరికాలో యిరవై రోజుల అవుట్ డోర్ జరిపి...మిగిలిన దృశ్యాలను మదరాసు...కేరళ ప్రాంతాలలో పూర్తి చేయగలరని, తెలిసింది. అమెరికాలో షూటింగు జరుపుకుంటున్న మొట్టమొదటి దక్షిణ భాషా చిత్రం యిదేనేమో !

త్వరలో



కొత్త సీరియల్

రాగ ద్వేషాలు

ప్రారంభం!

రచన:

మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

సినిమా

తొలిరేయి ముద్దు అంగీకారమే

మన చిత్రాలలో ముద్దు అంగీకారమే, అన్నారు కేంద్ర మంత్రి శ్రీ అద్వానీ. "తొలిరేయి నాడు భార్యా భర్తలు ఒకరొకరు ప్రేమాను రాగంతో ముద్దిడడం తప్పు కాదు", అన్నారు కేంద్ర సమాచార మంత్రి. "ముద్దు"ను బలవంతంగా ప్రవేశపెట్టడమో...లేక అసందర్భంగా జొప్పించడమో...కత్తెరశాఖకు బలి అవుతుంది అన్నారు మంత్రిగారు.

"అసభ్య శృంగారాన్ని...అశ్లీల పద సాహిత్యాన్ని అరికట్టడంలో సెన్సారుశాఖ నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తుంది", అన్నారు శ్రీ అద్వానీ.

ఇప్పుడున్న సెన్సారు సభ్యులు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నందుకు, కేంద్ర మంత్రి తన హర్షాన్ని వెలిబుచ్చారు.

ప్రేక్షకులతో ముఖాముఖీ

చాలా నెలల తరువాత ప్రేక్షకులతో ముఖాముఖీ చర్చించే అవకాశం యీ విలేఖరికి లభించింది.

విజయలక్ష్మి మూవీస్ నిర్మాత శ్రీ జి.వి.ఎస్. రాజు "రిక్షారాజీ" వర్ణ చిత్రం షూటింగును తిరుపతిలో జరుపుతూ...యీ విలేఖరిని లొకేషన్‌కు ఆహ్వానించారు.

వారంరోజులపాటు 'తిరుపతి... చిత్తూరు... మదనపల్లి" లో సినిమా వీక్షకులతో (అయిదారు చిత్రాలను) యీ కలం చూచింది.

"బొమ్మరిల్లు...సీతామాలక్ష్మి" వంటి చిత్రాలు హిట్ గావడానికి గల కారణాన్ని ప్రేక్షకులు చక్కగా వివరించారు. చిత్రాన్ని చెప్పిన విధానం...పాత్రలను రక్తి కట్టించిన విధానం ఆ రెండు చిత్రాల విజయానికి ఎంత కారణమో... సంగీతం కూడా అంతే కారణము, అన్నారు ప్రేక్షకులు.

"పొట్టేలు"కు స్వాగతం

దేవర్ ఫిలింస్ నిర్మించిన తొలి తెలుగు చిత్రానికి అనూహ్యమైన ఆదరణ లభించడానికి గల కారణాన్ని కూడా ప్రేక్షకులు వివరించారు. చిత్రం ఆద్యంతం...బోర్...లేకుండా నడిచింది. "పొట్టేలు రాము" చేసిన ఫీట్స్ అందరినీ ఆశ్చర్య పరిచాయి.

"కథ పాతదయినా...దానిని చెప్పే విధానంలో మార్పు కనిపిస్తే...ప్రేక్షకుల రెస్పాన్స్ బ్రహ్మాండంగా వుంటుంది". అన్నారు ప్రేక్షకులు.

కలర్ చిత్రాల ఆధిక్యత వల్ల...నలుపు... తెలుపు చిత్రాలకు ఆదరణ తగ్గదు అని ప్రేక్షకులు చెప్పిన మాట నిజమే అనిపించింది.

ప్రేక్షకులు పరిశ్రమలోని "సోకాల్డ్స్" కంటే తెలివైన వాళ్లు అని ఒక వారం రోజుల సర్వేలన తెలియచేసింది

— శ్రీనివాస్ ★


'అమరప్రేమ'లో



ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే ఇంధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మోటారుగానే మీకు కూడా ప్రతీ రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి అందుచేతనే ప్రతీ ఉదయం మీరు బూస్ట్ సేవించాలి

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం ముఖ్యంగా పనిలోను ఆటలోను అదనంగా శక్తిని వెచ్చించే మీ పిల్లలకు ఇది కావాలి

వారికి బూస్ట్ యివ్వండి ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది

సంపన్నమయిన క్రీమ్‌తో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను గోధుమతోను బార్లీ మాల్ట్‌తోను కోకోతోను తయారయింది

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి

అంతేకాదు బూస్ట్‌కి మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి సువాసన ఉన్నాయి

బూస్ట్ మీ రోజుని ప్రారంభించేందుకు ఖచ్చితమైన మార్గం—ప్రతీ రోజు

రెండు సైజుల్లో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B 4575 TEL 1

ఫాలాక్షుని డైరి

ధూమపాన నిషేధమా!

గ్రీసుదేశంలోని రేడియో కేంద్రాలలో గాని, టెలివిజను కేంద్రాలలోగానీ ప్రసారమయ్యే వర్తక, వ్యాపార ప్రకటనల్లో సిగరెట్లను గురించి ప్రకటనలు అంగీకరించరట. ధూమపాన నిషేధం కావతసుకోవచ్చు.

భార్య నిద్ర భర్త కాపలా

న్యూయార్క్‌లో మేరీ మోడెసిస్ అనే ఆమె పైజామాలు తయారు చేసే వో కంపెనీలో పని చేస్తోందట ఆమె ఎనల్లా కొత్త మోడలు పైజా మాని తొడుక్కొని పడుక్కోడమేనట. నిద్రలో ఆమె ఏ వైపుకు ఎన్నిసార్లు తిరిగి పండుకుంటుందో ఆమె భర్త నోట్సురాసి ఆమెకుయిస్తే ఆమె అది కంపెనీకిస్తుందట దాన్నిబట్టి ఆకంపెనీ వారు ఆ పైజామాతో ఆమె ఎంత సుఖంగా నిద్ర పోయిందీ అంచనా వేసి, దానివల్ల ఆ పైజామా కేమైనామార్పులు, చేర్పులూ కావాలా అని నిర్ణ యించుతారట. ఆహా! వాటే బ్యూటీఫుల్లాబిటీజ్! ఎవరిదీ! ఆ మేరీ భర్తదా— కాదాయన భార్యదే!

ఏ పదవికి ఎన్ని పాపాలు ?

పోయిన జన్మలో హీనపక్షంగా అయిదువేల ఘోర పాపాలు చేస్తేనే యీ జన్మలో యీముఖ్య మంత్రి పదవి వస్తుందని సిద్ధార్థ శంకర్ రే అన్నారట బాగు బాగు గవర్నరు పదవికి ఎన్ని పాపాలు, ప్రధానిపదవికెన్ని, రాష్ట్రపతి పదవికెన్ని అన్నవి వరాలుచెప్తే యీ జన్మలో చేసేసుకుంటే పైజన్మలో అయినా ఆ పోస్టులు గ్యారంటీ వుంటా యేమోకదా! కమాన్ వేర్డ్ ఇండెక్స్!

శివాజీగణేశన్ కుమారునికి గుండు దెబ్బ


తమిళ ప్రఖ్యాత నటుడు శివాజీగణేశన్ కొడుకు తుపాకి ఉదుస్తుండగా అకస్మాత్తుగా ఆ తుపాకి పేలి, గుండు అతని పొట్టకు తగిలిందట. ఆసుపత్రిలో చికిత్స జరిగిందట. దైవికంగా అతనికి పెద్ద గండం గడిచిందట. శివాజీగణేశన్ ఓ మలయాళ సినిమాలో నటిస్తూ, పోట్లాట సీనులో అభినయిస్తుండగా ఎడంచెయ్యి మణికట్టు క్రింద ఎముక విరిగిపోయిందట. ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగిందట.

చెట్లక్రింద 28 వేల పాఠశాలలు!

మన భారత గడ్డ మీద యీనాడు నాలుగు లక్షల యాభై అయిదు వేల చిల్లర ప్రాథమిక పాఠశా లలున్నాయట వీటిలో ఇరవైయ్యెనిమిది వేల పాఠశాలలు కేవలం చెట్ల క్రింద నడుస్తున్నాయట! ఎలా నడుస్తాయో చెట్ల క్రింద నడున్నాయనాలి, ఆహా!

న్యాయవాదులకు శిక్షణ !

కోర్టులలో కేసులు విచారించేటపుడు న్యాయ వాదులు ఎలా ప్రవర్తించాలి అనే విషయం మీద వాషింగ్టన్‌లో వో శిక్షణా కేంద్రం ప్రారంభించా రట ఒక న్యాయవాది తన పక్షగాడుని ప్రశ్నించే టపుడు ఆర్భాటంచేయరాదని, అట్నుంచిటు నడ వడం, చేతులు బారెండాలు చాపడం వంటివిచేయ డం వల్లతన కక్షదారు భయపడి, జంకి, నిజాన్ని



గొడ్డు మాంసానికై మోజు

ఈ మధ్యన విమానాశ్రయములలో విదేశాలనుండి తిరిగి వచ్చే జపాను వారిని వారెంటైన్ ఆఫీసర్లు ఎక్కువ నిఘా చేయించారు. ఏలనంటె క్రిందటి సంవత్సరములో 18,400 మంది టూరిస్టులు తాము వచ్చేటప్పుడు వారితో పాటు గొడ్డు మాంసమును కూడా తీసుకు వచ్చారు. ఆస్ట్రేలియా, సంయుక్తరాష్ట్రాల నుండి 8119 టన్నుల గొడ్డు మాంసాన్నిచేతోపట్టుకొచ్చారు—దీనికి ముఖ్యకారణము జపానులో మాంసము ధర ఆకాశాన్ని అంటింది—

బయట పెట్టకుండా వుండే ప్రమాదముందని ఒక పొరంట. రావాలంటే ఎదుర దక్షవ్యక్తిని ప్రశ్నించేటపుడు అటువంటి కీట్సు చేయట్న్నా రీనాపొరంలో.

మిన్నెసోటాలో కేన్సర్ !

అమెరికాకు చెందిన మిన్నసోటా అనే చోట కేన్సరు వ్యాధి చాలా అధికంగా సోకుతోందని శాస్త్ర నిపుణులు కనిపెట్టారట. దీనికి కారణమేమి అని ఆలోచించి చివరికి అక్కడ నీటిలో వుండే పుష్పు స్వభావము, నిష్పత్తి కారణమన్నారట.

టానిక్కుకి బదులు విషం
ముగ్గురు స్త్రీల మరణం


మద్రాసు ఎగ్మోరు ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవార్థం చేరిన 25 ఏళ్ల దుప్పాదాయి, 22ఏళ్ల దయాళు, 27ఏళ్ల రాజిఅనే ముగ్గురు స్త్రీలు వున్నట్టుండి చనిపోయారట దీనికి కారణమేమి అని చూస్తే డ్యూటీలోవున్న నర్సు ప్రభావతి అనే ఆమె ఆ ముగ్గురికి టానిక్కు మందివ్వడానికి బదులు ఏదో పాయిజన్ మందు పట్టిచ్చేసిందట పొరపాటువల్ల. అసలు అంత భయంకరమైన విషం మందు అందరికి అందుబాటులో వో ఆసుపత్రిలో ఎందుకుండాలి !

నిక్సన్ ఆత్మకథ

అమెరికా మాజీ అధ్యక్షుడు నిక్సన్ తన స్వీయకథ 1120 పేజీలు అచ్చులో వచ్చేలాగ వ్రాసి, సిద్ధ పరచారట. ఎందులకు ! ఎందుల కేమిటి ! ప్రచురణార్థం అన్నీ చదివే చదువరి వున్నాడు కదా !

సంతృప్తి

దేశెట్టి కేశవరావ్



సుధాకర్ సారధి సీటు దగ్గర కొచ్చి "ఒరేయ్! రేపు మా యింటికి భోజనానికి వచ్చెయ్!" అన్నాడు లోగొంతుకలో

"భోజనానికా!" ఆశ్చర్యంగా అన్నాడు సారధి. వెంటనే చిరునవ్వు నవ్వుతూ "రైటో! అలాగే కానీ!" అన్నాడు

సుధాకర్ "రేపు మధ్యాహ్నం! మర్చిపోకూ!" అని మిటుణ్ని మరోసారి హెచ్చరించి, తన సీటు వేపు వెళ్ళడానికి వెనక్కి తిరిగి రెండడుగులు వేశాడు.

సారధి మెదళ్లో అప్పుడు బల్బు వెలిగింది. వెంటనే లేచి నుంచొని, "రేయ్, సుధా!" అని వాణ్ని పిలిచి, రెండడుగులు తనూ అతడివేపు వేసి, "అన్నట్టూ, అడగడం మరిచాను!" అన్నాడు.

"అబ్బ, కాస్త నెమ్మదిగా మాట్లాడరా బాబూ!" అని విసుక్కున్నాడు సుధాకర్.

"అయామ్ సారీ!" అని గొంతు తగ్గించి, సారధి అన్నాడు: "అన్నట్టూ అడగడం మరిచాను! నువ్వేమో 'భోజనానికొచ్చెయ్' అన్నావు 'రేపు మధ్యాహ్నం! మర్చిపోకూ!' అని కూడా అన్నట్టు జ్ఞాపకం. నేనేమో 'రైరో! అలాగే కానీ' అన్నాను. అంతవరకూ బాగానే వుంది. ఇంతకీ అకేషన్ ఏమిటి? నీ నాక్కణ్ణేనా, లేక..."

సుధాకర్ చెప్పాడు: "పెద్ద అకేషన్ అంటూ ఏంలేదు రేపు మా నాన్న సంవత్సరీకం, ఎవరినో ఒకరిని భోజనానికి పిలవడం అనవాయితీ. మా నాన్న కాలంలో యిలాంటివి కూడా లార్జ్ స్కేల్లో చేసేవాడనుకో! అయితే ప్రభుత్వ యంత్రాంగంలో మన చేతుల్లోకి వచ్చాక, స్కేలు కుదించి ఒక్కరికి మాత్రం పరిమితం చేశాను అదీ సంగతన్న మాట ఆహ్వానితుడివి నువ్వొక్కడివే! మర్చిపోకుండా వచ్చెయ్!"

సారధి సంతోషపడి పోయాడు. "రక్షించావ్!" ఇంకా ఏ నామకరణమో, బారసాలో అనుంటే చచ్చుండేవాణ్ని. అసలే నెలలో మూడోవారం!... ఇంతకి, మరో సందేహం! యామై ఎక్స్‌పెక్టెడ్ టు బింగ్ ఎని గిఫ్ట్? ఏదన్నా బహుమతి లాంటిది తీసుకు రావాలా? తెలియక అడుగుతున్నాను, ఇదొక్క తప్పు కాయి!" అన్నాడు.

"ఎవరికిరా గిఫ్టు? పెద్దల్లో కలిసి పోయినవాళ్ళు గిఫ్టు అడిగితే యిక మనం కడతేరినట్టే... అలాంటి వెధవ సందేహాలేం పెట్టుకోకు! చేతులూపుకుంటూ వచ్చెయ్. సమర్పిత భోజనాదికాల్ని నిరోగ్మగమాటంగా

పిలవరకూ పట్టించేసి, యింటికి లెఫ్ట్ రైట్ కొట్టే సెయ్! అదీ కార్యక్రమం! తెలిసిందా ?'' అన్నాడు సుధాకర్.

''తెలిసింది, తెలిసింది'' అన్నాడు సారధి.

''మరి వస్తానూ!'' అన్నాడు సుధాకర్.

''రైట్ !! గుడ్ ! వెరీగుడ్ !''అన్నాడు సారధి.

అసలు సారధిని భోజనానికి పిలవడానికి ముందు పూర్వరంగంలో సుధాకర్ చాలా మధనపడ్డాడనే చెప్పాలి. భోజనానికి ఎవర్ని పిలవాలా అన్న విషయమై తీవ్రంగానే ఆలోచించాడు.

సుధాకర్ తల్లికి మాత్రం అదేం పెద్ద కష్టమైన నిర్ణయం అనిపించలా. ''ఏముందీ! మన వీధిలో వాళ్లనీ, పక్క వీధిలో నటేశంగారి యింటినీ, కోటలో వున్న చంద్రమ్మగారి కుటుంబాన్నీ, నీ ఆఫీసులో వాళ్లనీ పిల్చెయ్యి. వందమందన్నా వింగిలి పడకుండా సాంవత్సరీక మేవిటి? వాళ్లంతా తృప్తిగా తినివెళ్తేనే పెద్దలకి ఊర్ధ్వ లోకాలొస్తాయట!'' అని ఆయాచితంగా వో అద్భుతమైన సలహా యిచ్చింది.

పెద్దల ఊర్ధ్వలోకాల సంగతికేంగానీ, ఆ సలహా పాటిస్తే తన అప్పు మాత్రం ఊర్ధ్వలోకాలకి పోయేది ఖాయం అన్న నికార్సయిన సత్యం సుధాకర్‌కి తెలిసే వచ్చింది. అసలే రోజులు మండిపోతున్నాయి. తనదా అంతంత మాత్రం గుమాస్తా వుద్యోగం. రివైజుడు స్కేళ్లనీ, డి. ఏ. పెరుగుదల అనీ ఎంత ఆదాయం వచ్చినా, మరో రూపంలో అది తన దగ్గర్నించి ప్రవహించి పోతుంది తప్ప, రూక మిగులు చూతామంటే ఉండటంలేదు. ''మీకు జీతం పెరిగిందటగా!'' అని వెధవ నవ్వు నవ్వుతాడు కొట్టువాడు. ''ఏంత! కేజీకి అయిదు పైసలు మాత్రం ఎక్కువ వేశాను!'' అన్నట్టుంటుంది వాడి నవ్వు. ఇంటి వోనరు కూడా ''మీకు జీతం ఎంత పెరిగిందేవిటి'' అని అడుగుతాడు ఆప్యాయంగా, ''వచ్చేనెల అద్దె ఏంత పెంచుతావు?'' అన్న ధోరణిలో. ఇలాంటి పరిస్థితుల్లో అమ్మ సలహా పాటిస్తే అయినట్టే అనుకున్నాడు సుధాకర్.

అయితే అమ్మ చెప్పిన మాటల్లో అతడికి నచ్చిన మాట 'తృప్తి' అనేది. అవును, సంతృప్తిగా ఒక్కడు తిని లేచినా చాలుగదా!

''ఒక్కణ్ణే మాత్రమే పిలుస్తాను'' అనే నిర్ణయాని కొచ్చాడు సుధాకర్. వాడుకూడా తన ఆఫీసులో పనిచేసే వాడయితే మంచిది అనుకున్నాడు.

మరయితే ఎవణ్ణి పిలవడం?

విఠల్‌రావ్‌ని పిలిస్తేనో?

వాడికి ఆఫీసు కొచ్చిన పార్టీలు నాలుగు డబ్బులు జేబులో వేస్తే తప్ప సంతృప్తి కలగదు.

ధర్మారెడ్డిని పిలిస్తే ?

లాభంలేదు. వాడికీ అన్నంలోకి తెల్ల గుర్రం వుండాలి నంచుకోడానికి.

మరి బాబు? వాడికి మామగారింట్లో



మనుగుడుపు అవుతున్నాయి. తద్దినం భోజనం వాడికి రుచిస్తుందా?

రమాపతి సంగతేమిటి? తోటకూర కాడలూ ఒక భోజనమేనా అనే సిద్ధాంతం వాడిది. కాబట్టి కుదరదు.

నారాయణ? వాడు మరీ విడ్డూరం మనిషి. గారెలు వడ్డిస్తే, "అబ్బో, గారెలు చేశారే!" అని ఆశ్చర్యపోతాడు, ఆవకాయంటే అపురూపమైన పదార్థమన్నట్లు మాటాడతాడు. కాబట్టి వాడూ లాభం లేదు.

సారధి! యస్స్! సారధి అన్ని విధాలా తగినవాడు, పాపం, చాలా అప్పుల్లో వున్నాడు వాడు. అప్పుల్లోంచి బయట పడ్డానికి యీ మధ్య సిగరెట్లు కూడా వదిలి బీడీల్లోకి దిగాడు. మంచి భోజన ప్రియుడు. కాని వాళ్ళావిడ మాత్రం వాడికి పచ్చడి మెతుకులే పెడుతుండడం చాలాసార్లు చూశాడు. పైగా నెల్లాళ్ళయి వాళ్ళావిడ వూళ్ళోకూడా లేదు. అత్తగారికి అనారోగ్యంగా వుందని వాళ్ళవూరు వెళ్ళింది. వాడు హోటల్లో అన్నం తింటే ఖర్చెక్కువని, యింట్లోనే వండుకుంటున్నాడు. ప్రక్క వాటాలోవాళ్ళు ఏమన్నా ఆధరువులు యిస్తే అన్నంతో తింటాడు. లేకుంటే ఉల్లిపాయ నంచుకుని మజ్జిగ అన్నం కానిచ్చేస్తాడు. అటువంటి వాణ్ణి పిలిస్తే వాడికీ, తనకీ సంతృప్తి. తద్వారా పితృ దేవతలకి కూడా సంతృప్తి అనుకున్నాడు కూడా.

*   *   *

సంతృప్తి

తాంబూలం వేసుకుంటూ "నీకు తెలుసో తెలియదోగాని, వారే! అప్పడాలు కని పెట్టినవాడు అపూర్వ మేధా శాలి!" అన్నాడు సారధి.

సుధాకర్ నవ్వాడు.

"మరో విషయం ఏమిటంటే పాక శాస్త్రమూ. పాకకళా అనే ప్రశ్న వుంది! నా మటుకు నాకు పాకకళే ననిపిస్తుంది. అందులో యీ రోజు— నువ్వు ముఖస్తుతి అనుకోనంటే చెప్తాను— యీ రోజు అక్కయ్యగారు తన కళా నైపుణ్యమంతా వంట చెయ్యడంలో చూపించారు ! అహా ! గారెలా అవి, దూది పింజలయితేనూ! ఎవడు వాటిని బొబ్బట్లు అనగలవాడు? ఎవరో కవి[illegible] అవి రాశీకృత మధుర సోను ఖండాలయితేను!" అన్నాడు సారధి.

"చాలింకరా! నీ స్తోత్ర పాఠమంతా తలుపు వెనకనించి మీ అక్కయ్య వింటూనే వున్నది!" అన్నాడు సుధాకర్.

"ఛీ! లేనిపోనిఅబద్ధాలాడకండి! నేనెక్కడ వింటున్నాను ?" అంది సరళ—సుధాకర్ భార్య—యింట్లోకివెళ్తూ.

"చూశావా ?" అన్నాడు సుధాకర్. ఇవాళ సారధికి యిన్నిమాట లెందుకొస్తున్నాయో అతడికి తెలుసు. అతడి ఆలోచనల్ని పసిగట్టినట్లు సారధి అన్నాడు. "నావంటి వాడే ఒక రాజకీయ నాయకుడున్నాడట. ఆయన్ని ఒకసభలో పరిచయం చేస్తూ ఒక

గమనిక

మా పాఠకులు, రచయితలు తమ తమ రచనలు, ఉత్తరాలు పంపే టప్పుడు తపాలా రేట్లు జూన్ 1 నుంచి మారినవి అన్న విషయం గమనించాలి. ఉదాహరణకి "బుక్ పోస్టు" రేటు యిప్పుడు యిరవై ఐదు పైసలు. ఈ విషయం గమనించ కోరుతున్నాము. —సం.

డన్నాడట ! ఈయన నుంచివక్త. ఈయనని చక్కని భోజనంలోపలికి పెడితే మంచి వుప న్యాసం బయటకి వస్తుందీ అని. దానికి ఆ నాయకుడు జవాబిస్తూ నన్ను పరిచయం చేసినాయనకూడా గొప్పవ్యక్తి. అయితే ఆయన వుపన్యాసం యిస్తే మనకి భోజనం బయటికి వస్తుందీ అన్నాట్ట."

సుధాకర్ నవ్వాడు. కడుపు నిండగానే కబుర్లు వస్తున్నాయి సారధికి సాధారణంగా అంత ఎక్కువగా మాట్లాడని సారధి, యివాళ యిలా వాగుతున్నాడంటే దానికి కారణంఏమిటో స్పష్టంగాతెలుస్తోనేవుంది !

"ఒక పేలోపంగా !" అన్నాడు తాంబూలం వేసుకోవడం పూర్తి చేసి సారధి.

"ఏమిటి ?"


"ఈ సమయంలో ఫిల్టర్ సిగరెట్టు వుంటే ఎంతయినా నిండుతనం వస్తుంది" అన్నాడు.

"అయామ్ సారీ ! నువ్వుసిగరెట్లు కాలుస్తావని మరిచేపొయ్యాను. క్షణంలో తెప్పిస్తాను" అని, కుర్రాణ్ణి పిలిచి డబ్బు లిచ్చి, రెండిళ్ల అవతల వున్న కిళ్ళీకొట్టుకి సిగరెట్లకి పంపించాడు సుధాకర్.

"అమ్మా ! ధర్మం తల్లీ "అని వీధిలో ఎవరో దీనంగా కేకవేస్తున్నారు.

సుధాకర్ వీధిలోకి వెళ్ళి చూశాడు. ఎవరో బిచ్చగాడు. ఒకకాలులేదు వొళ్ళంతా నల్లగా నిగనిగలాడుతున్నది. ఒకచేతి కింద క్రరనుంచుకుని, దానిపై ఆని, నిస్సహాయంగా నిలబడ్డాడు. వాణ్ణి పొమ్మన లేక పోయాడు సుధాకర్.

"అలాకూర్చోవోయ్! అన్నం పెడ్తాను తింటావా ?" అనడిగాడు.



తింటాను'' అన్నాడువాడు.

సుధాకర్‌కి నవ్వొచ్చింది. బిచ్చగాడికి యిల్లేమిటి! వాడెక్కడుంటే అదే వాడి యిల్లు. వాడి ఉద్దేశం కూడా అదేనేమో!

సుధాకర్ యింటోకివెళ్లి భార్యతోచెప్పి, అన్నిరకాల వంటకాలు విస్తట్లోవేయించి, వాడికితీసుకెళ్లి వేశాడు. వాడు జోలెలో ఆ విస్తట్ని వేసుకుని గొణుక్కుంటూ వెళ్లిపోయాడు

గదిలోకొచ్చాడు సుధాకర్. గోల్డ్‌ఫ్లేకు సిగరెట్టు పొగ నీలితెరలుగా పైకివస్తోంది.

"ఏమిట్రా, ఏమిటీ కబుర్లు?" అన్నాడు సుధాకర్.

"ఛ! అనవసరంగాడిస్టర్బ్ చెయ్యకు!" అన్నాడు సారథి.

"పోనీ, పడుకుంటావేమో, కాసేపు అలా పడుకోరాదూ!" అన్నాడు సుధాకర్.

"ఇలాంటి టైములో ఒక అద్భుతమైన డిటెక్టివు నవల చదివిపారెయ్యాలి! నేను యింటికెళ్తాను" అనిలేచాడు సారథి.

"సరే" నన్నాడు సుధాకర్.

అన్నంతిన్నట్టులేదు. నువ్వు లోపలికెళ్లు నేనువస్తాను" అన్నాడు సారథి జోళ్లు తొడుక్కుంటూ. "చాలాథాంక్సురా!... సుమారు ఒక సంవత్సరం అయిందేమో!... మళ్లీ యివాళ సుష్టుగా తిన్నాను" అన్నాడు.

"ఛ, స్టుపిడ్‌లా మాట్లాడకు."

సారథి "నిజంచెప్తున్నానురా!... నీకు థాంక్సు! అక్కయ్యగారికి మరీమరీథాంక్సు" అని వెళ్లిపోయాడు.

* * *

సరళా వాళ్ల భోజనాలకి విస్తళ్లు చాల్లేదంటే, కొనడానికని చొక్కా వేసుకుని బజారుకి వచ్చాడు సుధాకర్.

కొనడం ముగించి తిరిగి వస్తుంటే, ఒక సందుమొదట్లో చిన్న రగడ జరుగుతోంది.

"యీ అన్నం అంతా రూపాయ వుద్దిరా!" అంటున్నాడొకడు.

"మరి యీ తీపు? యీ గారెలు?" వివడో అడుగుతున్నాడు.

"అది రెండున్నరవుద్దిరా యదవ సుధాకర్ గమనించి చూశాడు. ఆ గుంపు మధ్యలో కూర్చుని వున్నాడు కుంటివాడు. చుట్టూమూగి రకరకాల బిచ్చగాళ్లు వాడు అమ్మకానికి పెట్టిన వంటకాల్ని ఆశగా చూస్తున్నారు.

"ఎనభై పైసలు చేసుకోరా మావా! ఆకలి మాడిపోతోంది! యియాళ దొరికింది ఒక్క డొక్కలోకి కూడా చాల్లేదు!" అంటున్నాడొకడు.

"రూపాయక్కడపెట్టి తిస్కెళ్లు!" గద్దిస్తున్నాడు కుంటివాడు.

సుధాకర్ యిక అక్కడ వుండలేకపోయాడు. వేగంగా నడుస్తూ ముందుకెళ్తే దూరంగా కిళ్లీకొట్టో సారథి కన్పించాడు. వాడు వెనక్కి తిరిగి సుధాకర్‌ని చూసి, "ఇవాళ స్పెషల్! మరొక్క గోల్డ్‌ఫ్లేక్ కాల్చాలి! వస్తాను. థాంక్స్ విలాట్" అని అక్కణ్ణించే అరిచి, చెయ్యి వూపి వెళ్లిపోయాడు

చిరునవ్వుతో యింటికేసి నడిచాడు సుధాకర్.

మాయాజాలం మతికట్టు

అది కార్తీక మాసం. కార్తీక మాసం అనగానే వనభోజనాలు జ్ఞాపకంరావడం సహజం. కార్తీక మాసం వచ్చిందంటే పార్కులూ, తోటలూ, సముద్రపు టొడ్డులూ, వనభోజనాలకై వచ్చిన వివిధ తరహాల బృందాలతో కోలాహలంగా వుండడం మనకందరికి తెలుసున్న విశేషమే.

ఆ రోజు ఆదివారం. మా ఆఫీసులో వాళ్ళం అందరం కలిసి జీడిమెట్ల గ్రామానికి వనభోజనాలకై పిక్‌నిక్ వేసుకుని, అంతా కుటుంబ సపరివారంగా ఉదయం 8 గంటల కల్లా జీడిమెట్ల చేరుకున్నాము.

జీడిమెట్ల గ్రామం హైదరాబాద్‌కి సుమారు ఓ పది మైళ్ళ దూరంలో బొంబాయి వెళ్ళేదారిలో వుంది. జీడిమెట్ల గ్రామం చూడ్డానికి చిన్నదిగా వున్నప్పటికి ఎంతో ప్రాముఖ్యతని కలిగివుండడం ఓ విశేషం.

జీడిమెట్ల గ్రామం చేరుకోగానే మనకి రోడ్డు నానుకుని కనిపించేది, ఓ ఉద్యానవనం. ఆ వనమధ్యంలో వుంది శివాలయం. శివాలయానికి చుట్టు ప్రక్కల ఎక్కడ చూచినా జీడిమామిడి తోటలు. ఆ తోటల నానుకుని ఓ చిన్న సరస్సు.

ప్రశాంతత గురించి ప్రాకులాడే వాళ్ళకి యిదొక చక్కటి ప్రదేశం అనడంలో సందేహంలేదు.

సరే అంతా కలిసి శివాలయానికి ప్రక్కగా వున్న ఉసిరి చెట్లక్రింద, మేము తెచ్చుకున్న తినుబండారాలు, యితర సామాన్లు సర్ది, అందరం కలిసి ఆలయ సమీపానవున్న సరస్సు చేరుకుని, అక్కడ స్నానాలు ముగించుకుని కాసేపట్లో శివాలయం చేరుకున్నాము.

ఈలోగా ఆడవాళ్ళందరూ ఆలయం చుట్టుపక్కల వున్న పూల చెట్ల మీద విజృంభించి, బోలెడన్ని పూలు శివపూజ గురించి కోసుకొచ్చి, గుట్టగా పోశారు.

అందరూ కుటుంబసమేతంగా గర్భగుడి చేరుకుని శివదర్శనం చేసుకుని అక్కడే చేతికిల బడ్డాము.


"ఎక్సురే కళ్ళు"

మాతో వచ్చిన సంగీతం శఠకోపంగారు మాత్రం శివ భక్తి మాట అటుంచి 'ఆడియన్స్ దొరికారు, ఇదే ఛాన్సు అన్నట్లు' అమాంతం సాగదీసుకుంటూ శివుడిమీద ఓ కీర్తన ఎత్తుకుని ఓ 15 నిముషాలసేపు కసితీరా ఆలాపించి ఆ తర్వాత దించాడు.

తర్వాత అందరం పూజారిచ్చిన హారతి కళ్ళకద్దుకుని కోసిన పూలన్నీ దేవుడిమీద వేసి, ఛాన్సు యిస్తే శఠకోపంగారు మళ్ళీ ఓ కృతి ఎత్తుకునే ప్రమాదం వుంటుందేమోనన్న భయంతో తక్షణం అక్కడినుంచి నిష్క్రమించి, ఉసిరి చెట్లక్రిందున్న మా సామాన్ల దగ్గరకి చేరి అంతా వలయంగా కూర్చుని అసలైన వనభోజన కార్యక్రమాన్ని మొదలెట్టాము.

శఠకోపంగారు మాత్రం సీరియస్‌గా ఓ పెద్ద విస్తరాకు ముందు కూర్చుని, ఓ పొడవైన పెద్ద టార్చిలైటు తన పక్కగా పెట్టుకుని జంజ్యం రెండు చేతులతో పట్టుకుని వీపు రాసుకోడం మొదలెట్టాడు.

సరే అంతా, సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు పూర్తి చేశాము. శఠకోపం మాత్రం భుక్తాయాసంతో టార్చిలైటు ఎందుకు తీసుకు రావలసి వచ్చిందో అందరికి అర్థమయి, పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నాము.



ఆ విధంగా మా వన భోజనాల ఘట్టం ముగించుకుని, చల్లటి చెట్ల క్రింద ప్రశాంత వాతావరణంలో సరదాగా కాసేపు కాలక్షేపం చేద్దామనే ఉద్దేశ్యంతో కొంత మంది కబుర్లు, కొంతమంది పేకాట, ఆడవాళ్ళంతా చేరి, గవ్వలాటలు, వైకుంఠపాళీ, పిల్లలేమో దూదుంపుల్లాట, అట్లా ఎవరికి తగ్గ కాలక్షేపాలు వాళ్ళు చెయ్యడం మొదలెట్టారు.

అట్లా కాసేపు గడిచింది. ఇంతలో బృందంలో వున్నట్టుండి కొంత మంది దృష్టి నామీద పడి ఆఖరుకి సన్నేదైనా మాంచి మ్యాజిక్ చెయ్యమని పట్టుబట్టి బలవంతం చెయ్యడం మొదలెట్టారు.

ఇదంతా చూస్తున్న మిగిలిన వాళ్ళందరూ వాళ్ళవాళ్ళ ఆటలు కట్టేసి నామాజిక్ చూద్దామని ఆత్రంగా వలయంగా చేరి కూర్చున్నారు. పరిస్థితి చూస్తే కాస్త యిబ్బందిగానే వుంది. ఏంచెయ్యడమా అని ఆలోచించ సాగాను ఇంతలో నాకో ఐడియా తట్టింది!?

వెంటనే నా దృష్టి శఠకోపం గారమ్మాయి వేసుకున్న అద్దాల గౌను మీద పడింది.

అంతే! క్షణంలో వెళ్ళి వాళ్ళమ్మాయిని ఎత్తుకుని బుజ్జగిస్తూ, తనకు మిఠాయి పెడ్తానంటూ చక చకా వంటసామాగ్రి దగ్గరకి నడిచి, ఓ లడ్డుండ తన చేతిలో పెట్టి, ఎవ్వరికీ తెలీనంత స్పీడుగా గౌను మీదున్న చిన్న అద్దాన్ని లాగి, రెండు అన్నం మెతుకులతో క్షణంలో అద్దం ముక్కని చూపుడు వ్రేలికి చిత్రంలో చూపిన విధంగా అంటించుకుని ఏమీ ఎరగనట్టుగా క్షణంలో అందరి ముందుకి వచ్చి పేకాట గ్రూప్ వాళ్ళలో ఒకళ్ళని పేక సెట్‌ని పూర్తిగా అన్నిముక్కలూ బాగా కలిపి నాకివ్వమని శక్తివంతమైన నా ఎక్సురే కళ్ళతో చూడకుండా పేకముక్కలన్నీ చెప్పేస్తానంటూ, చిత్రంలో చూపినవిధంగా పేకసెట్‌నిపట్టుకుని, ఒక్కొక్క పేకముక్కనే తీసేస్తూ మొత్తం ముక్కలన్నింటి పేర్లూ గుక్క త్రిప్పుకోకుండా దండకంలా చదివేశాను.

ఇది చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అంతే! ఆ మరుక్షణం ప్రదేశమంతా చప్పట్లతో దద్దరిల్లి పోయింది.

గమనిక .— 1 మీరు యీ అయిటమ్ చెప్పదల్చుకుంటే అద్దం ముక్కని గ్రిజతోగాని, క్విక్ ఫిక్స్‌తోగని అంటించడం ఉత్తమం.

2 ఒకవేళ అద్దం ముక్కని సరిగ్గా అంటించక, ముక్కల దండకం చదువు తుండగా అద్దం ముక్క వూడి క్రింద పడి పోయిందనుకోండి...... తక్షణం ప్రేక్షకులు మీ మీద పడి దండకం చదివే ప్రమాదం ఎంతైనా వుంది.

— భావరాజు కామేష్

రాజారావ్ ఆఫీస్ నించి ఇంటికొచ్చేసరికి శారద పెరట్లో గోడమీంచి పక్కవాటా వేపు చూస్తోంది — భర్తని చూడగానే పరుగుతో వచ్చి ఫ్లాస్క్‌లోని 'టీ' కప్పులోకి పోసి అతని కందించింది.

"ఇదిగో ... మన పక్కింట్లో ఎవరో దిగారు చూసారా ?" అంది ఆనందంగా.

"ఏ పక్కింట్లో ?"

"అదేనండి మన పక్కవాటాలోకి"

"ఓహో... అయితే నీకు కంపెనీ దొరికిందన్నమాట..."

"ఆవిడ్ని చూస్తే బాగా కలివిడిగా వుండేట్లేవుంది. ఇంతకు ముందు పెరట్లో పని చేసుకుంటూంటే గోడమీంచి తనే పలకరించింది. ఇంకా సేపట్లో మనతో పరిచయం చేసుకోవడానికి తమ భార్యాభర్తలిద్దరూ వస్తున్నామని కూడా చెప్పింది."

"ఇప్పుడా ?"

"అవును"

"అలాగైతే ముందు మనం రెడీగా వుండటం మంచిది. ఇంతకూ వాళ్ళకి పిల్లా, పాపా ఎవ్వరూ లేరా ?"

"ఊహూఁ... వాళ్ళ పెళ్ళి మధ్యనే అయిందిట. మీరే పేపరో పుచ్చుకుని తిరగేస్తుండండి— నేనేదైనా టిఫినేర్పాట్లు చూస్తుంటాను..." వంటింట్లో కెళ్ళిపోయింది శారద. ఎదురుగా టీపాయ్ మీదున్న ఓ వీక్లీ అందుకు పక్కనే కూలబడ్డాడు రాజారావ్.

'వాళ్ళొచ్చేసరికల్లా టిఫిన్, కాఫీ సిద్ధం చెయ్యాలి' చకచకా ఆ పన్లు పూర్తిచేసుకో సాగింది శారద. ఆమె ఆలోచన్లు మాత్రం పక్కవాటా దంపతుల చుట్టూనే తిరుగుతున్నాయ్.

ఆమెకిలాగానే అతన్లో కూడా హుషారు పాలెక్కువేనేమో ! ఇహ వచ్చి రాగానే ఇద్దరూ గడగడా మాట్లాట్టం ప్రారంభిస్తారేమో !


హఠాత్తుగా ఆమెకి స్నేహితులిద్దరు తామిద్దరూ కపర్ది ఇంటికెళ్ళినప్పటి సంగతి గుర్తుకొచ్చింది.

కొత్తగా కాపురం పెట్టిన సందర్భంలో తామిద్దర్నీ వాళ్ళింటికాహ్వానించాడు కపర్ది. కపర్ది రాజారావ్‌కున్న ముఖ్యస్నేహితుల్లో ముఖ్యుడు !

ఆరోజు తనెంతో పసువుగా ప్రవర్తిం

వింత రోగం

వేదగిరి రాంబాబు



చంది వాళ్లతో అంతే! తిరిగి ఇంటికి రాగానే పెద్ద దుమారం!

'ఇవాళేకదా వాళ్లతో పరిచయమైంది. సిగ్గు ఎగ్గు లేకుండా వాళ్లముందలా తెగ వాగేయడాని కర్థం వుందా? ఆవిడ వాడు ఎంత అణకువగా, ముచ్చటగా ఎలా వున్నారో! అక్కడున్నంతసేపూ నీ ప్రవర్తనకి సిగ్గుపడి చచ్చిపోయాను. మళ్లీ ఎవరి దగ్గరైనా ఇలా ప్రవర్తించావంటే బావుండదు. ముఖ్యంగా మొగాళ్ల ముందు ...' ఇష్టంవచ్చినట్లు దులిపేసాడు రాజారావ్. తనపూట అన్నంకూడా తినకుండా బాధపడింది.

పిళ్లముందు కాస్త మితంగా మాట్లాడాలి. లేకపోతే మళ్లీ లేనిపోని గోల...

ఇలా ఆలోచిస్తూనే రాబోయే అతిథుల కోసం టిఫిన్, కాఫి సిద్ధం చేసేసరికి అర గంట పట్టింది. ఈ అరగంటలోనూ ఒక వేళ వాళ్లొచ్చేసారేమోనన్న అనుమానంతో ఏ నాల్గైదుసార్లో హాల్లోకెళ్లి తొంగి చూసొచ్చింది. ఆమె వంటింటి పని పూర్తి చేసుకుని హాల్లోకి రావడం, వాళ్లు గుమ్మంలోకి అడుగు పెట్టడం ఒకేసారి జరిగింది.

"వాళ్లొచ్చేసారండి..." వాళ్లని చూస్తూనే గబగబా భర్త దగ్గరకొచ్చి నెమ్మదిగా చెప్పింది శారద.

"రండి...రండి..." చటుక్కున చేతిలో వున్న పుస్తకాన్నెదురుగా వున్న టీపాయ్ మీద పడేసి, లేచి వాళ్ళ నాహ్వానించాడు రాజారావ్.

"నా పేరు ఈశ్వర్. ఈమె నా భార్య— మయూరి. మీ ప్రక్క పాటాలో కివాళే అద్దెకి దిగాం..." తమని పరిచయం చేసుకుంటూ అన్నాడతను.

"మీ మగవాళ్ల పరిచయాలిప్పుడవుతున్నాయిగాని మా పరిచయాలెప్పుడో అయ్యాయ్!" శారదవేపు చూసి చిన్నగా నవ్వుతూ అంది మయూరి.

జవాబుగా తనూ చిన్నగా నవ్వి లోపలికెళ్లబోయింది శారద.

"ఏవండోయ్! మీరు కాఫీ, టిఫిన్లాంటి ప్రయత్నాలేమీ చెయ్యొద్దు. ఇప్పుడే ఆకార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని వస్తున్నాం. కాసేపు మీరు కూడా వచ్చి ఇలా కూర్చున్నారంటే సరదాగా కబుర్లు చెప్పుకుందాం" సోఫాలో భర్త పక్కనే కూలబడుతూ చటుక్కునాగి శారదతో అంది మయూరి.

"అలాగేలెండి..." ఆమె పిలుస్తున్నా కూడా వినిపించుకోకుండా లోపలికెళ్లిపోయింది శారద.

"మా పెళ్లై ముచ్చటగా మూడు నెలలైంది. ఈమె కాపురాని కొచ్చిమో ఇంకా నెలకూడా కాలేదు. అప్పుడే ఇది రెండో ఇల్లు!" రాజారావ్‌తో చెప్తూ మయూరి వేపు చూసి నవ్వాడీశ్వర్.

"ఇంతకు ముందు మీ రొక్కరే కాబట్టి ఆ ఒంటి గదిలో వుండగలిగేవారు. ఇద్దరికి ఆ రూమెలా సరిపోతుంది? అందుకే వెంటనే మరో ఇల్లు చూడమని చెప్పాను. తప్పాండీ?" రాజారావునే సూటిగా ప్రశ్నించింది మయూరి.

"అబ్బే... తప్పెందుకవుతుంది...?" ఏమనాలో తెలీక గబుక్కునవేశాడు రాజారావ్.

"మరిప్పుడు చూడండి ఇళ్లు మారడం నా హాబీ అయినట్లు మాట్లాడుతున్నారు!" భర్తమీద ఫిర్యాదు చేసింది.

"ఇళ్లు మారడం కాదు నీ హాబీ మొగుడితో పోట్లాడ్డం..."

"సర్లెండి— ఏదో ఒకటి! మనం ఇక్కడికొచ్చింది వాళ్లతో పరిచయం చేసుకోడానికి గాని మన కీచులాటలు వాళ్లముందు ప్రదర్శించడానిక్కాదు."

ఇంతలో టిఫిన్ ప్లేట్ల 'ట్రే' తో హాల్లోకొచ్చింది శారద.

"ఏంటండీ! ఇదంతా! మేమొస్తున్నట్లు ముందే చెప్పడం తప్పై పోయిందను

కుంటూనే!'' టిఫిన్ ప్లేట్స్‌ని వాళ్ళ ముందున్న టీపాయ్‌మీద సర్దుతున్న శారదని చూసి నొచ్చుకుంటూ అంది మయూరి.

''అబ్బే...ఏంలేదు...'' మొహమాటంగా జవాబిచ్చింది శారద.

''ఏంలేదంటారేంటండీ -స్వీటు, హాటు రెండూ తీసుకొచ్చి మా ముందు పడేసి! వచ్చినప్పట్నించీ ఎంతో సరదాగా అలా గలగలా మాట్లాడేస్తున్న మయూరిని చూస్తుంటే రాజారావ్‌కి ముచ్చటేస్తోంది.

''పరేదు తీసుకోండి...'' అన్నాడామె వేపుచూసి నవ్వుతూ.

''మరి మీకు ?'' మూడు ప్లేట్లుతెచ్చి వాళ్ళ ముగ్గురి ముందూ సర్ది, తనెళ్ళి లోపలి గుమ్మం దగ్గర నిలబడ్డ శారద నాశ్చర్యంగా చూస్తూ అడిగాడీశ్వర్.

''తర్వాత తీసుకుంటాలెండి...'' సిగ్గు పడిపోతూ జవాబిచ్చిందామె. ఆమె అణకువ, నమ్రత, మితసంభాషణం-ఎంతో ఆకర్షించాయ్ ఈశ్వర్‌ని. తనకి తెలీకుండానే ఆమెని తనభార్యతో పోల్చుకోసాగాడు. ఇద్దరి మధ్యా ఎంత వ్యత్యాసం!

''పోనీ...రండి...ఇలా వచ్చికూర్చోండి. అక్కడ నిలబడ్డా రెందుకు?'' నవ్వింది మయూరి.

''పర్లేదులెండి...'' అక్కడ్నించి కదలకుండానే జవాబిచ్చింది శారద. మయూరి ఆశ్చర్యంతో ఒకసారి ఆమెని, రాజారావ్‌ని మార్చిచూసింది. రాజారావ్‌కి పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. అతనికి శారద మీద విపరీతమైన కోపం వచ్చింది.

''రా శారదా! ఇలావచ్చికూర్చో'' బలవంతాన కోపాన్నణచుకుంటూ అన్నాడు.

''మీరు మాట్లాడు తూండండి. ఇప్పుడే వస్తా...'' లోపలి కెళ్ళిపోయింది శారద. ఆమె ప్రవరన మయూరికెంతో వింతగా వుంది. తమ ముందుకు రావడానికే ఆమె అంతసిగ్గెందుకు పడుతోందో అర్థంకాలేదు. ఒకవేళ తనందాన్ని చూసి ఈశ్వర్ వెనకబడతాడని భయమా? లేకపోతే రాజారావ్‌కి అనుమానం జబ్బుందా?...

మౌనంగా టిఫిన్ తినసాగింది.

— టిఫిన్ తినగానే కాఫీలు తెచ్చి మళ్ళా లోపలి గుమ్మం గడపదగ్గరకెళ్ళి నిలబడింది శారద.

''అన్నట్టు రేపురాత్రికి మా ఇంట్లోనే

వింత రోగం

మీఇద్దరి భోజనం'' హఠాత్తుగా అంది మయూరి.

''ఎందుకూ?'' ఆశ్చర్యంగా అడిగాడు రాజారావ్.

''రేపు నా బర్త్‌డే...'' సిగ్గుపడిపోతూ అందామె.

''భారీ ఎత్తునేర్పాట్లు చేసాం కార్యక్రమాల్ని'' గట్టిగా నవ్వుతూ అన్నాడీశ్వర్.

''భోజనం కాకుండా ఇంకా ఏమైనా కార్యక్రమాలున్నాయా?'' అడిగాడు రాజారావ్.

''భోజనాలు కాగానే కాసేపు కబుర్లు. తర్వాత సినిమా. సినిమాక్కూడా వస్తున్నారు మీరు మాతో!'' ఖచ్చితంగా అంది మయూరి.

అంత తొందర్లోనే అంతగా కలిసిపోయే మయూరి మనస్తత్వానికి ముగ్ధుడైపోయాడు రాజారావ్. ఆమె హుషారుని చూస్తుంటే అతనికో కొత్త హుషారు పుట్టుకొస్తోంది.

''భోజనానికైతే ఫర్లేదుకాని సినిమా అంటే మా హోం డిపార్ట్‌మెంట్ పర్మిషన్ ముందు తీసుకోవాలి మీరు'' శారదవైపు తిరిగి నవ్వుతూ అన్నాడు రాజారావ్.

''ఏం? మీకు సినిమాలు చూట్టం ఇష్టంలేదా?'' శారద నడిగింది మయూరి.

''పెద్దగా ఇష్టం లేదండి...'' సిగ్గుపడిపోతూనే నెమ్మదిగా జవాబిచ్చిందిశారద.

''ఇష్టముండి మాత్రం లాభమేంటిలెండి! మన ఆడవాళ్ళకి స్వాతంత్ర్య మెక్కడుంది గనక! మగవాళ్ళ అభిరుచుల్ని బట్టి మారాల్సిందేగా. నా మట్టుకు నన్ను చూడండి. నాకు సినిమాలు చూట్టమంటే ఎంతో ఇష్టం. మా వారికి సినిమాలంతగా గిట్టవ్. అంతే! పెళ్ళయిన తర్వాత నేను కూడా సినిమాలు చూట్టం తగ్గిపోయింది'' ఈశ్వర్ వేపు చూసి నవ్వింది.

''సరిపోయింది మళ్ళీ ప్రారంభించావ్ నామీద దండయాత్ర''

''మరేం భయపడకండి. ఇప్పుడు నాకంత ఓపిక లేదు. ఇందాక మేం చెప్పిన ప్రోగ్రామ్‌ని ఫిక్స్ చేశామండి. మీరిద్దరూ కాదనడానికి వీల్లేదు. మరి మళ్ళీ రేపొస్తాం. ఇంకా ఇంట్లో ఎక్కడిసామాన్లు అక్కడే వుంది. సర్దుకోవాలి. వస్తానండి'' లేచి నిలబడింది మయూరి.

''అలాగే! రేపురాత్రికి మేం మీ అతిథులం. మీ రేరకంగా మర్యాదలు చేసినా స్వీకరించగలవారం'' నవ్వుతూ అన్నాడు రాజారావ్.

''థాంక్ యు...'' మయూరి, ఈశ్వర్ వాళ్ళ వాటాలోకి వెళ్ళిపోయారు.

''నీకు మరీ మంచీ మర్యాదలు తెలీకుండా పోతున్నాయ్'' వాళ్ళు వెళ్ళగనే భార్యవేపు కోపంగా చూస్తూ అన్నాడు రాజారావ్.

''నేనేం చేసేనండీ?'' అతని కోపమర్థం కాక ఆశ్చర్యంగా అడిగింది శారద.

''ఏం చేశావా? ఇంటి కెవరైనా వస్తే వాళ్ళతో కాస్త సరదాగా మాట్లాట్టంకూడా తెలీదా? సిగ్గు లొలకపోస్తూ పోయి అక్కడెక్కడో నిలబడతావేం— నేనేదో గిరిగీసి నిలబెట్టినట్టు! ఛీ. ఛీ చెప్పుకుంటే సరిపోదు సంస్కార ముండాలి ఆమెతో నిన్ను పోల్చి చూసుకుంటూ సిగ్గుతో చచ్చిపోయాను...'' అతని మాటలకి కోపం రాలేదు నవ్వొచ్చింది శారదకి.

''ఆ రోజున సరదాగా మాట్లాడితే అలా అన్నారు. ఈ రోజున కాస్త ముభావంగా వుంటే తననేదో అవమాన పరిచినట్టు ఇలా మాట్లాడుతున్నారు! ఎలా ప్రవర్తించినా తప్పే. ఏం మగాళ్ళో!'' మారు మాట్లాడకుండా టిఫిన్ తిన్న ప్లేట్లు, గ్లాసులు పుచ్చుకుని పెరట్లోకి వెళ్ళిందల్లా పక్క వాటాలోంచి ఈశ్వర్ మాటలు వినబడుతుంటే నిలబడి పోయింది.

''ఇవాళేకదా వాళ్ళతో పరిచయమైంది సిగ్గూ ఎగ్గూ లేకుండా వాళ్ళతో అలా తెగ వాగేయడానికి అర్థముందయ్యా? ఆవిడ చూడు వింత అణకువగా ఎలా వుందో! అక్కడున్నంతసేపూ నీ ప్రవర్తనతో చచ్చాను. మళ్ళీ ఎవరి దగ్గరైనా ఇలా ప్రవర్తించావంటే బావుండదు. ముఖ్యంగా మొగవాళ్ళ ముందు...''

'హుం ... వీళ్ళదెంతో ముచ్చటైన దాంపత్యమనుకున్నాను. వీళ్ళ దాంపత్యానికీ ఈ వింతరోగం పట్టిందన్నమాట!' చిన్నగా నిట్టూర్చి తన పన్లో మునిగిపోయింది శారద.

స్కూళ్లు తెరిచారంటే భయం!

— ఏ. రేవతి [హైదరాబాదు]

వేసవి సెలవులు వురుక్కుంటూ వచ్చేయి, ఉల్లాసంగా గడిచిపోయేయి. ఎలాగైతేనేం స్కూల్సు తెరిచారు. రెండు నెలల సెలవులు ఒక్కరోజులో గడిచిపోయినట్టున్నా, క్లాసుల్లోకి కొత్త పుస్తకాలతో వెళ్లాలంటే హుషారుగానే వుంటుంది పిల్లలకి కానీ వచ్చిన చిక్కల్లా ఈ పెద్దాళ్లకే.

పిల్లలకి యూనిఫారమ్సు తప్పనిసరిగా ప్రతీ ఏడాదీ కనీసం రెండైనా కుట్టించాలి. పిల్లలలో పెరుగుదల సాధారణంగా కొంచెం ఎక్కువగా వుంటుంది కాబట్టి అవి పొట్టివి అయిపోతాయి, కొన్ని రంగులు వెలిసిపోతాయి. అవి కాకుండా మళ్ళీ రోజూ వేసుకోడానికి ఓ రెండు మూడు జతలు డ్రస్సులు కుట్టించాలి. ఇంక బూట్సు, సాక్సులు, రిబ్బన్లు, బెల్టు ఇవన్నీ తప్పనిసరి, వీటికితోడు హవాయి చెప్పులు వేరే ఉండాలి. ఇవన్నీ కొని పిల్లల్ని షో కేసుల్లో బొమ్మల్లాగ నీటుగా తయారుచేసి పంపగానే అయిపోతే బాగానే ఉండును. కానీ వాళ్లతోపాటే పెద్దవాళ్లు కూడా వెళ్లి, నానా అగచాట్లూ పడి సంపాదించిన ఆ సీటుకి రెండు మూడు వందలు డొనేషనూ, కాకుండా ప్రతీనెలా కట్టే ఇరవైయ్యో, ముప్పయ్యో ఫీజు ఇవన్నీ కట్టేసరికి ఆ తండ్రికి మరి వేడి తలకెక్కదూ. ఎలాగో తంటాలుపడి పిల్లల్ని చేర్పించగానే అయిపోయిందా? మొదటి రెండు మూడు రోజుల్లోనే తోక చేంతాడంత పుస్తకాల లిస్టు ఇస్తారు స్కూలు టీచర్లు. పిల్లలు ఆ లిస్టు తీసికొచ్చి తల్లిదండ్రుల మొహాన్న వడేస్తారు. ఆ లిస్టు చూస్తే అసలు పిల్లలు వయస్సేమిటి, వాళ్లు ఏ క్లాసు చదువుతున్నారు, ఈ పుస్తకాలన్నీ ఏమిటి? అని ఎవ్వరికైనా అనుమానం రాకమానదు. ఆ తండ్రి మింగాలేక కక్కాలేక ఆ పసిపిల్లలని తీసుకుని బజారుకెళ్లి, అవన్నీ కొనేసరికి ఇంకో పచ్చ కాగితానికి కాళ్లొస్తాయి. తల్లి ఆ పుస్తకాల్ని చూసి మొదట ఆశ్చర్యపోయినా తరవాత తన పిల్లే అన్ని పుస్తకాలు చదువుతున్నందుకు మురిసిపోయి వాటన్నిటికి నీటుగా అట్టలు వేసి, లేబుల్స్ అతికించి, పేర్లు వ్రాసి, ప్రత్యేకంగా కొన్న పుస్తకాల పెట్టెలో సర్దుతుంది.

జీతం కట్టి, పుస్తకాలు కొని, యూనిఫారమ్సు వెయ్యగానే సరిపోదు మరి! ఇంటి నుంచి ఒకటి రెండు మైళ్ల దూరంలో వున్న స్కూలుకి అంత బరువున్న పుస్తకాల పెట్టె పట్టుకుని ఆ పిల్ల జనసమ్మర్దమైన వీధుల్లో వెళగలదా? అందుకని నెలకి రిక్షా ఇంతని మాట్లాడుకోవాలి. ఎలాగైతేనేం పిల్ల స్కూలుకి వెళ్లింది. అంతటితో ఆగిపోలేదు కథ—

సాయంత్రం స్కూలనుంచి రాగానే తల్లి ప్రేమగా దగ్గరకి తీసుకోగానే ఆ పిల్ల అమాయకంగా మొహం పెట్టి "మమ్మీ, డాడీ డ్రాయింగ్ బుక్ కొనలేదు. రేపు డ్రాయింగు పీరియడ్ అది కొనకపోతే క్లాసులోనికి రానీయరు." అని చెప్పగానే ఆ తల్లి హృదయం ఒక్కసారి చప్పబడిపోయింది. అయినా వెళ్లి డ్రాయింగు బుక్కు కొని మర్నాడు స్కూలుకి పంపించింది పిల్లని. కానీ సాయంత్రం వాడిపోయిన మొహంతో వచ్చిన పిల్లని చూసి తల్లి ఖంగారు పడింది ఏమైందోనని. మెల్లగా చెప్పింది "కలర్ పెన్సిల్సు లేవని వచ్చే క్లాసుకి లేకపోతే జాగ్రత్త ఏం చేస్తానో అని మేడం తిట్టింది" అని కళ్లంట నీళ్లు పెట్టింది.

"పోనీ అమ్మా సాయంత్రం డాడీ తెస్తారు" అని వూరుకోబెట్టింది.

నాలుగు రోజులు గడిచేయి మళ్ళీ అమ్మాయి ఏడుపు మొహం పెట్టింది. ఏమిటి? అని తల్లి ప్రశ్నిస్తే స్పోర్ట్సు క్లాసుకి వైట్ యూనిఫాం, వైట్ కాన్వాస్ షూస్, సాక్సులు తప్పనిసరిగా వేసుకు రావాలని డ్రిల్ మాస్టారు చెప్పారట అదీ విషయం. విషయం విన్న తండ్రి నీరుకారిపోయేడు. మళ్ళీ ఏభై, అరవై రూపాయలకి రెక్కలొచ్చాయి.

ఇంతా అయింది అనుకుంటే స్కూలునుంచి వచ్చి దిగులుగా కూర్చుంది పిల్ల. ఆరాతీయగా కాంపస్ బాక్సు లేదని ఫిర్యాదు. పదిరూపాయలకి లెక్క. ఇంకో రోజు స్కేలు లేదని. ఒక రోజు అట్లాసు కావాలని, ఒక రోజు డ్రాయింగు షీట్సు కావాలని, ఒక రోజు కుట్టు క్లాసుకి బట్ట కావాలని, ఒక రోజు టిఫిన్ బాక్సు పోయిందనీ, ఇంక పెన్సిళ్లకీ, పెన్నుకీ, రబ్బర్లకి లెక్కేలేదు. వీటికి అంతెక్కడ?

ఈ విధమైన ఖర్చులొస్తూంటే సామాన్య కుటుంబీకులు పిల్లల్ని చదివించాలంటే మాటలా. తమ పిల్లలు పెద్ద చదువులు చదివి ఉన్నతస్థితిలో ఉండాలని ప్రతీ తల్లీ దండ్రీ కోరుకోవడం తప్పుకాదు. కానీ సంపాదన ఏ నెలకానెల ఈ విధంగా తలకుమించిన ఖర్చు అయిపోతే ఇంక డబ్బు దాచి పెద్ద చదువులు ఏం చదివిస్తాడు, ఎలా చదివిస్తాడు? ఎంత తెలివైన పిల్లలైనా ఇంటర్‌తో ఆగిపోయి టైపులో చేరిపోవలసిందేనా!? ఒకవేళ ఒకటి రెండేళ్ల తేడాలో ముగ్గురు నలుగురు పిల్లలు వున్న వాళ్ల గతి ఏమిటి ఈ విషవలయంలోంచి తప్పుకొనేదెలాగు? అందుకే ఈ ఎడతెగని ఖర్చులకన్నా మండే ఎండలే నయం. హాయిగా, ప్రశాంతంగా గడిచిపోతున్నాయి అనిపిస్తుంది ఎవరికైనా!

వారఫలం

మహేష్

7-7-1978 శుక్రవారం మొదలు
13-7-1978 గురువారం వరకు

మేషం:— మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం:— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. ప్రయాణాలు ఫలింపగలవు. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మిధునం:— మీ శ్రమకు తగినఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కర్కాటకం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

సింహం:— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. చేజిక్కిన అవకాశాలు జారిపోవచ్చును. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.


కన్య:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం:— అనుకూలమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

ధనుస్సు:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో




నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

భం:— రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగు ది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో శ్రమ కలుగుతుంది. మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పోటీవారితో వాద ప్రతివాదాలు తగ్గవు. మీకార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

బ్రిటానియా పాల బిస్కట్



పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!



రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో మిల్క్ బికీస్

లింటాస్-BBC.GLXMB.2-203 TL

ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

కథలు

16-6-78 మా అభిమాన ఆంధ్రసచిత్ర వార పత్రిక ముఖచిత్రం (నటి, నర్తకి జయశ్రీ టి.) మా (మీ) పత్రికకు ఎంతో అందం చేకూర్చింది. దీదువాను హనుమంతరావుగారి "శీలపరీక్ష" బావు లేదని వ్రాయడానికి నేను చింతిస్తున్నాను. అన్నపూర్ణగారి "వైకుంఠపాళి" చాలా చాలా బాగుంది కృష్ణాజీగారి 'అరుంధతి' ఫరవాలేదు. పి. రామలక్ష్మిగారి 'అన్నయ్య సన్నిధి' చాలా విసుగు అనిపించింది ఇక పోతే సీరియల్ వర్షం కురిసిన రాత్రి (మలేశ్వరపు ఉషారాణి) నేను అనుకున్న విధంగా సాగింది. వనితాలోకం శీర్షికన కొండముది రుక్మిణీదేవిగారి సంధి యుగంలో మహిళ చదివాను చాలా బాగుంది.

జి కార్మంచప్ప (కర్నూలు)

*   *   *

ఎన్నడూ ఉత్తరం వ్రాయని నా చేత మీ 16-6-78 సంచిక వ్రాయిస్తోంది. కథల ఎంపిక చాలా బాగుంది. సంచిక చాలా రోజులకు ఎంతో బ్యాలన్స్‌డ్‌గా వచ్చింది.

ముఖ్యంగా యస్. రతన్‌బాబుగారి పెద్ద కథ "కలసిరాని కలలు" మమ్మల్ని ప్రారంభంలోనే ఎంతో ఆకట్టుకుంది. స్మాచ్ విస్కీలు. డన్‌హిల్ సిగరెట్లూ, గుర్రప్పందాలూ, అందమైన పర్సనల్ సెక్రటరీలు... తదితర మసాలా దినుసుల కథగానే భావించి చప్పరించి పేజీలు త్రిప్పేయబోతూండగానే హఠాత్తుగా టీడీల లోకంలోకి -సర్వసాధారణ నిజ జీవితంలోకి లాక్కొచ్చి మా హృదయాలను తడిమారు. జరుగబోయే కథాగమనం గూర్చి ఎంతో ఉత్సుకతగా వుంది. దయచేసి మరీ తక్కువ పేజీలు కాకుండా వీలైనంత ఎక్కువగా సీరియల్ కథలు ప్రచురించండి. ఈ సంచికలో లాగానే కనీసం నాలుగు కథలైనా మైన్‌స్ట్రైన్ చేయండి.


కల్పన (శ్రీహరికోట)

ఈనాటి వనితాలోకం


26.5.78వ. తేదీన వెలువడిన మా (మీ) అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాలాబాగుంది. ఈ పత్రికలో ఈనాటి వనితాలోకం "విశాల హృదయం కావాలి" అను వ్యాసాన్ని చదివిన తరువాత ఈ ఉత్తరాన్ని వ్రాయాలనిపించింది. నేటి సమాజంలో మగవాడు ఎంత తప్పుచేసినా, ఈ లోకం మంచిపని చేస్తున్నాడనే అంటారు (అంటుంది.) కాని ఆడది మంచిపనిచేసిన లేక చిన్నతప్పుచేసిన_ఆమెపెద్దతప్పు చేస్తుందని అంటారు మగవారు. నిజమేకదా! ఈ రోజులలో ఆడవారికి స్వేచ్ఛవుందని ఇష్టాను సారంగా తిరగడం. వస్త్రాలంకరణంలో కూడా తగిన శ్రద్ధ తీసుకొనక పోవడం. వాటిగురించి శ్రద్ధ తీసుకుంటె బాగుంటుంది. అలాగ వున్నప్పుడే ఈ లోకంలో ఆడవాళ్ళకు మంచి గౌరవప్రతిష్టలు దక్కుతుంది. మొత్తం మీద టి. కృష్ణకుమారిగారు వ్రాసిన వ్యాసం అందరికి చాలా ఉపయోగకరమైన దనడంలో తప్పులేదు. చాలా చక్కగా వ్రాసారు. ఆమెకు నాహృదయపూర్వక జోహార్లు.

ఇక మీ పత్రిక ద్వారా నలుమూలలు ఎక్కడ ఏమేమి జరుగుతుందో కొంతవరకు 'పాలాజీని డైరీ' ద్వారా వార్తలు తెలుసు కున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను. ఏమూరి రాగలిపండిరి గారి "సమ్మర్ పెళ్ళిళ్ళు" పై కార్టూన్లు చాల చక్కగావుండి చాలా బాగుంటున్నవి.

వెంకమహంతి మన్మథ పట్నాయక్.
(బరంపురం.)



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar Vijayawada-3 Editor: S. Radhakrishna


సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SWASTIK
SUPER
777
detergent
washing bar
భారతదేశంలో లక్షలాది గృహిణులు మెచ్చిన
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్.
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో
Shilpi dm. 15 A/78 Tel